

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



ఆదివారం, 08 నవంబర్ 2026 | Sunday 08 November 2026 | హైదరాబాద్ | Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 199 | Vol.No 28 Issue No .199 | www.visionandhra.in

కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి దూకుడు..

● కేసీఆర్, కేటీఆర్‌పై ఘాటు వ్యాఖ్యలు, ● పదేళ్లలో పాలమూరుకు ఏం చేశారు?.. , ● కాళేశ్వరం కట్టింది మీరే, కూల్చింది మీరే.., ● డిసెంబర్‌లో అసెంబ్లీలో తాట తీస్తాం..





తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర):

కొడంగల్ గడ్డపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దూకుడు ప్రదర్శించారు. ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి, కొడంగల్ రేర్ (RARE) ఇండస్ట్రియల్ హబ్ ప్రారంభోత్సవం, పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి.. ఇలా మూడు కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం, పాలమూరు అభివృద్ధి నుంచి కాళేశ్వరం అవకతవకల వరకు, కొడంగల్ అభివృద్ధి నుంచి కేటీఆర్ గడ్డం వరకు ప్రతి అంశంపై ఘాటుగా స్పందించారు. సభ మొత్తం చప్పట్లు, కేరింతలతో మారుమోగింది. 10

'వాల్టా' అమలైవుంటే 'ఎల్‌నినో'ను ఎదుర్కొనేవాళ్లం!

చట్టం ఉంది.. అమలు లేదు.. అందుకే నీళ్లు లేవు!


"తెలంగాణలో ఇప్పుడు నెలకొన్న నీళ్ల కరువుకు కారణం వర్షాలు లేకపోవడం మాత్రమే కాదు. ఉన్న చట్టాన్ని అమలు చేయకపోవడమే అసలు కారణం అని పర్యావరణ నిపుణులు, రైతు సంఘాలు, మేధావులు ఘోషిస్తున్నారు. నీరు, భూమి, చెట్లను కాపాడుకునేందుకు 23 ఏళ్ల క్రితమే తెచ్చిన 'వాల్టా' చట్టం పకడ్బందీగా అమలైవుంటే, ఈ రోజు ఎల్‌నినో లాంటి ప్రకృతి విపత్తును కూడా ధైర్యంగా ఎదుర్కొనేవాళ్లమని వారు స్పష్టం చేస్తున్నారు."

● రెవెన్యూ శాఖ నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ యాక్ట్..
● అడుగంటిన భూగర్భ జలాలు..
● ముంచుకొస్తున్న తాగునీటి మహా సంక్షోభం

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 07 (విజన్ ఆంధ్ర - ప్రత్యేక కథనం):

వాల్టా అంటే ఏమిటి?

నీరు, భూమి, చెట్ల సంరక్షణ కోసం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ యాక్ట్2002' (వాల్టా)ను తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రస్తుతం తెలంగాణలోనూ అమలులో ఉంది. ఈ చట్టం ప్రకారం అమలు కమిటీ చైర్మన్‌గా జిల్లా స్థాయిలో కలెక్టర్, మండల స్థాయిలో తహసీల్దార్, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి ఉంటారు. కానీ వాస్తవంలో ఈ కమిటీలు ఎప్పుడు సమావేశమయ్యాయో, ఏం నిర్ణయం తీసుకున్నాయో ఎవరికీ తెలియదు. రెవెన్యూ శాఖ దాన్ని పూర్తిగా పట్టించుకోకపోవడం మూలంగా వాల్టా కాగితాలకే పరిమితమై, నిర్వీర్యం అయిపోయింది. 02






గౌడ ఆత్మగౌరవ భవనానికి రూ.5 కోట్ల నిధులు

గౌడ సమాజ చిరకాల స్వప్నం సాకారం..

● ప్రభుత్వానికి, మహేష్ కుమార్ గౌడ్‌కు గౌడ సంఘం ప్రతినిధుల ప్రత్యేక కృతజ్ఞతలు

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 07 (విజన్ ఆంధ్ర):

గౌడ సంఘం చిరకాల స్వప్నమైన ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయడంపై గౌడ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గౌడ సమాజ ఆత్మగౌరవానికి, ఐక్యతకు, సంఘటిత శక్తికి ప్రతీకగా నిలిచే ఈ భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడం గౌడ సమాజ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని వారు అభివర్ణించారు. 02



ఢిల్లీ నిఘాలో తెలంగాణ కాంగ్రెస్

3 రోజులు రిపోర్ట్ లేకపోతే మెసేజే!

● టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌తో చిట్ చాట్
● నామినేటెడ్ పోస్టులపై కసరత్తు..
● గవర్నర్ కోటాపై ఇంకా చర్చ లేదు.. రెండు ఎమ్మెల్సీ సీట్లపై ధీమా..

ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా ప్రతినిధులతో సుదీర్ఘ చిట్ చాట్‌లో పాల్గొన్నారు. సరదాగా, స్నేహపూర్వక వాతావరణంలో మొదలైన ఈ చిట్ చాట్ కాస్తా రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన అంశాలపై కీలక చర్చగా మారింది. పార్టీ అంతర్గత వ్యవహారాలు, నామినేటెడ్ పోస్టులు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు, అధిష్టానం పనితీరు, రెండు ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నికలు, పార్టీలో ఐక్యత వంటి అనేక అంశాలపై ఆయన వివరంగా, నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను వెల్లడించారు.

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 07 (విజన్ ఆంధ్ర):

మీడియా ప్రతినిధులు అడిగిన ప్రతి ప్రశ్నకు మహేష్ గౌడ్ చాలా ఓపికగా, సూటిగా సమాధానం చెప్పారు. కొన్ని అంశాలపై నవ్వుతూ దాటవేసినా, చాలా అంశాలపై స్పష్టత ఇచ్చారు. 02

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా

సుఖసంతోషాలు నింపాలి

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రజల 02

ప్రజా పాలనకు దిశా నిర్దేశం చేస్తూ, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం
అహర్నిశలు కృషి చేస్తున్న మీరు ఆయురారోగ్యాలతో,
సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
మీ పాలనలో రాష్ట్రం బంగారు తెలంగాణగా మారాలని ఆశిస్తూ...



జె. నరేందర్
ఎడిటర్, విజన్ ఆంధ్ర

ఎ. మహేష్
మేనేజింగ్ ఎడిటర్, విజన్ ఆంధ్ర



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
గౌ. శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

కార్వంగ ఆనంద్ గౌడ్
తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర
సెక్రటేరియట్
ఫోన్: 9000002639

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలి

జీవితాల్లోని చీకట్లను తొలగించి, వారి బతుకుల్లో కొత్త వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందన్నారు. దీపాల వెలుగులతో ఇళ్లను, పరిసరాలను అలంకరించుకుని రాష్ట్ర ప్రజలంతా ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దీపావళి కాంతులు ప్రతి ఇంటా సుఖసంతోషాలను నింపాలని, ప్రజల జీవితాలు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, శాంతిసౌభాగ్యాలతో వెల్లివిరియాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పండుగ సంబరాల వేళ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, కాలుష్యానికి తావులేకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిన్నారులు, పెద్దలు అందరూ సురక్షిత వాతావరణంలో దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్, నవంబర్ 07 :(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను శనివారం కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ రాజాగౌడ్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ తదితరులు ఉన్నారు.


మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

- అధికారులతో సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, నవంబర్ 7 :(విజన్ ఆంధ్ర) నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆర్థిక తోడ్పాటును అందిస్తూ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తి అయిన గృహాలలో దీపావళి పండుగను పురస్కరించుకుని 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం ఈ కార్యక్రమం అమలు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమై సూచనలు చేశారు. ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లలో దీపావళి పండుగ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దివ్వెలు వెలిగించి, ప్రత్యేక సంబురాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు తమ సొంత ఇంటిలో తొలి దీపావళి వేడుకను ఆనందోత్సాహంతో జరుపుకునేలా ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబించేలా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఇంచార్జి హౌసింగ్ పీ.డీ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, ఎం.ఎస్.ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ప్రముఖుల దీపావళి శుభాకాంక్షలు





నిజామాబాద్, నవంబర్ 07 :(విజన్ ఆంధ్ర) దీపావళి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాల కారుచీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని అభిలషించారు.

దివ్యాంగుల సాధికారత కృషికి రాష్ట్ర స్థాయి పురస్కారాల దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారతకు విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు ప్రభుత్వం అందించే రాష్ట్ర స్థాయి పురస్కారాల కొరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని, ఈ సందర్భంగా దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారత కోసం విశేష కృషి చేసిన ఉత్తమ వ్యక్తులు స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర స్థాయి పురస్కారాలను ప్రధానం చేసి సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, సేవకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు విధానం, నమూనా, పురస్కారాలకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాల కొరకు అధికారిక వెబ్‌సైట్ https://depwdsctgp.telangana.gov.in లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్దేశిత నమూనాలో అవసరమైన ధృవీకరణ పత్రాలను జతచేసి ఈ నెల 16వ తేదీలోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

ఢిల్లీ నిఘాలో తెలంగాణ కాంగ్రెస్

ఈ చిట్ చాట్‌లో ఆయన చెప్పిన మాటలు ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

నామినేటెడ్ పోస్టుల భర్తీపై పెద్ద కసరత్తు.. చైర్మన్‌లతో పాటు డైరెక్టర్లు కూడా..

నామినేటెడ్ పోస్టుల భర్తీపై ప్రభుత్వంలో, పార్టీలో పెద్ద కసరత్తు జరుగుతోందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కేవలం చైర్మన్‌ల పదవులే కాదు, డైరెక్టర్ల పదవులు కూడా భర్తీ చేయనున్నట్లు చెప్పారు. చాలా రోజులుగా నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న నాయకులకు, కార్యకర్తలకు ఇది నిజంగా శుభవార్త అని ఆయన అన్నారు.
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి చాలా కాలం అయినా నామినేటెడ్ పోస్టులు భర్తీ కాకపోవడంతో చాలా మంది నాయకుల్లో అసంతృప్తి ఉందనే విషయాన్ని ఆయన పరోక్షంగా అంగీకరించారు. ఆ అసంతృప్తిని తొలగించేందుకు, పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇచ్చేందుకే ఈ కసరత్తు జరుగుతోందని చెప్పారు.
పార్టీ కోసం కష్టపడిన వారికి, త్యాగం చేసిన వారికి, అర్హులైన వారికి తప్పకుండా అవకాశం వస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. జాబితా తయారీ దాదాపు తుది దశకు చేరిందని, ముఖ్యమంత్రి, అధిష్టానంతో సంప్రదింపుల తర్వాత త్వరలోనే ప్రకటన వెలువడుతుందని సూచించారు. ఒక్కో జిల్లాకు, ఒక్కో సామాజిక వర్గానికి, ఒక్కో వర్గానికి న్యాయం జరిగేలా జాబితా తయారు చేస్తున్నామని చెప్పారు. ఎవరినీ విస్మరించబోమని, అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.
ముఖ్యంగా యువతకు, మహిళలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఈ నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసిన వారిని గుర్తించి పదవులు ఇస్తామని చెప్పారు.

పార్టీలో ఏం జరుగుతుందో అధిష్టానానికి నివేదిక.. ఏదీ దాచడం లేదు..

పార్టీలో ఏం జరుగుతుందనేది అధిష్టానానికి పూర్తి నివేదిక ఇచ్చానని మహేష్ గౌడ్ చెప్పారు. రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి, నాయకులు ఎలా పని చేస్తున్నారు, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి ఎలా వెళ్తున్నాయి, ఎక్కడ ఏ సమస్య ఉంది, ప్రజల్లో ప్రభుత్వంపై అభిప్రాయం ఎలా ఉంది అనే విషయాలన్నీ ఎప్పటికప్పుడు ఢిల్లీకి సమాచారం పంపుతున్నట్లు తెలిపారు.
ఏ విషయాన్ని దాచకుండా, నిజాయితీగా నివేదిక ఇస్తున్నానని ఆయన అన్నారు. పార్టీ అధ్యక్షుడిగా తన బాధ్యత అధిష్టానానికి సరైన సమాచారం ఇవ్వడమేనని, అదే చేస్తున్నానని చెప్పారు. మంచి విషయాలే కాదు, సమస్యలు, సవాళ్లు కూడా ఢిల్లీకి చెబుతున్నానని తెలిపారు. అప్పుడే అధిష్టానం సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై ఇంకా చర్చ జరగలేదు.. ఊహాగానాలు నమ్మవద్దు..

గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ఇంకా చర్చ జరగలేదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు, ఊహాగానాలను నమ్మవద్దని సూచించారు. కొంత మంది తమ పేర్లను తామే ప్రచారం చేసుకుంటున్నారని, అలాంటి వాటికి విలువ లేదని ఆయన చమత్కరించారు.
అధిష్టానం నిర్ణయం తీసుకున్న తర్వాతే పేర్లు ఖరారవుతాయని చెప్పారు. అర్హులైన వారికి, పార్టీకి సేవ చేసిన వారికి, సమాజంలో గుర్తింపు ఉన్న వారికి, వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి అవకాశం వస్తుందని ఆయన తెలిపారు. గవర్నర్ కోటా అనేది కేవలం రాజకీయ పదవి కాదు, సమాజ సేవకు అవకాశమని, అందుకే ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

అధిష్టానం ఇప్పుడు ఒకప్పటిలా లేదు.. ఢిల్లీ నుంచి నేరుగా నిఘా..

ఈ చిట్ చాట్‌లో మహేష్ గౌడ్ చేసిన అత్యంత ఆసక్తికర వ్యాఖ్య – అధిష్టానం ఇప్పుడు ఒకప్పుడు ఉన్నట్టు లేదు అనేది. నాయకుల పనితీరుపై ఏఐసీసీలో పెద్ద వ్యవస్థ పని చేస్తుందని తెలిపారు. ప్రతి రాష్ట్రంలో, ప్రతి జిల్లాలో పార్టీ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో ఢిల్లీ నుంచి నేరుగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.
"మూడు రోజులు పార్టీ కార్యక్రమాల నివేదిక ఢిల్లీకి వెళ్లకపోతే వెంటనే మెసేజ్ వస్తుంది. ఏం జరుగుతోంది, ఎందుకు నివేదిక రాలేదు అని అడుగుతారు. అంత నిఘా ఉంది" అని మహేష్ గౌడ్ చెప్పారు. ప్రతి నాయకుడి పనితీరును ఢిల్లీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని, అందుకే అందరూ అప్రమత్తంగా, బాధ్యతగా పని చేయాలని సూచించారు. పార్టీ పదవులు అనుభవించడం కోసం కాదు, పని చేయడం కోసమని ఆయన స్పష్టం చేశారు.
గతంలోలా నెలల తరబడి నివేదికలు ఇవ్వకుండా ఉండే పరిస్థితి ఇప్పుడు లేదని, ప్రతి రోజు జరిగే కార్యక్రమాల వివరాలు ఢిల్లీకి చేరుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియా, డిజిటల్ వ్యవస్థ ద్వారా కూడా పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఈ వ్యవస్థ వల్ల నాయకుల్లో జవాబుదారీతనం పెరిగిందని, పార్టీ మరింత బలపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

రెండు ఎమ్మెల్సీ సీట్ల గెలుపు కోసం సమన్వయం.. విభేదాల ప్రచారాన్ని కొట్టిపారేశారు..

రెండు ఎమ్మెల్సీ సీట్లలో గెలుపు కోసం మంత్రులతో కలిసి ఎమ్మెల్యేలు, నాయకులు సమన్వయంతో పని చేస్తున్నారని మహేష్ గౌడ్ తెలిపారు. ప్రతి ఎమ్మెల్యేను వ్యక్తిగతంగా కలిసి, ఓట్ల లెక్కలు, వ్యూహాలపై చర్చిస్తున్నామని చెప్పారు. ఎక్కడా ఓటు వృథా కాకుండా, అందరినీ కలుపుకుని వెళ్తున్నామని తెలిపారు. రెండు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు.
పార్టీలో విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. అందరం ఒక్కటిగా, ఒకే లక్ష్యంతో పని చేస్తున్నామని, రాబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అదే ఐక్యతతో ముందుకు వెళ్తుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. చిన్న చిన్న అభిప్రాయ భేదాలు సహజమే కానీ, అవి పార్టీకి నష్టం కలిగించే స్థాయిలో లేవని చెప్పారు.
చివరగా కార్యకర్తలకు, నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. ప్రజల్లో ఉండండి, ప్రజా సమస్యలు పరిష్కరించండి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి అని సూచించారు. పార్టీ బలోపేతం అయితేనే అందరికీ భవిష్యత్తు ఉంటుందని, అందుకే అందరూ కలిసి పని చేయాలని కోరారు.

'వాల్టా' అమలైవుంటే 'ఎల్‌నినో'ను ఎదుర్కొనేవాళ్లం!

నీటి వనరుల రక్షణ – పూర్తిగా గాలికి..

వాల్టా చట్టంలో మొదటిది, అత్యంత ముఖ్యమైనది నీటి వనరుల రక్షణ. దీనికి మూడు కీలక నియమాలు ఉన్నాయి.

1) బోర్ వేయాలంటే మండల రెవెన్యూ అధికారి అనుమతి తీసుకోవాలి.

2) రెండు వందల మీటర్ల లోపు రెండు బోర్లు వేయకూడదు.

3) వాణిజ్య అవసరాలకు నీరు తోడకూడదు.

కానీ ఈ మూడింటిలో ఏ ఒక్కటీ అమలు కావడం లేదు. అనుమతి లేకుండానే, దూరం పాటించకుండానే, ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా బోరుబావుల తవ్వకం జరిగింది, ఇంకా జరుగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 2014లో 16 లక్షల బోరు బావులు ఉంటే, 2024 నాటికి ఆ సంఖ్య ఏకంగా 31 లక్షలకు చేరింది. అంటే పదేళ్లలో బోర్ల సంఖ్య రెట్టింపు అయ్యింది. ఒకే పొలంలో 4–5 బోర్లు, ఒకే వీధిలో పదుల సంఖ్యలో బోర్లు వేస్తున్నా అడిగేవారు లేరు. వాణిజ్య అవసరాల కోసం ట్యాంకర్లతో వేల లీటర్ల నీటిని తోడేస్తున్నా పట్టించుకునేవారు లేరు. ఫలితంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయి. ఒకప్పుడు 200 అడుగుల్లో పడే నీరు, ఇప్పుడు 800, 1000 అడుగులు తవ్వినా పడటం లేదు.

భూ సంరక్షణ – రియల్ ఎస్టేట్‌కు బలి..

వాల్టా చట్టంలో రెండో అంశం భూ సంరక్షణ. దీని ప్రకారం,

1) వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలంటే జిల్లా కలెక్టరు అనుమతి తప్పనిసరి.

2) అనుమతి లేకుండా వాగులు, వంకలు, చెరువులు, కుంటలను పూడ్చకూడదు.

3) చెరువు 'ఫుల్ ట్యాంక్ లెవెల్' (ఎఫ్‌టీఎల్) పరిధిలో నిర్మాణాలు నిషేధం.

కానీ గడిచిన రెండు పుష్కరాల కాలంలో రియల్ ఎస్టేట్ పేరుతో భారీ విధ్వంసం జరిగింది. అనుమతులు లేకుండానే వెంచర్లు వేయడం వలన పంట భూములు కాంక్రీటు భూములుగా మారిపోయాయి. చెరువులు, కుంటలు పూడ్చి ప్లాట్లు వేశారు. ఎఫ్‌టీఎల్‌లో అపార్ట్‌మెంట్లు కట్టారు. దీంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకడం పూర్తిగా ఆగిపోయింది. చెరువుల ఆక్రమణలు యథేచ్ఛగా జరగటంతో పట్టణాలు ఎన్నడూ లేని వరద బీభత్సాన్ని ఎదుర్కొంటున్నాయి. వర్షం వస్తే ముంపు, వర్షం లేకపోతే కరువు.. ఇదే తెలంగాణ పట్టణాల పరిస్థితి అయ్యింది.

చెట్ల సంరక్షణ – నరికివేతే తప్ప నాటడం లేదు..

మూడో అంశమైన చెట్ల సంరక్షణ విషయంలో కూడా 'వాల్టా' చట్టం అమలు జరగడం లేదు. చట్ట ప్రకారం,

1) ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు నరకకూడదు.

2) చెట్టు నరికితే అదే స్థానంలో రెండు చెట్లు నాటాలి.

కానీ రోడ్లు, విద్యుత్ లైన్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం సమయాల్లో సైతం యథేచ్ఛగా చెట్లు నరుకుతున్నారు. నరికిన చోట మళ్లీ చెట్లు నాటడం అనేది ఎక్కడా కనిపించడం లేదు. పోడు వ్యవసాయం చెట్ల నరికివేతకు ప్రధాన కారణంగా మారింది. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా అటవీభూములపై హక్కుపత్రాలను మంజూరు చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా కేసీఆర్ ప్రభుత్వం గిరిజన సాగుదారులకు భూమి పట్టాలు ఇచ్చింది. కానీ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనేతరులు సేద్యం చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వలేదు. దీంతో పోడు సేద్యం చేసుకుంటున్న గిరిజనేతర రైతులకు, ఫారెస్ట్ సిబ్బందికి మధ్య అటవీ ప్రాంతంలో ఘర్షణలు నిత్యకృత్యం అయ్యాయి. ఆ పోడు భూముల్లో ఉద్యానవనాలకు అవకాశం ఇవ్వడం ద్వారా వాల్టా చట్టం కొంతైనా అమలు జరిపినట్లు అవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

ఎల్‌నినో దెబ్బ.. 2027 మార్చి దాకా ప్రమాదం..

తెలంగాణలో ఎల్‌నినో కారణంగా గత నాలుగు నెలలుగా వర్షాలు తగినంతగా లేక, ఎండ తీవ్రత వల్ల సగటు భూగర్భ జల వనరులు తీవ్రంగా అడుగంటి ఉన్నాయి. 2027 మార్చి దాకా ఇదే పరిస్థితి కొనసాగితే సాగునీటి సమస్య పక్కన పెడితే తెలంగాణ అంతటా తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉంది. ఇప్పటికే గురుకులాలు, హాస్టళ్లలో నీళ్ల కరువు మొదలైంది. విద్యార్థులు వారానికి రెండు రోజులే స్నానం చేసే దుస్థితి వచ్చింది. రాబోయే వేసవిలో గ్రామాల్లో కూడా తాగునీటి కోసం ప్రజలు అల్లాడాల్సిన పరిస్థితి రావచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఇప్పుడైనా మేల్కోవాలి..

'వాల్టా' చట్టం పకడ్బందీ అమలు మాత్రమే ప్రజలకు కొంతయినా ఉపశమనాన్ని ఇస్తుంది. బోర్లపై నియంత్రణ విధించాలి, చెరువులను కాపాడాలి, చెట్లను పెంచాలి. ప్రతి గ్రామంలో వాల్టా కమిటీలను పునరుద్ధరించాలి. అనుమతి లేని బోర్లను సీజ్ చేయాలి. చెరువుల ఆక్రమణలను తొలగించాలి. ఇప్పుడైనా ప్రభుత్వం మేల్కొని వాల్టాను కఠినంగా అమలు చేస్తేనే ఎల్‌నినో లాంటి విపత్తులను ఎదుర్కోగలమని, లేకపోతే తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

గౌడ ఆత్మగౌరవ భవనానికి రూ.5 కోట్ల నిధులు

ఎన్నో ఏళ్లుగా గౌడ సమాజం ఎదురుచూస్తున్న ఈ భవనానికి నిధులు మంజూరు కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గౌడ సోదరుల్లో ఆనందం వెల్లివిరిస్తోందని ప్రతినిధులు చెప్పారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు ఫోన్ల ద్వారా, సోషల్ మీడియా ద్వారా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇది కేవలం ఒక వర్గానికి భవనం కాదు, ఒక సమాజం ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం అని వారు పేర్కొన్నారు.
ఈ మేరకు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను గౌడ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సమాజ అభివృద్ధి కోసం మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన చొరవ లేకపోతే ఈ నిధులు ఇంత త్వరగా మంజూరు అయ్యేవి కావని, గౌడ సమాజం కోసం ఆయన నిరంతరం పోరాడుతున్నారని ప్రతినిధులు అన్నారు.

ఆత్మగౌరవ భవనం - గౌడ సమాజానికి కేంద్ర బిందువు..

గౌడ సంఘం ఆత్మగౌరవ భవనం కేవలం ఒక భవనం మాత్రమే కాదు, గౌడ సామాజిక వర్గ అభ్యున్నతికి, సంఘటిత శక్తికి చిరస్థాయిగా నిలిచే కేంద్రంగా రూపుదిద్దుకోనుందని ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ భవనంలో గౌడ విద్యార్థుల కోసం చదువు, ఉద్యోగ, ఉపాధి మార్గదర్శక కార్యక్రమాలు, మహిళల కోసం సాధికారత కార్యక్రమాలు, యువత కోసం నైపుణ్య శిక్షణ, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలు కలుగుతుందని వారు తెలిపారు.
గ్రామాల నుంచి హైదరాబాద్‌కు చదువు కోసం, ఉద్యోగం కోసం, వైద్యం కోసం వచ్చే గౌడ సోదరులకు ఈ భవనం ఒక ఆశ్రయంగా, అండగా నిలుస్తుందని చెప్పారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పుస్తకాలు, హాస్టల్ సౌకర్యం కల్పించేందుకు కూడా ఈ భవనం ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే గౌడ కుల వృత్తిదారులైన కల్లు గీత కార్మికుల సమస్యలు, వారి సంక్షేమం, భద్రత కోసం చర్చించే వేదికగా కూడా ఈ భవనం నిలుస్తుందని అన్నారు.
గౌడ సమాజం చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజెప్పేందుకు, యువతలో ఐక్యతా భావాన్ని పెంపొందించేందుకు ఈ భవనం ఎంతో దోహదపడుతుందని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ప్రతి పండుగ, ప్రతి సమావేశం, ప్రతి సామాజిక కార్యక్రమం ఈ భవనం నుంచే ప్రారంభమవుతుందని, గౌడ సమాజం అంతా ఒకే గొడుగు కిందకు వచ్చేందుకు ఇది వేదిక అవుతుందని చెప్పారు.

మహేష్ కుమార్ గౌడ్ హామీ.. గౌడ సమాజానికి అండగా ఉంటాం..

ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సమాజం అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఆత్మగౌరవ భవనం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. గౌడ సమాజం ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ముందుకు రావాలని, దానికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారని చెప్పారు.
గౌడ సమాజంలోని పేద, బడుగు వర్గాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని, కార్పొరేషన్ ద్వారా రుణ సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపినట్లు ప్రతినిధులు వివరించారు. ఆత్మగౌరవ భవన నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడబోమని, అత్యాధునిక సౌకర్యాలతో భవనాన్ని నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారని అన్నారు.

భారీగా తరలివచ్చిన గౌడ సంఘం ప్రతినిధులు..

ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, పీపీ దయాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీలు సత్యం గౌడ్, రామారావు గౌడ్, చక్రవర్తి గౌడ్, రామన్ గౌడ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతినిధులు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి, మహేష్ కుమార్ గౌడ్‌కు గౌడ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


పవర్, ప్యాషన్, 52 ఇయర్స్ ఆఫ్ గ్లోరీ..!!

- పవర్, ప్యాషన్, 52 ఇయర్స్ ఆఫ్ గ్లోరీ..!!
- రామగుండం ఎన్టీపీసీ మైలురాయి సంబరాలు
- హరిత సంకల్పం.. దేశ ప్రగతికి ఊతం
- లిగ్రీన్ విజన్.. గ్రేట్ జర్నీ... సక్సెస్ రైజింగ్

పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : ఒక చిన్న దీపం దేశం నలుమూలలా వెలుగుల విప్లవంగా మారిన సుదీర్ఘ ప్రయాణానికి నేటితో 52 వసంతాలు నిండాయి. దేశ ప్రగతి చక్రం ఆగకుండా తిరగడానికి రేయింబవళ్లు శ్రమిస్తున్న థర్మల్ సైనికుల గుండె చప్పుడు నేడు రామగుండంలో ప్రతిధ్వనించింది. నవంబర్ 7న ఎన్టీపీసీ 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, రామగుండం అలాగే తెలంగాణ ప్రాజెక్ట్ ప్రాంగణం సంబరాల కేంద్రంగా మారింది.

ఉదయపు వెలుగుల్లో నవ సంకల్పం

తెల్లవారుజాము మంచు తెరలను చీల్చుకుంటూ ఉద్యోగులు, వారి కుటుంబాలు అడుగులో అడుగేసి నడిచిన 'ప్రభాత్ ఫేరి' ప్రాంగణంలో సరికొత్త ఉత్తేజాన్ని నింపింది. పీటీఎస్ మెయిన్ షాపింగ్ సెంటర్ నుంచి సి–11 క్వార్టర్స్ వరకు సాగిన ఈ పాదయాత్రలో దేశభక్తి, సంస్థ పట్ల అంకితభావం అడుగడుగునా కనిపించాయి. కేవలం విద్యుత్ కాంతులు పంచడమే కాదు, రేపటి తరానికి పచ్చని ప్రకృతిని అందించాలనే సంకల్పంతో సి–11 మైదానంలో భారీ స్థాయిలో మొక్కలు నాటారు. మట్టిలో నాటిన ప్రతి మొక్కా, ఎన్టీపీసీ భవిష్యత్ హరిత స్వప్నానికి నిదర్శనంగా నిలిచింది.



గర్వంగా రెపరెపలాడిన పతాకం!


అడ్మినిస్ట్రేటివ్ భవనం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ & టి) ఫైజ్ తయబ్ ఘన స్వాగతం అందుకున్నారు. ఆయన ఎన్టీపీసీ పతాకాన్ని ఆవిష్కరించిన వేళ, ఉద్యోగుల కరతాళ ధ్వనులతో పరిసరాలు మార్మోగాయి. ఎన్టీపీసీ గీతం వినిపిస్తుండగా ఉద్యోగుల కళ్లలో కనిపించిన గర్వం... మాటల్లో వర్ణించలేనిది. ఆ తర్వాత హెచ్ఓహెచ్ఆర్ స్వాగతోపన్యాసం, కేక్ కటింగ్, ఆకాశంలోకి ఎగురవేసిన రంగురంగుల బెలూన్లు ఈ మైలురాయి వేడుకకు నిండుదనాన్ని తెచ్చాయి.

ఢిల్లీ నుంచి రామగుండం దాకా..! ఒకే భావోద్వేగం

న్యూఢిల్లీ కార్పొరేట్ సెంటర్ నుంచి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) చేసిన ప్రత్యక్ష ప్రసంగం ఉద్యోగుల్లో సరికొత్త స్ఫూర్తిని నింపింది. తెరపై దేశ ఇంధన రంగానికి ఎన్టీపీసీ చేసిన సేవలను నెమరువేసుకుంటున్నప్పుడు, రామగుండంలో కూర్చున్న ప్రతి ఇంజనీర్, కార్మికుడి ముఖంలో "ఈ మహా ప్రస్థానంలో నేను కూడా భాగస్వామిని" అనే ఆత్మతృప్తి కొట్టొచ్చినట్లు కనిపించింది.

భవిష్యత్ సవాళ్లను అధిగమిస్తూ హరిత ప్రగతి దిశగా సాగుదాం... ఈడీ ఫైజ్ తయబ్ పిలుపు!

"ఎన్టీపీసీ ప్రస్థానంలో 52 ఏళ్ల మైలురాయిని అధిగమించడం కేవలం కాలగమనం కాదు, దేశ ఇంధన భద్రత కోసం మనమంతా కలిసి చేసిన అద్భుత ప్రయాణం. నిరంతరం జాతికి వెలుగులు పంచుతూనే, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో రామగుండం & తెలంగాణ విభాగం ఎల్లప్పుడూ ముందుంటుంది. నేడు మనం చేపట్టిన మొక్కల పెంపకం వంటి హరిత కార్యక్రమాలే రేపటి తరానికి మనం ఇచ్చే నిజమైన సంపద. సాంకేతిక మార్పులకు అనుగుణంగా మన పనితీరును మరింత మెరుగుపరుచుకుంటూ సంస్థ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఉద్యోగుల కుటుంబాల తోడ్పాటు, శ్రామికుల నిరంతర అంకితభావమే ఎన్టీపీసీ విజయానికి అసలైన బలమని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను."




విద్యుత్ అంటే కేవలం మెగావాట్లు కాదు...!

విద్యుత్ అంటే కేవలం మెగావాట్లు కాదు అది కోట్లాది భారతీయుల ఆశల వెలుగు, దేశ పారిశ్రామిక పురోగతికి ఊపిరి. ఆ బాధ్యతను భుజాన మోస్తూ, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిర భవిష్యత్తు వైపు రామగుండం ఎన్టీపీసీ బృందం మరోసారి పునరంకితమైంది.

పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంలో వేగం పెంచాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 7 విజన్ ఆంధ్ర : ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి, ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ. నెం. 76 క్రింద వచ్చిన దరఖాస్తుల పురోగతి, జి.ఓ. నెం. 59 దరఖాస్తుల పరిష్కారం, భూసేకరణ ప్రక్రియ, భూ భారతి ఫైళ్ల పరిష్కారం, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. ఆయా అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న



దరఖాస్తులు, ఫైళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సంబంధిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

బిజెపి ప్రభుత్వం మరో ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటుకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేసింది. 1964లో పారిశ్రామిక అభివృద్ధి రుణాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పరచిన ప్రభుత్వ రంగ బ్యాంకు ఐడిబిఐ ని కెనడాకు చెందిన ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్స్‌కి కేంద్రం అప్పగిస్తోంది. అక్టోబర్ 14న కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ దీనికి ఆమోద ముద్రవేసింది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఈ బ్యాంకుపై అధికారం చేతులు మారిపోతుంది. బ్యాంకుల విస్తరణ కారణంగా ఐడిబిఐ 2015లో పబ్లిక్ సెక్టర్ బ్యాంకుగా మారిపోయింది. ప్రస్తుతం అది మిగతా వాణిజ్య బ్యాంకుల మాదిరిగానే శాఖల ఏర్పాటుతోపాటు సేవలు అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న 2100 శాఖలు ఉన్న ఈ బ్యాంకులో 20వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. 2015-16 లో ఈ బ్యాంకును మూల ధన కొరత, నిరర్థక ఆస్తుల పెరుగుదల లాంటి చిక్కులను ఎదుర్కొని రూ. 3వేల కోట్ల నష్టాలను మూట కట్టుకుంది. ఈ విపత్తు నుండి బ్యాంకును బయటపడేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసినీ వాడుకుంది. రూ. 22వేల కోట్లు వెచ్చించి ఎల్ఐసి ఈ బ్యాంకులో సుమారు సగం వాటాను సొంతం చేసుకుంది. అలా బలపడిన ఐడిబిఐ ఇప్పటికీ లాభాల బాటలోనే నడుస్తోంది. ఆనాటి వాటా అమ్మకంవల్ల ఈ బ్యాంకుపై హక్కులు 45.48% కేంద్ర ప్రభుత్వానికి, 49.24% ఎల్ఐసికి చెందుతాయి. ఇందులోంచి ఇప్పుడు కేంద్రం 30.48%, ఎల్ఐసి 30.24% వాటాను ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్‌కి అమ్మేస్తున్నాయి. వాటి మొత్తం విలువ రూ. 53 వేల కోట్లు. జులైలో జరిగిన వేలం పాటలో ఆ ఒక్క సంస్థే పాల్గొనడంతో ఈ ఒప్పందం కుదిరింది. ఇందువల్ల రూ. 81 ఉన్న బ్యాంకు షేర్ విలువను రూ. 76కు తగ్గించవలసి వచ్చింది. ఎల్ఐసికి మిగలబోయే 19% వాటాను కూడా త్వరలోనే బహిరంగ మార్కెట్ ద్వారా అమ్మేసేందుకు ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఐడిబిఐలో ఈ వాటాను కొనుగోలు చేసి బ్యాంకుపై పెత్తనం పొందుతున్న ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్ సంస్థ యజమాని వివియన్ ప్రేమ్ వత్స. అతను ప్రవాస భారతీయుడు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, ఐఐటి మద్రాస్‌లో చదివాడు. కెనడా వెళ్లి ఒక దివాళా తీసిన బీమా కంపెనీని కొని ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్‌గా పేరు మార్చి లాభాలు గడిస్తూ ప్రముఖ వ్యాపారవేత్తగా ఎదిగారు. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఇప్పుడు ఐడిబిఐని కొనుగోలు చేస్తున్నారు. బలమైన పునాదులున్నప్పటికీ సంక్షోభంలో ఉన్న కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడమే ప్రేమ్ వత్సా విజయానికి ప్రధాన సూత్రం. అలాంటి కంపెనీలను గుర్తించడంలో ఆయనకు అసాధారణమైన సామర్థ్యం ఉంది. అంతేకాదు, వాటిలో దీర్ఘకాలం పెట్టుబడులను కొనసాగించే సహనం కూడా ఉంది. కాలగమనాన్ని అంచనా వేయడంలోనూ వత్సా దిట్ట. సంక్షోభం రాబోతోందన్న సంకేతాలను ముందుగానే పసిగట్టగలరు. ఈ సామర్థ్యంతోనే 1987లో అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ల పతనాన్ని, బ్లాక్ మండేగా ప్రసిద్ధి చెందిన పరిణామాన్ని, 1990లో జపాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడాన్ని, 2008లో సబ్‌ప్రైమ్ సంక్షోభంగా పిలిచే అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని ఆయన ముందుగానే గుర్తించారు. ఆ సమయంలో అమెరికా ఆర్థిక మందగమనాన్ని అవకాశంగా మలుచుకున్న ప్రేమ్ వత్సా, భవిష్యత్తులో మంచి పనితీరు కనబరిచే అవకాశమున్న కంపెనీల షేర్లను అతి తక్కువ ధరలకు కొనుగోలు చేశారు. అయితే, ఫెయిర్‌ఫాక్స్ కూడా ఎదురుదెబ్బలు చవిచూసింది. హార్వీ, ఇర్మా, మారియా తుపానులతో పాటు కాలిఫోర్నియాలో చెలరేగిన కార్చిచ్చుల వల్ల సంస్థకు గణనీయమైన నష్టాలు వచ్చాయి. కోవిడ్-19 మహమ్మారి కూడా సంస్థకు పెద్ద సవాలుగా మారింది. ఆ సమయంలో దాని బీమా వ్యాపారం భారీ నష్టాలను చవిచూసింది. అయితే, ప్రేమ్ వత్సా సామర్థ్యం ఫెయిర్‌ఫాక్స్‌ను మళ్లీ పుంజుకునేలా చేసింది. 2022 అక్టోబర్‌తో పోలిస్తే 2025లో ఫెయిర్‌ఫాక్స్ విలువ నాలుగు రెట్లు పెరిగింది. ఫెయిర్‌ఫాక్స్ వ్యాపార వ్యూహం విజయవంతమైంది. బీమా క్లెయిమ్‌లు చెల్లించాల్సిన సమయం రాకముందే భారీ మొత్తంలో ప్రీమియంలను వసూలు చేసి, బలమైన పునాదులున్నప్పటికీ తక్కువ ధరకు లభించే షేర్లలో పెట్టుబడులు పెట్టడం ద్వారా సంస్థ విజయాన్ని సాధించింది. వ్యాపార, పారిశ్రామిక రంగాలకు చేసిన అసాధారణ సేవలకు గుర్తింపుగా ప్రేమ్ వత్సాకు పద్మశ్రీ పురస్కారం లభించింది. ఇప్పటికే ఆయన 2016 లో రూ. 1180 కోట్లతో కేరళంలోని సిఎస్‌బి బ్యాంకులో 51% వాటా సొంతం చేసుకున్నారు. 2020 లో భారత కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించడం విశేషం. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం ఒక విదేశీయుడు దేశంలోని రెండు బ్యాంకులను హస్తగతం చేసుకోరాదు. ఈ లెక్కన ఫెయిర్ ఫ్యాక్స్ సంస్థ ఒక బ్యాంకు నుంచి వైదొలగాలి లేదా రెండు బ్యాంకులను కలిపేసి ఒక్క బ్యాంకుగా మార్చాలి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల వాటాలను బహిరంగంగా అమ్మేస్తూ, వాటిలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచుతూ దేశ బ్యాంకింగ్ రంగాన్ని బలహీనపరుస్తోంది. బ్యాంకులను జాతీయం చేసిన లక్ష్యాలకు అవి దూరమవుతున్నాయి. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగులు సమ్మెలు, ఆందోళనలు చేపట్టినా వాటి ప్రభావం ప్రభుత్వ చర్యలపై పెద్దగా ఉండడం లేదు. ఐడిబిఐని బాహాటంగా అమ్మేయడమే దీనికి తార్కాణం. దేశంలోని రెండు బ్యాంకులను ఒకే విదేశీ సంస్థ కొనుగోలు చేయడం వల్ల ఆ రెండు బ్యాంకుల ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఒక బ్యాంకులోంచి వాటా వెనక్కి తీసుకొనే బదులు రెండింటిని కలిపి వేయడానికే యాజమాన్యం మొగ్గు చూపుతుంది. ప్రైవేటు చేతుల్లోకి వెళ్లి తమ అస్తిత్వాన్ని కోల్పోవడానికి ఐడిబిఐ ఉద్యోగులు సిద్ధంగా లేరు. ఇప్పటికే ఫెయిర్ ఫాక్స్ సొంతమైన సిఎస్‌బి ప్రైవేటు బ్యాంకు, ఐడిబిఐ ప్రభుత్వ రంగ బ్యాంకు. ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటు చేతుల్లోని వెళితే దాని ప్రభావం ఉద్యోగుల పని భారం, వేతనాలపై అధికంగా పడుతుంది.


ఐడీబీఐ వాటాలపై అనుమానాలు

ప్రియాంకకు శుభాకాంక్షలు తెలిపిన పురపాలక అధ్యక్షురాలు



ములుగు నవంబర్ 07;విజన్ ఆంధ్ర ప్రతినిధి ములుగు పురపాలక పరిధిలోని ఆరవ విభాగం కాపువాడకు చెందిన కాంగ్రెస్ పక్ష నాయకులు గాదె రాజు – ఉమ దంపతుల కుమార్తె గాదె ప్రియాంక జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ములుగు పురపాలక అధ్యక్షురాలు చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి ప్రియాంకకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆరవ పురపాలక సభ్యుడు పొడాల ఓం ప్రకాష్, కాంగ్రెస్ పక్ష నాయకులు రియాజ్ మీర్జా, యాసం రవి, ఇమ్మడి రమేష్, గుండెబోయిన రమేష్, గాదె మధు, బోయినీ రాజు, కొనుపుల కుమార్, గుంటోజు నిరంజన్ చారి, విభాగ ప్రజలు, ఇమ్మడి రాకేష్, అగ్గిమెట్ల శ్రీను తదితరులు పాల్గొని ప్రియాంకకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ధన త్రయోదశి ధన్వంతరి జయంతి



ములుగు నవంబర్ 07;విజన్ ఆంధ్ర ప్రతినిధిఆశ్వీజ బహుళ త్రయోదశి రోజు ధన్వంతరి జయంతి. ఈ రోజునే ధన త్రయోదశి అని కూడా పిలుస్తారు. నారాయణుడు ధన్వంతరి రూపంలో అవతరించిన రోజు ఇదేప్రాచీన ఋషి వైద్యంలో మొదటి వైద్యుడు ధన్వంతరి. అమృత కలశాన్ని చేతిలో ధరించి, నర్వ రోగాలను తొలగించే దైవంగా ధన్వంతరిని కొలుస్తారు.ఓం నమో భగవతే మహా సుదర్శనాయ వాసుదేవాయ ధన్వంతరయే అమృత కలశ హస్తాయ సర్వభయ వినాశాయ సర్వరోగ నివారణాయ త్రైలోక్యపతయే త్రైలోక్యనిధయే మహా విష్ణు స్వరూప ధన్వంతరి స్వరూప ఔషధ చక్ర నారాయణ స్వాహాఓం భిషక్ రాజాయ విద్మహే రోగానాశాయ ధీమహి తన్నో ధన్వంతరి ప్రచోదయాతఈ రోజు ధన్వంతరిని భక్తిశ్రద్ధలతో పూజించుట వల్ల, ప్రార్థించుట వల్ల సమస్త రోగాలు తొలగి అఖండ ఆయురారోగ్యములు కలుగునని భక్తుల నమ్మకమనిలక్ష్మీ నారాయణ పీఠం, మహా విష్ణు జ్యోతిష్య వాస్తు ప్రశ్నాలయం, నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వర సిద్ధాన్తి ఒక ప్రకటనలో తెలిపారు

పేద చిన్నారుల ముఖాల్లో దీపావళి వెలుగులు నింపిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్



మంగపేట నవంబర్ 07;విజన్ ఆంధ్ర ప్రతినిధిదీపావళి పండుగ అంటే కేవలం మన ఇంట్లో దీపాలు వెలిగించుకోవడం కాదు, పక్కింటి చిన్నారి ముఖంలోనూ చిరునవ్వు వెలిగించడం అని జ్వాలా సేవా సంస్థ మరోసారి నిరూపించింది. పండుగ చేసుకునే స్థోమత లేని నిరుపేద కుటుంబాల పిల్లలకు దీపావళి ఆనందాన్ని పంచేందుకు సంస్థ ముందుకు వచ్చిందిపిల్లలకు దీపావళి సంచి అందజేతమంగపేటలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పోలీసు ఎస్సై మధుకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా గుర్తించిన 30 మంది పిల్లలకు దీపావళి సంచి అందజేశారు. ప్రతి సంచిలో తీపి పదార్థం, పండు, మతాబులు ఉంచారు. సంచి అందుకున్న చిన్నారుల ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందం అక్కడున్న వారందరినీ కదిలించింది. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ పండుగ రోజు పేద పిల్లలను గుర్తుంచుకొని వారికి ఆనందాన్ని పంచడం నిజంగా గొప్ప పని అని సంస్థను అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేయాలని కోరుకున్నారు. అందుకు తన వంతు సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. సంస్థ అధ్యక్షుడు కోడెల నరేష్ మాట్లాడుతూ దీపావళిని కుటుంబంతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని, మతాబులు కాల్చేటప్పుడు చిన్నారుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు గంగుల చంటి, వీరన్, కార్యదర్శి భాస్కర్, ప్రచార కార్యదర్శి మహమ్మద్ ఖాజా, ఎడ్లపల్లి సాయి, నిమ్మల నరేష్, మావిలా నాగరాజు, సామాజిక ప్రసార బాధ్యుడు శ్రావణ్, భూక్యా రవి, గోలి విద్యాసాగర్, సాధనపాలి సంబశివరావు, కర్రె లక్ష్మణ్, తోగారు సురేష్, బూర సాయి, బూర గణేష్, ఉడుగులా మాణిదీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికీ తాగునీరు – పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నాం: జిల్లా కలెక్టర్



ములుగు నవంబర్ 07;విజన్ ఆంధ్ర ప్రతినిధి ములుగు జిల్లాలో ప్రతి గ్రామానికి తాగునీటిని అందించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పాలనాధికారి బోర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాతోపాటు స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. వర్షపాతం, భూగర్భ జలాలు, ఉపరితల నీటి వనరులపై పడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా పాలనాధికారి అధ్యక్షతన జిల్లా స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంఘం ద్వారా గ్రామీణ ఆవాసాలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో తాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి లేదా అవసరమైనప్పుడు సమావేశమై నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, సరఫరా పరిస్థితిని సమీక్షిస్తారు. నీటి కొరత తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి, ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాకు ప్రధానంగా రామప్ప జలాశయం, గోదావరి నది నుంచి తాగునీరు అందుతోంది. రామప్ప జలాశయం ద్వారా ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాల్లోని 152 గ్రామాలకు, ములుగు పురపాలకకు మిషన్ భగీరథ నీటి సరఫరా జరుగుతోంది. ప్రస్తుతం రామప్ప జలాశయంలో ఒక సంవత్సరానికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయి. గోదావరి నదిపై ఉన్న రెండు నీటి తోడు బావులు, మూడు నీటి శుద్ధి కేంద్రాల ద్వారా తాడ్వాయి, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాలకు తాగునీటిని అందిస్తున్నారు. జిల్లాలోని 171 గ్రామ పంచాయతీల పరిధిలో 477 ఆవాసాలకు సంబంధించి 1,639 చేతిపంపులు, 810 ఒక దశ, మూడు దశల మోటార్లు, 335 బావులు ఉన్నాయి. 53 గుత్తికోయ గ్రామాల్లో 48 గ్రామాలకు చేతిపంపుల ద్వారా నీటిని అందిస్తున్నారు, మిగిలిన ఐదు గ్రామాల్లో అవసరాన్ని బట్టి నీటి బండ్ల ద్వారా ఉచితంగా నీటి సరఫరా చేస్తున్నారు. తాగునీటి సరఫరాను మరింత బలోపేతం చేసేందుకు రూ. 18 కోట్లతో 97 గ్రామాల్లో నీటి తొట్టెల నిర్మాణం, గొట్టాల విస్తరణ, కొత్త బోర్లు, పంపుసెట్ల ఏర్పాటు తదితర పనులకు ప్రతిపాదనలు రూపొందించారు. ప్రస్తుతం ఈ పనులు పనుల కేటాయింపు దశలో ఉన్నాయి. గ్రామ పంచాయతీల సహకారంతో పంచాయతీ నిధుల ద్వారా ఇప్పటికే 261 చేతిపంపులు, 62 పంపుసెట్లకు మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 30 వరకు తాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. నవంబర్ రెండో వారంలోగా మండల అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులతో మండల స్థాయి సమావేశాలు నిర్వహించి గ్రామాలవారీగా నీటి సరఫరా పరిస్థితిపై చర్చించనున్నారు. జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో గుర్తించిన సమస్యలను రోజువారీగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలి. 6. నీటిని పొదుపుగా వాడాలి:భూగర్భ జలమట్టం తగ్గడం, మరమ్మతులు తదితర కారణాలతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అవసరమైన చోట సమీప వ్యవసాయ బావులు, బోర్లను అద్దెకు తీసుకోవడం, బోర్లను శుభ్రపరచడం, బావుల్లో పూడిక తొలగించడం, నీటి బండ్ల ద్వారా నీటిని అందించడం వంటి చర్యలు చేపట్టనున్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైతే ప్రజలు సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా మిషన్ భగీరథ కార్యనిర్వాహక అధికారి సునీత 91001 20952, సహాయ అధికారి శిరీష 8712035486 నంబర్లకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. తాగునీటిని అవసరమైనంత మేరకే వినియోగించాలని, కుళాయిలను అనవసరంగా తెరిచి ఉంచవద్దని కోరారు. నీటి కారుట కనిపిస్తే వెంటనే సంబంధిత సిబ్బందికి సమాచారం అందించాలని, నీటి వృథాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీటపీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. నవంబర్ 7: (విజన్ ఆంధ్ర)రూ. 11 కోట్ల 59 లక్షల రూపాయలతో మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నూతనంగా చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ ,విడియో కాలనీ,ప్రగతి ఎన్ క్లేవ్ ,సత్య లక్ష్మీ నగర్, అరబిందో కాలనీ,జయప్రకాష్ నారాయణ్ నగర్, అల్లూరి సీతారామరాజు నగర్, నాగార్జున ,ఎస్ఆ , శ్రీదేవి ఎన్ క్లేవ్, నాగార్జున ఎన్ క్లేవ్, మేఘన ఎన్ క్లేవ్,ప్రశాంత్ నగర్,కృష్ణ సాయి ఎన్ క్లేవ్,నమీ స్వర్ణ పూరి కాలనీలలో రూ. 11 కోట్ల 59 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, వరద నీటి కాల్వ నిర్మాణం ,పార్క్ అభివృధి నిర్మాణం పనులకు , స్మశాన వాటిక అభివృద్ధి నిర్మాణం పనులకు తాజా మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ ,విడియో కాలనీ,ప్రగతి ఎన్ క్లేవ్ ,సత్య లక్ష్మీ నగర్, అరబిందో కాలనీ,జయప్రకాష్ నారాయణ్ నగర్, అల్లూరి సీతారామరాజు నగర్, నాగార్జున ,ఎస్ఆ , శ్రీదేవి ఎన్ క్లేవ్, నాగార్జున ఎన్ క్లేవ్, మేఘన ఎన్ క్లేవ్,ప్రశాంత్ నగర్,కృష్ణ సాయి ఎన్ క్లేవ్,నమీ స్వర్ణ పూరి కాలనీలలో రూ. 11 కోట్ల 59 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, వరద నీటి కాల్వ నిర్మాణం ,పార్క్ అభివృధి నిర్మాణం పనులకు , స్మశాన వాటిక అభివృద్ధి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులు మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీల వాసులకు నేటతో ఉపశమనం లభించింది అని గారు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని పిఏసి చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళా సోదరీమణులు , కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

త్రివేణి పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు



శేరిలింగంపల్లి నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)ఘనంగా దీపావళి వేడుకలు స్థానిక శేరిలింగంపల్లి మండలం లోనీ త్రివేణీ పాఠశాల లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని తరగతుల విద్యార్థులు రంగు రంగుల ముగ్గులతో దీపాలతో పాఠశాలను అలంకరించారు. ఈ పండుగ కథలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. త్రివేణీ పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ పండుగ ఔనత్యాన్ని తెలియజేస్తూ., అజ్ఞానమనే చీకటిని పారద్రోలి జ్ఞానం అనే వెలుగును నింపే దేవాలయం లాంటిది ఈ పాఠశాల అన్నారు. పటాకులు కాల్చేటప్పుడు వాతావరణ కాలుష్యం కాకుండా, అలాగే తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి , ఏ సి ఆర్ ఓ నరేష్ ప్రధానోపాధ్యాయురాలు అనిత రావు క్యాంపస్ ఇంచార్జీ శ్రీనివాస్ బోధన మరియు బోధనేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల నుంచి అక్రమ వసూళ్లు..!

రసీదులు ఇవ్వకుండానే డబ్బుల వసూలు..!

మున్సిపల్ సిబ్బంది తీరుపై వ్యాపారుల ఆగ్రహం..!



కాప్రా/నవంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : దీపావళి పండుగను పురస్కరించుకుని చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో పూలు, పండ్లు, దీపావళి సామగ్రి తదితర వస్తువులను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల నుంచి పారిశ్రామిక మున్సిపల్ సిబ్బంది అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పండుగల సమయంలో వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని కొందరు సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారుల నుంచి నిర్ణీత రుసుం వసూలు చేయాల్సి ఉండగా, ఎలాంటి సరైన రశీదులు ఇవ్వకుండానే డబ్బులు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పది మంది చిరు వ్యాపారులు వ్యాపారాలు నిర్వహిస్తుంటే కేవలం ముగ్గురు మాత్రమే అధికారికంగా ఫీజులు చెల్లిస్తున్నారని, మిగిలిన వారి నుంచి వసూలు చేస్తున్న మొత్తాలకు సరైన లెక్కలు, రశీదులు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయాన్ని సిబ్బందే చెబుతున్నట్లు వ్యాపారులు పేర్కొనడం గమనార్హం. గత దసరా పండుగ సమయంలోనూ చిరు వ్యాపారుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. పండుగల సమయంలో నాలుగు రోజులు వ్యాపారం చేసుకుని ఎంతో కొంత ఆదాయం సంపాదించుకుందామనే ఆశతో రోడ్ల పక్కన చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్న పేద వ్యాపారులపై ఈ విధమైన వసూళ్ల భారం మోపడం అన్యాయమని వారు వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వసూలు చేయాల్సిన రుసుంలకు సంబంధించి పారదర్శకత పాటించాల్సిన బాధ్యత మున్సిపల్ సిబ్బందిపై ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. రశీదులు ఇవ్వకుండా డబ్బులు వసూలు చేయడం, వసూళ్లలో వ్యత్యాసాలు ఉండటంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ ఉన్నతాధికారులు ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని చిరు వ్యాపారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పేద వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకమైన రుసుంల విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధన విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు వివరణ ఇచ్చారు.

డిఫెన్స్ మద్యం అక్రమ దందాలో భార్యాభర్తలు ఆల్వాల్‌లో గుట్టురట్టు



అల్వాల్ ,నవంబర్ 7: విజన్ ఆంధ్ర: నగరంలోని ఆల్వాల్‌లో డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. మాజీ సైనికుల కోటా మద్యం బాటిళ్లను అక్రమంగా విక్రయిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. డిఫెన్స్ క్యాంటీన్ల నుంచి తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈరోజు(శనివారం) ఆల్వాల్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ రెండు కేసుల్లో మొత్తం 163 డిఫెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ. 2.11 లక్షలు ఉంటుందని అంచనామొదటి కేసులో సరస్వతీనగర్ లోతుకుంటలో మన్యం నాగప్రసన్న, రామాంజనేయులు ఇంట్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాలపై సమాచారంతో ఈ దాడులు చేపట్టారు. ఇంట్లో నుంచి దాదాపు 96 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. భర్త రామాంజనేయులు డిఫెన్స్ క్యాంటీన్ నుంచి మద్యం తీసుకొస్తుండగా.. వాటిని భార్య నాగప్రసన్న విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. భార్య నాగప్రసన్నను అరెస్ట్ చేసి.. భార్యాభర్తలిద్దరిపైనా కేసు నమోదు చేశారు.రెండో కేసులో న్యూ బోయిన్‌పల్లి సౌజన్య కాలనీలో స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీమ్ దాడులు నిర్వహించింది. ముసిమి లెంక(39) అనే మహిళ ఇంట్లో తనిఖీలు చేపట్టగా... 67 డిఫెన్స్ మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. మద్యం అక్రమంగా విక్రయిస్తున్న మహిళను అరెస్ట్ చేశారు. రెండు కేసుల్లో నిందితులను ఆల్వాల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు అధికారులు అప్పగించారు. కేసు నమోదు చేసిన ఎక్సైజ్ అధికారులు.. డిఫెన్స్ కోటా మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొండపాకలో ఘనంగా శ్రీ ధన్వంతరి భగవాన్ జయంతి వేడుకలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 7: కొండపాక మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణుల ఆరాధ్య దైవంగా భావించే శ్రీ ధన్వంతరి భగవాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ధన్వంతరి భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తితో ప్రార్థనలు చేశారు. శ్రీ ధన్వంతరి భగవానుడు ఆయుర్వేద వైద్యానికి ఆదిదేవుడిగా, ఆరోగ్యం, ఆయురారోగ్య ప్రదాతగా హిందూ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగి ఉన్నారని సంఘ సభ్యులు తెలిపారు. సమస్త మానవాళి ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ధన్వంతరి భగవానుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణులందరూ తమ కుల ఆచార సంప్రదాయాలను, ఆధ్యాత్మిక విలువలను కాపాడుకుంటూ ఐకమత్యంతో ముందుకు సాగాలని, సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుంపలపల్లి చంద్రశేఖర్, దుంపలపల్లి కనకయ్య, దుంపలపల్లి చిన్న కనకయ్య, దుంపలపల్లి కరుణాకర్, దుంపలపల్లి భాను, దుంపలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో నాయీ బ్రాహ్మణ కుల బాంధవులు హాజరై వేడుకలనువిజయవంతం చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు దుంపలపల్లి కనకరాజు మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి కుల బాంధవుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కుల ఐక్యత, సంఘ అభివృద్ధి, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణే తమ సంఘ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.

డా. జెర్రీ స్పెషాలిటీ క్లినిక్ & డయాగ్నోస్టిక్స్ ను ప్రారంభించిన బండారి లక్ష్మారెడ్డి

కాప్రా/ నవంబర్ 7 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఈ.సీ.ఐ.ఎల్. క్రాస్ రోడ్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డా. జెర్రీ స్పెషాలిటీ క్లినిక్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఇలాంటి ప్రత్యేక వైద్య కేంద్రాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ జెర్రీ స్పెషాలిటీ క్లినిక్ అండ్ డయాగ్నోస్టిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ జెర్రీ, డాక్టర్. రామకృష్ణ, జనరల్ ఫిజీషియన్, పీడియాట్రీషియన్, డాక్టర్ సుప్రియ గైనకాలజిస్ట్, డాక్టర్ శ్రీలేఖ జనరల్ ఫిజీషియన్, చైల్డ్ అండ్ మదర్ కేర్, డాక్టర్ హారిక జనరల్ ఫిజీషియన్, డాక్టర్ ఆయేషా జనరల్ ఫిజీషియన్, డాక్టర్ డి ఎస్ రెడ్డి డెర్మటాలజిస్ట్ జెర్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం లో దండారి (గుస్సాడి) ఉత్సవాల్లో డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ తో కలిసి పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని సుంకిడ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఆదివాసీల సాంప్రదాయ దండారి (గుస్సాడి) ఉత్సవాల్లో డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ తో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాంప్రదాయ వాయిద్యాలతో ఆదివాసీలు ఘన స్వాగతం పలుకగా ఈ వేడుకల్లో గిరిజనులతో కలిసి దండారి వేడుకల్లో నృత్యం చేస్తూ నాయకులు ఉత్సాహంగా మమేకమయ్యారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు ఎంతో గొప్పవని, తరతరాలుగా వస్తున్న ఈ కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆసిఫ్, సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంచం లక్ష్మణ్, డీసీసీ ఉపాధ్యక్షులు మాధవ్ పటేల్, డీసీసీ కార్యదర్శి ఇమామ్, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, గుడిహత్నూర్ మాజీ మండల అధ్యక్షులు



అంకత్ రవి, సుంకిడి సర్పంచ్ రాథోడ్ గణపతి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు, సిరికొండ ఉప సర్పంచ్ తోకల రాజు, బోరిగాం మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ రెడ్డి, సోంపల్లి సర్పంచ్ లక్ష్మీకాంత్, సుంకిడి ఉప సర్పంచ్ భీంరావు, మార్కెట్ డైరెక్టర్ పురక జగన్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీలత, మాజీ అధ్యక్షులు షేక్ ఇమామ్, కిషన్ పటేల్, కస్సె రామారావు, ఎల్లయ్య, దేవిసెట్, గణపతి, రమేష్, తొడసం భూపతి, జాదవ్ రాదేశ్యం కోవా వసంత్, జైతు, గోవింద్, పూసం సత్యనారాయణ,శామెందర్,ముక్రం,తదితర గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చర్లపల్లి ఓపెన్ జైలు సూపరింటెండెంట్ గా అశోక్ కుమార్



కాప్రా/నవంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)చర్లపల్లి వ్యవసాయ క్షేత్రం ఓపెన్ జైలు పర్యవేక్షణ అధికారిగా అశోక్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఓపెన్ జైలు సూపరిండెంట్ గా పనిచేస్తున్న భరత్ రెడ్డి హెడ్ ఆఫీస్ కు బదిలీపై వెళ్లారు ఆయన స్థానంలో నిజామాబాద్ సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న అశోక్ కుమార్ ఓపెన్ జైల్ కు బదిలీపై వచ్చారు. శనివారం అశోక్ కుమార్ ఓపెన్ జైల్లో బాధ్యతలు స్వీకరించారు. అశోక్ కుమార్ గతంలో ఓపెన్ జైల్లో జైలర్ గా పని చేసిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ జైళ్ల శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది, ఖైదీల సహకారంతో జైలు అభివృద్ధికి ఖైదీల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో రూ 32 లక్షల విలువ చేసే వెంటిలేటర్ల చోరీ కేసు ఛేదన

టెక్నీషియన్ల ముసుగులో వచ్చి వెంటిలేటర్ల చోరీ
అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ నాలుగు వెంటిలేటర్లు స్వాధీనం
ముగ్గురిపై కేసు నమోదు ఇద్దరి అరెస్ట్,
రూ.32 లక్షల విలువైన వెంటిలేటర్లతో పాటు ఇతర వైద్య పరికరాలు లికవలి
చోరీ చేసిన వైద్య పరికరాలను కొనుగోలు చేసిన హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి అరెస్ట్
మహారాష్ట్ర, నిజామాబాద్ ప్రాంతాల్లోనూ గతంలో చోరీలకు పాల్పడిన నిందితులు
సీసీటీవీ కెమెరాల వల్ల కేసు చేదన.లిజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్


ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 7)విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో రోగులకు అత్యవసర చికిత్స అందించే వెంటిలేటర్లను చోరీ చేసిన అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి, చోరీకి గురైన వెంటిలేటర్లతో పాటు ఇతర వైద్య పరికరాలను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ



సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారువివరాల్లోకి వెళితేగత నెల 30వ తేదీన మహారాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన సజ్జన్ బాసన్ మోతే, అభిజిత్ అనే ఇద్దరు వ్యక్తులు టెక్నీషియన్లుగా ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోకి ప్రవేశించారు. రోగులకు చికిత్స అందిస్తున్న సమయంలో వారి ప్రాణ హాని కలిగించే విధానంగా ఆసుపత్రిలోని రెండో అంతస్తులో ఉన్న ఆర్ ఐ సి యు, సారి వార్డులలో రోగులకు అత్యవసర చికిత్స అందించే నాలుగు పనిచేసే మైండ్ రే బ్రాండ్ కు చెందిన వెంటిలేటర్లను చోరీ చేసి మహారాష్ట్రకు తరలించారు.అనంతరం చోరీ చేసిన వైద్య పరికరాలను విక్రయించేందుకు హైదరాబాద్‌కు చెందిన మెడికల్ ఎక్విప్మెంట్ సేల్స్ అండ్ సర్వీస్ వ్యాపారి కొండా రెడ్డిని సంప్రదించారు. దొంగిలించిన వస్తువులని తెలిసి కూడా కొనుగోలు చేసేందుకు అంగీకరించిన కొండల్ రెడ్డి, వాటిని కొనుగోలు చేయడానికి చంద్రపూర్‌కు వచ్చాడు. వైద్య పరికరాలను కారులో పెట్టుకుని హైదరాబాద్‌కు వెళ్తుండగా, ఆదిలాబాద్ ఆర్టీవో కార్యాలయం సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీసులను గమనించిన నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితులు..1) సజ్జన్ బసంత్ మోతే,2) అభిజిత్,ఇద్దరి చంద్రపూర్,3,మేదం కొండా రెడ్డి హైదరాబాద్ గతంలో మహారాష్ట్రలోని చంద్రపూర్ వద్ద గల నాగ్పీడ్, వని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ వైద్య పరికరాలను చోరీ చేసినట్లు వెల్లడించారు. వీరు దొంగిలించిన వైద్య పరికరాలను హైదరాబాద్‌కు చెందిన కొండా రెడ్డికి విక్రయించినట్లు విచారణలో తేలింది. పోలీసులు నిందితుల వద్ద నుండి రిమ్స్ ఆసుపత్రిలో చోరీ చేసిన నాలుగు వెంటిలేటర్లు, నిజామాబాద్ ఆసుపత్రిలో చోరీ చేసిన ఒక వెంటిలేటర్, ఒక చీమా మిషన్, మహారాష్ట్ర వని ఆసుపత్రిలో చోరీ చేసిన ఫీటల్ మానిటర్, చంద్రపూర్ నాగభీడ్ ఆసుపత్రిలో చోరీ చేసిన డయాథెరపీ మిషన్‌తో పాటు నగదు, రూ 1 లక్ష నగదు, సెల్ ఫోన్లు, ఒక బైకు, కారు స్వాధీనం చేసుకున్నారు. రోగుల ప్రాణాలకు అవసరమైన వైద్య పరికరాలను చోరీ చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్య. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. వైద్య పరికరాల కొనుగోలు, విక్రయాల విషయంలో అనుమానాస్పద లావాదేవీలు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలి. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.సిసి టివి కెమెరాలు ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. సీసీటీవీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. సీసీటీవీ కెమెరాలు ఉన్న ప్రదేశాలలో దొంగలు దొంగతనాలు చేయడానికి వెనుకడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై అఖిల్, ఆర్ఎస్ఐ గోపికృష్ణ, సిబ్బంది హెచ్ సి రమణ, క్రాంతి, త్రిశూల్, అఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆదిలాబాద్ పార్లమెంటరీ ఎస్సీ విభాగం ఇన్‌చార్జిగా నియమితులైన దుర్గం శేఖర్‌ను సన్మానించిన డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం శేఖర్ ను నూతనంగా ఆదిలాబాద్ పార్లమెంటరీ ఎస్సీ విభాగం ఇన్‌చార్జిగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన దుర్గం శేఖర్ ను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ విజయాలలో దళిత, బడుగు, బలహీన వర్గాల పాత్ర ఎంతో కీలకమని, సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ దళితులకు సముచిత గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తూ రాజకీయంగా, సామాజికంగా వారి అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు.దుర్గం శేఖర్ కు పార్లమెంటరీ ఎస్సీ విభాగం ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని, ఆయనకు ఉన్న రాజకీయ అనుభవం, పార్టీ పట్ల నిబద్ధత, ప్రజలతో ఉన్న అనుబంధం పార్టీ బలోపేతానికి ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ తదితర



స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎస్సీ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన దుర్గం శేఖర్ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి ఆదిలాబాద్ పార్లమెంటరీ ఎస్సీ విభాగం ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, టీపీసీసీ నాయకత్వానికి, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారికి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎస్సీ వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేస్తానని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ గ్రామస్థాయి నుంచి పార్లమెంటరీ స్థాయి వరకు ఎస్సీ విభాగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.దుర్గం శేఖర్‌కు నూతన బాధ్యతలు దక్కడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఫ్రంట్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ డేరా కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్, జాదవ్ రాదేశాం, ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి దేవిదాస్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్, సోనియా మంథని, అదవాలి రేఖ, గంగన్న గారు, పొట్ట అశోక్, పట్టణ కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షులు చంద్రాల రాహుల్ ,ఎస్ జిల్లా ఎస్సీ విభాగం నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఐటీ టవర్ నుంచి బట్టి సావర్గావ్ గ్రామం వరకు రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు మంజూరు చేయించాలని డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్‌ను కోరిన గ్రామస్తులు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఐటీ టవర్ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఐటీ టవర్‌కు అనుసంధానంగా బట్టి సావర్గావ్ గ్రామం నుంచి దుబ్బగూడ మోడల్ కాలనీ మీదుగా వెళ్లే మట్టి రహదారిని బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరుతూ బట్టి సావర్గావ్ గ్రామస్తులు ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, బట్టి సావర్గావ్ గ్రామం నుంచి దుబ్బగూడ మోడల్ కాలనీ మీదుగా ఐటీ టవర్‌కు వెళ్లే రహదారి ప్రస్తుతం మట్టి రహదారిగా ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారి బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వివరించారు.ఐటీ టవర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ మార్గంలో రాకపోకలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, సుమారు రెండు కిలోమీటర్ల మేర ఉన్న ఈ రహదారిని బీటీ రోడ్డుగా నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించాలని కోరుతూ నరేష్ జాదవ్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ స్పందిస్తూ, గ్రామస్తులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, బీటీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బట్టి సావర్గావ్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు నల్ల గణపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, తడిసిన వెంకట్ రెడ్డి, లోగిటి శ్రీనివాస్, కోరటి ప్రభాకర్, అన్నం సెంటన్న, దొంతుల వెంకటేష్, దర్శనాల ప్రవీణ్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడదూరం అక్షరాల కోసం ఆరాటం!

– చిన్నారుల చదువుకు అమృత్ అండ.. కస్తాల ఫౌండేషన్ చేయూత

ఆదిలాబాద్, బ్యూరో నవంబర్ 7(విజన్ ఆంధ్ర):ఓవైపు అభివృద్ధి పరుగులు పెడుతున్న కాలం.. మరోవైపు ఆ గూడెంలో నేటికీ కనీస సౌకర్యాల ఆనవాళ్లే లేవు! బడికి వెళ్లాలంటే పది కిలోమీటర్లకు పైగా కాలినడక.. వర్షం వస్తే బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే దుస్థితి. కనీస రహదారి లేదు.. విద్యార్థులకు అవసరమైన వసతుల్లేవు.. కుటుంబాల్లో పేదరికం తాండవిస్తోంది. అయినా ఆ చిన్నారుల కళ్లలో చదువుకోవాలన్న ఆశ చావలేదు. వారి ఆశలకు అక్షరబాట వేస్తూ ఓ యువకుడు స్వచ్ఛందంగా పాఠాలు బోధిస్తుండగా.. మరోవైపు కస్తాల అరుణ్‌కుమార్ సేవా సంకల్పంతో వారికి చేయూతనందించారు. అభివృద్ధి వెలుగులు ఇంకా చేరని ఆదిలాబాద్ జిల్లా సాత్నాల మండల పరిధిలోని అడ్డగుట్ట సోనేరావు గూడెంలో విద్య కోసం సాగుతున్న ఈ పోరాటం ప్రత్యేకంగా నిలుస్తోంది.

చదువుకు కష్టాల బాట ఈ కొలాం గిరిజన గూడెంలో విద్యార్థుల చదువు ఎన్నో సవాళ్ల మధ్య సాగుతోంది. సరైన రహదారి, రవాణా సదుపాయాలు లేక బడికి చేరుకోవాలంటే పది కిలోమీటర్లకు పైగా నడవాల్సిన పరిస్థితి. వర్షాకాలంలో గుట్ట దారులు మరింత ప్రమాదకరంగా మారి రాకపోకలు



స్తంభించిపోతున్నాయి. మరోవైపు కుటుంబాలకు స్థిరమైన ఉపాధి లేకపోవడంతో తల్లిదండ్రులు కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల మధ్య పిల్లల చదువుకు అవసరమైన సామగ్రి సమకూర్చుకోవడం కూడా భారంగా మారుతోంది. ప్రతిభ, ఆసక్తి ఉన్నా సరైన ప్రోత్సాహం, వసతులు లేక చిన్నారుల విద్యకు ఆటంకాలు ఎదురవుతున్నాయి.

అమృత్.. అక్షరాల బాటసారి

ఇలాంటి పరిస్థితుల్లో అదే గ్రామానికి చెందిన అమృత్ అనే యువకుడు చిన్నారుల చదువుకు అండగా నిలుస్తున్నారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రతిరోజూ స్వచ్ఛందంగా పిల్లలకు పాఠాలు బోధిస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. చదువుపై ఆసక్తి పెంచుతూ చిన్నారులకు మార్గదర్శకంగా నిలుస్తున్నారు. మారుమూల గూడెంలో విద్యా వెలుగులు

రైతుమేళాలోపంట నష్టపరిహారంపైప్రకటనచేయాలి

నారాయణపేట, నవంబర్ 7(విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్రంలో రైతులు కరువు వల్ల పంటలు తీవ్రంగా నష్టపోయారని కొడంగల్ లో జరుగుతున్న రైతు మేళ సమావేశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టపరిహారంపై ప్రకటన చేయాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా కోరారు. శనివారం ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ లో ఎండిన వారిపంటనుపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభూగర్భ జలాలు తగ్గడం వలన బోరు బావుల కింద ఎండిపోయిన వరి పొలాలు పరిశీలించి ఎకరాకు నష్టపరిహారం 25 వేల వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని అన్నారు. రైతుల బ్యాంక్ అప్పులు రీ షెడ్యూల్డ్ చేసు మళ్ళీ పంట రుణాలు ఇవ్వాలన్నారు. యాసంగిలో కరువు వలన పంటలు వేయరు అనే సాకుతో రైతు భరోసా అలస్యం చేయకుండా సమయానికిరైతుల ఖాతాలలో జమ చేసి అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అమ్మవారి కానుకల చీరలకు బహిరంగ వేలం..!

నవంబర్ 16, 23, 30 తేదీల్లో వేలం నిర్వహణ..!

కాప్రా/ నవంబర్ 07(విజన్ ఆంధ్ర ప్రతినిధి) :డాక్టర్.ఏ.ఎస్. రావునగర్ డివిజన్ కమలానగర్ టీజీఐసీ కాలనీలోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు శ్రీ లలితాంబిక అమ్మవారికి కానుకగా సమర్పించిన చీరలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి సిహెచ్. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారికి అలంకరించిన అనంతరం తీసిన చీరలను నవంబర్ 16, 23, 30 తేదీల్లో సోమవారాల్లో ఉదయం 10.30 గంటలకు దేవస్థాన ప్రాంగణంలో బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల భక్తులు, ప్రజలు నిర్ణీత సమయానికి హాజరై వేలంపాటలో పాల్గొనాలని కోరారు. వేలం నిబంధనలను వేలం సమయంలో చదివి వినిపించనున్నట్లు కార్యనిర్వహణాధికారి తెలిపారు.

ఆదివాసీ కోలం సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందించాలి

దంతన్‌పల్లిలో ఆదివాసీ మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యం చేసిన జిల్లా కలెక్టర్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 :(విజన్ ఆంధ్ర) కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం దంతన్ పల్లి గ్రామంలో దండారి గుస్సాడి కార్యక్రమం లో జిల్లా పాలనా అధికారి కె హరిత పాల్గొని దండారి నిర్వాహకులకు ప్రభుత్వం తరుపున 15000వేయిల చెక్ ను అందచేశారు, ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు, కార్యక్రమం లో పాల్గొన్న గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ మాట్లాడుతూ . ఆదివాసీ కోలం గిరిజనుల ప్రత్యేకమైన ఆచార వ్యవహారాలు, సంప్రదాయ నృత్యాలు, జీవన విధానం మన సంస్కృతికి ప్రతీకలని పేర్కొన్నారుజనజాతి గౌరవ దివస్ వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి దంతన్‌పల్లి గ్రామంలో ఆదివాసీ కోలం గిరిజనుల మధ్య ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఆదివాసీ మహిళలతో కలిసి వారి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. కోలం గిరిజనుల సంప్రదాయ నృత్యాలు, కళారూపాలను ఆసక్తిగా తిలకించారుబిఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రత్యేకమైన గుర్తింపును కలిగి ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా కోలం గిరిజనుల సంస్కృతి, సంప్రదాయ నృత్యాలు ఎంతో విశిష్టమైనవని అన్నారు. ఆధునిక కాలంలోనూ తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను, కళారూపాలను కాపాడుకుంటూ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని నేటి యువతకు, భావితరాలకు తెలియజేయాలని, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారుబికార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైతం కృష్ణారావు, మాడావి గోపాల్, జగ్గెరావు, ఎస్సీఆర్‌పీలు కుమ్మెత అనంత్, రాథోడ్ రవీందర్, కనక కైలాష్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్మెత విశ్వనాథ్, నాయకులు ఆత్రం లక్ష్మణ్, ఆత్రం గంగారాం, భీంరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి07 నవంబర్ (విజన్ ఆంధ్ర)మంత్రి క్యాంపు కార్యాలయంలో గౌరవనీయ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారికి "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి"లి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికనుఆవిష్కరించారు.రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు స్వంత ఇంటి కలను నిజం చేయడానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొప్ప పథకం ఇందిరమ్మ ఇళ్లు అని జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే ముందువరుసలో ఉందని తెలిపారు. నిర్మాణం పూర్తిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో దీపావళి పండుగ చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని ఈ మహోన్నతకార్యక్రమం"మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టే చర్యలు, లబ్ధిదారులకు అందించనున్న సదుపాయాలు తదితర అంశాలను అధికారులకు దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి భగవంత్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించిన మాజీ ఎంపిపి అరిగెల మల్లికార్జున్ యాదవ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7:(విజన్ ఆంధ్ర)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ మరియు సీనియర్ పురుషుల జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి ఎంపికైన జిల్లా కబడ్డీ క్రీడాకారులు ఈ నెల 12 నుండి 14వ తేదీ వరకు వికారాబాద్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆత్రం ధర్మారావు తెలిపారు.జిల్లాలోని గ్రామీణ, గిరిజన ప్రాంతాల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కబడ్డీ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ క్రీడా అధికారి మడావి శేకు, పీడీలు మహేష్, దత్తు, విద్యాసాగర్, శ్రవణ్, కోచ్‌లు చంద్రశేఖర్, చిత్రు, సోమేష్ తదితరులు పాల్గొన్నారూ.

"మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి"

వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 7దశాబ్ద కాలంగా సొంతింటి కోసం ఎదురు చేస్తున్న పొన్నం కోమల – సమ్మయ్య ముదిరాజ్ లకు ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఘనంగా మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు యజమాని పొన్నం కోమల – సమ్మయ్య ముదిరాజ్ బట్టలు పెట్టి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సందర్భంగా లబ్ధిదారు ఇంట్లో క్రాకర్స్ కాల్చి ,బాణసంచా పేల్చి ఘనంగా దీపావళి జరుపుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ కౌన్సిలర్ లు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ఇతర ముఖ్య నేతలు , అధికారులు



మంత్రి పొన్నం ప్రభాకర్‌దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కలను ప్రజా పాన ప్రభుత్వంలో సాకారం చేస్తున్నాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపింది ఈ దీపావళి పండుగను మా ఇందిరమ్మ ఇళ్లలో జరుపుకుంటున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో పూర్తయిన 2,500కు పైగా ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు హుస్నాబాద్ పట్టణంలో కోమల సమ్మయ్య ఇందిరమ్మ ఇంట్లో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నాం ప్రజా పాలన ప్రభుత్వంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి మొదటి దశలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి.. 2500 పైగా ఇళ్లు పూర్తయ్యాయి.. 500 గుడిసెల స్థానంలో ఇళ్లు, మధ్యలో నిలిచిపోయిన మరో 500 ఇళ్లకు, రెండో దశలో 1,000 ఇళ్లకు మంజూరు అయ్యాయి ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాంరెండో దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను వారం, పదిరోజుల్లోలబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియ పూర్తి చేస్తాంరూఫ్ లెవల్‌లో ఉన్న లబ్ధిదారులు కూడా త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలిహుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలు, మున్సిపాలిటీలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు జరుపుకోవాలని పిలుపు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ తమ సొంతింట్లో దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలిపదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడం లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో సంతోషకరమైన విషయం ఈరోజు ఈ దీపావళి నా అక్క చెల్లెలకు ప్రజా పాలన ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇంట్లో జరుపుకోవడం సంతోషంగా ఉందికోమల – సమ్మయ్య ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుచాలా సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురు చూస్తున్నాం..కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు..ఈ దీపావళి ఇందిరమ్మ ఇంట్లో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ధన్యవాదాలు

ఆదిలాబాద్ జిల్లా లో భారీగా దేశీదారు పట్టివేత – మహారాష్ట్ర నుండి అక్రమ రవాణా

పెండల్వాడ శివారులో ఎక్సైజ్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సంయుక్త దాడులు 66.24 లీటర్ల దేశీ మద్యం స్వాధీనం 5 మందిపై కేసులు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)మహారాష్ట్ర నుండి అక్రమంగా దేశీదారు మద్యం రవాణా చేస్తున్న ముఠాను ఆదిలాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. పెండల్వాడ గ్రామ శివారు ప్రాంతంలో శనివారం సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో భారీగా దేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ ఆదిలాబాద్ మరియు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఆదిలాబాద్ వారు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. మహారాష్ట్రలోని పిప్పల్ కోటి గ్రామం నుండి పెండల్వాడ గ్రామానికి నడక మార్గాన నెత్తిమీద దేశీదారు పెట్టెలు పెట్టుకొని తీసుకొస్తున్న బావునే శ్రీనివాస్, లాంగ్డే మారుతి, లాంగ్డే సునీల్, తప్రే రాజు, బావునే సుభాష్ లు అధికారులను చూసి వారి నెత్తిమీద ఉన్న దేశీదారు మద్యం పెట్టెలు వదిలి పారిపోయారు.అధికారులు వాటిని లెక్కించగా మొత్తం 66.24 లీటర్ల దేశీ మద్యం లభించింది. అందులో 90 మీ.లీ పరిమాణం గల 36 లీటర్ల (400) దేశీదారు మద్యం బాటిళ్ళు, 180 మీ.లీ పరిమాణం గల 30.24 లీటర్ల (168) దేశీదారు మద్యం బాటిళ్ళు ఉన్నాయి. ఆదిలాబాద్ ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడులలో ఆదిలాబాద్ ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఆదిలాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ మరియు సిబ్బంది మధు, వెంకటేష్, హరీష్, బీరయ్య పాల్గొన్నారు.ఎవరైనా దేశీదారు మద్యం రవాణా మరియు విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల శ్రీనివాస్ హెచ్చరించారు.

జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ కె హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 07:(విజన్ ఆంధ్ర) జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగను పురస్కరించుకొని.దీపావళి పండుగ జిల్లా కలెక్టర్ కె హరిత శుభాకాంక్షలు తెలిపారు, ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు.ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను ప్రజలం దరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో సంతోషం, ఆనందం వెల్లివిరియాలని కోరారు ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని, కాలుష్యాన్ని తగ్గించే విధంగా పండుగను జరుపుకోవాలని, బాణసంచా కాల్చే సమయంలో చిన్న పిల్లలు మహిళలు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు.

సిద్దిపేట డిపో మేనేజర్ డిపో కార్మిక నాయకుల పట్ల తన వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తున్నాము

`TGSRTC ఎంప్లాయీస్ యూనియన్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7:(విజన్ ఆంధ్ర) సిద్దిపేట డిపో కార్మిక సమస్యల పరిష్కారం కోసం సిద్దిపేట డిపో మేనేజర్ చాంబర్ కి వెళ్లిన డిపో కార్మిక నాయకులను కింద కూర్చోబెట్టి, మీరు థర్డ్ క్లాస్ ఉద్యోగులు అని దూషిస్తూ అవమానపరచడాన్ని ఎ+నా=రాజ జుఏీఖాఖీజుజురా ఖచీ×రాచీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. మొన్న అనగా 05/11/2026 దుబ్బాక డిపో కార్మిక నాయకుల పట్ల కూడా కనీస గౌరవం ఇవ్వకుండా ఇదే వ్యవహార శైలితో ఈ ణవీ ప్రవర్తించడం జరిగింది. గతంలో ఇతను ణవీ గా పనిచేసిన గద్వాల డిపో, ఉప్పల్ డిపోలలో కూడా కార్మికుల పట్ల అసభ్య పదజాలాన్ని వాడుతూ, కార్మికులను డి గ్రేడ్ చేసే విధంగా తిడుతూ, అక్రమ పనిష్మెంట్లు విపరీతంగా ఇచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇతనిపై పైఅధికారులకు చాలా ఫిర్యాదులు ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో తన ఇష్టారాజ్యంగా కార్మికుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారు.కావున వాస్తవాలను పరిశీలించి ప్రభుత్వం, యాజమాన్యాలు సిద్దిపేట డిపో మేనేజర్ పై తగిన చర్య తీసుకుని కార్మికులలో నెలకొన్న అభద్రతా భావాన్ని, అశాంతిని , అసంతృప్తిని తొలగించి ప్రశాంత వాతావరణాన్ని కల్పించాల్సిందిగా కోరుతున్నాం

పేదల వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి కొండంత అండ!

చెంగిచర్లలో రూ.51,500 చెక్కు అందజేత



బోడుప్పల్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర):పేద ప్రజల సంక్షేమం,ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొత్త సుశాంత్ గౌడ్ పేర్కొన్నారు.ఈ మేరకు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచర్ల డివిజన్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.51,500 విలువైన చెక్కును గీగ్గేలా ప్రవీణ్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త ప్రభాకర్ గౌడ్‌తో కలిసి కొత్త సుశాంత్ గౌడ్ ఈ చెక్కును లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వైద్య చికిత్సలు, అనుకోని అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ నాయక్,కట్ట జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు తొలగింపునకు గురైన వారికి మరో అవకాశం

ఎన్యుమరేషన్ ఫారం సమర్పించి ఓటు హక్కును పునరుద్ధరించుకోవాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగింపునకు గురైన వారికి తమ ఓటు హక్కును తిరిగి పొందేందుకు మరో అవకాశం కల్పిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏఎస్‌డీ జాబితాలో పేర్లు ఉన్నవారు మరోసారి ఎన్యుమరేషన్ ఫారం నింపి సమర్పించడం ద్వారా ఓటరు జాబితాలో తమ పేరును పునరుద్ధరించుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్ మాట్లాడుతూ, ఏఎస్‌డీ జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం, గ్రామపంచాయతీ నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు, ఓటర్లందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఏఎస్‌డీ జాబితాలో పేర్లు ఉండి, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారు నిబంధనల ప్రకారం ఫారం-సి ద్వారా మరోసారి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియపై నియోజకవర్గ, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పూర్తి వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు చేపట్టి, ఈ నెల 21లోగా సంబంధిత ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఓటరు జాబితాలో పేరు తొలగింపునకు గురైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు రెవెన్యూ కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, ఎన్నికల పర్యవేక్షణ అధికారి నలందప్రియ, నాయబ్ తహసీల్దార్ మధుసూదన్, వివిధ మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



పించన్ల వెరిఫికేషన్ పారదర్శకంగా,క్షేత్రస్థాయిలో సమగ్రంగా నిర్వహించాలి

ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ధరూర్ మండలంలో పర్యటించిన -- జిల్లా అదనపు కలెక్టర్ బి.నర్సింగ రావు

ధరూర్ నవంబర్ 7 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పించన్లు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి.నర్సింగ రావు అధికారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ ధరూర్ మండల పరిధిలోని నీలహళ్లి, నాగర్ దొడ్డి,నెట్టెంపాడు, ధ్యాగదొడ్డి, మాన్ దొడ్డి,చిన్నిపాడు గ్రామాల్లో పర్యటించి జిల్లా స్థాయి పించన్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పించన్లకు సంబంధించిన వివరాలు, లబ్ధిదారుల అర్హతలు,క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి లబ్ధిదారుని వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని, పరిశీలనలో గుర్తించిన అంశాలను నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం గ్రామాల్లో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను నిర్ణీత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ ఎల్‌నినో ప్రభావం,దాని కారణంగా వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకునే మార్పులు, వ్యవసాయ రంగంపై పడే ప్రభావాల గురించి వివరించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల సాగు, నీటి వినియోగం, ఇతర వ్యవసాయ కార్యకలాపాల్లో తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. వాతావరణ మార్పుల వల్ల పంటలకు నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సలహాలు, సూచనలను పాటించాలని తెలిపారు. అనంతరం గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి, కూలీల హాజరు, పని ప్రదేశాల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, పనుల నాణ్యతను సమీక్షించారు. ఉపాధి హామీ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో చేపట్టాలని, కూలీలకు సకాలంలో పని కల్పించి అవసరమైన సౌకర్యాలు అందించాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ప్రజలకు ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. నవంబర్ 7: (విజన్ ఆంధ్ర)శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, తాజా మాజీ కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు ,నాయకులకు,కార్యకర్తలకు,,పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు, శ్రేయబిలాషులకు, దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసిన గౌరవ ప్రేయసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, తాజా మాజీ కార్పొరేటర్లకు,ప్రజాప్రతి నిధులకు,నాయకులకు,కార్యకర్తలకు,,పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు, శ్రేయబిలాషులకు దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తూ చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు అని అదేవిదంగా భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి అని. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది అని . దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశి. అందుకే నరక చతుర్దశి పండుగను జరుపుకుంటారు.అనిదీపావళి పండుగ సందర్భంగా ప్రజలు,పిల్లలు టపాకాయలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రమాదాలు జరిగే అవకాశం వుంది అని కావున కనీస జాగ్రత్తలు పాటించాలని, దీపావళి పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకోవాలని, ప్రజలు ఎటువంటి ఇబ్బంది లేకుండా పండుగ ను ప్రశాంత వాతావరణంలో పండుగ ను జరుపుకోవాలని, కుటుంబం సభ్యుల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతంగా దీపావళి పండుగను జరుపుకోవాలని తెలిపారు

2728 నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" వేడుకలు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర)నవంబర్ 7సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలహుస్నాబాద్ పట్టణంలో 545 ఇళ్లు మంజూరు కాగా కేవలం 94 మాత్రమే పూర్తి కావడంపై మున్సిపల్ కమిషనర్‌పై మంత్రి అసంతృప్తిఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల ఇళ్లను రద్దు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలిరెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ 10 రోజుల్లో పూర్తి చేసి ప్రొసీడింగ్స్ ఇవ్వాలిరాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల అభివృద్ధే నా లక్ష్యం.నియోజకవర్గంలో వృద్ధులు, దివ్యాంగులకు అలింకో ద్వారా ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలిహుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభనియోజకవర్గ అభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ప్రజావాణిలో ప్రజల నుంచి అందుతున్న వినతులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, నియోజకవర్గంలోని ఏడు మండలాల ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ప్రజావాణిలో ప్రజల నుంచి అందుతున్న సమస్యలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా భూ సమస్యలు, విద్యుత్, విద్యుత్ స్తంభాలు, ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన వినతులు ఎక్కువగా వస్తున్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినతిపత్రాలు సమర్పించడానికి వచ్చే సామాన్య ప్రజల పట్ల అధికారులు దయతో, గౌరవంగా వ్యవహరించాలని, ప్రతి వినతిపత్రం తప్పనిసరిగా రికార్డులో ఉండాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఏదో ఒక మండలంలో తాను స్వయంగా పాల్గొంటానని తెలిపారు.గ్రామాల్లో భర్తను కోల్పోయిన మహిళలకు వితంతు పెన్షన్ 15 రోజుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.గత పదేళ్లలో గత ప్రభుత్వం పేదలకు ఎన్ని ఇళ్లు నిర్మించి ఇచ్చిందో ప్రజలు గమనించాలని, ప్రజాపాలన ప్రభుత్వంలో కేవలం రెండేళ్లలో హుస్నాబాద్ నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు.మొదటి విడతలో హుస్నాబాద్ పట్టణానికి 545 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు కేవలం 94 ఇళ్లు (17 శాతం) మాత్రమే పూర్తికావడంపై మున్సిపల్ కమిషనర్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి వార్డులో నిర్మాణాల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు.రెండేళ్లుగా ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని 94 ఇళ్లను రద్దు



చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.నియోజకవర్గంలోని మండలాల వారీగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి వివరాలు:– హుస్నాబాద్ పట్టణం: 545 ఇళ్లు మంజూరు కాగా 94 పూర్తయ్యాయి– హుస్నాబాద్ రూరల్: 240 ఇళ్లు మంజూరు కాగా 89 పూర్తయ్యాయి. నిర్మాణాలు ప్రారంభం కాని 9 ఇళ్లను రద్దు చేయాలని ఆదేశించారు.– అక్కన్నపేట: 204 ఇళ్ల నిర్మాణాలు మంజూరు కాగా 39 శాతం పూర్తయ్యాయి. నిర్మాణాలు ప్రారంభం కాని 38 ఇళ్లను రద్దు చేసేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.–చిగురుమామిడి:343 ఇళ్లు మంజూరు కాగా 184 ఇళ్లు (53 శాతం) పూర్తయ్యాయి. నిర్మాణాలు ప్రారంభం కాని 25 ఇళ్లను రద్దు చేయాలని ఆదేశించారు– సైదాపూర్:480 ఇళ్లు మంజూరు కాగా 133 ఇళ్లు పూర్తయ్యాయి. నిర్మాణాలు ప్రారంభం కాని 89 ఇళ్ల రద్దుకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు– భీమదేవరపల్లి:423 ఇళ్లు మంజూరు కాగా 255 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. నిర్మాణాలు ప్రారంభం కాని 9 ఇళ్ల రద్దుకు ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశించారు.ఎల్కతుర్తి:మంజూరైన ఇళ్లలో 38 శాతం పూర్తయ్యాయని, నిర్మాణాలు ప్రారంభం కాని 18 ఇళ్ల రద్దుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారునియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవోలు గ్రామ సర్పంచులతో సమావేశాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలని సూచించారు. బేస్‌మెంట్ స్థాయి వరకు నిర్మాణాలు చేసి పనులు నిలిపివేసిన లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,427 ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయని, మరో 1,346 ఇళ్లు రూఫ్ లెవల్‌లో ఉన్నాయని తెలిపారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గానికి మండలాల వారీగా ఇళ్ల మంజూరు వివరాలను మంత్రి వెల్లడించారు– హుస్నాబాద్ పట్టణం 96– హుస్నాబాద్ రూరల్ – అక్కన్నపేట 16– కోహెడ ▪ 192చిగురుమామిడి 173సైదాపూర్ 159భీమదేవరపల్లి 18– ఎల్కతుర్తి 158ఇవే కాకుండా గుడిసెల్లో నివసిస్తున్న వారికి, గతంలో నిర్మాణాలు ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న వారికి కూడా ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు.నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తి చేసి పది రోజుల్లో ప్రొసీడింగ్స్ అందించాలని అధికారులను ఆదేశించారు.గత పదేళ్లలో పేదలకు ఇళ్లు మంజూరు చేయకపోవడం వల్లే ప్రస్తుతం భారీగా డిమాండ్ ఏర్పడిందని, రెండో విడతలో వేలాది కుటుంబాలు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. నిజమైన అర్హులు, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇచ్చి ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.మొదటి విడతలో ఒక కుటుంబానికి ఇల్లు మంజూరైతే రెండో విడతలో అదే కుటుంబానికి మరో ఇల్లు మంజూరు కాదని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం ఉన్న కుటుంబాలకు, మూడు ఎకరాలకు పైగా భూమి ఉన్న వారికి రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు వర్తించవని పేర్కొన్నారు.మొదటి విడతలో బూత్‌కు ఎనిమిది ఇళ్ల చొప్పున మంజూరు చేయగా, రెండో విడతలో 200 ఓట్లకు ఒక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు.తనకు పార్టీలతో సంబంధం లేకుండా రాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' ఘనంగా నిర్వహించాలిలిదీపావళి పండుగ సందర్భంగా నియోజకవర్గంలో 2,728 ఇందిరమ్మ ఇళ్లలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ వేడుకల్లో పాల్గొనాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో వృద్ధులు, దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు అందించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అలింకో ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఇప్పటికే గ్రామాల్లో ప్రచారం కల్పించినప్పటికీ, డప్పు చాటింపు ద్వారా మరింత విస్తృతంగా ప్రజలకు సమాచారంఅందించాలని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపకరణాలు అందేలా చూడాలని తెలిపారు.కార్యక్రమం నిర్వహించే తేదీలు:– నవంబర్ 16 సైదాపూర– నవంబర్ 17 ఎల్కతుర్తి– నవంబర్ 18 అక్కన్నపే– నవంబర్ 19 భీమదేవరపల్ల– నవంబర్ 20 కోహెడనవంబర్ 25, 26 హుస్నాబాద్ పట్టణంకార్యక్రమం నిర్వహించే ప్రాంతాలు వృద్ధులు, దివ్యాంగులకు సులభంగా అందుబాటులో ఉండేలా ఎంపిక చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ అవసరాల కోసం స్థల సేకరణకు దరఖాస్తు చేసుకున్న వారికి స్థల కేటాయింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.జలసిరి, ఆయిల్‌పామ్ కార్యక్రమాల అమలు తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.'పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజాపాలన' కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతిపత్రాల్లోని సమస్యలను కూడా ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజలకు మెరుగైన పాలన అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం, నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెంపొందించాలి
కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం
జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

గద్వాల నవంబర్ 7(విజన్ ఆంధ్ర బ్యూరో)ఆయా కేసులలో బాధితులకు అండగా ఉంటూ పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం, విశ్వాసం పెంపొందించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు సూచించారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు.కేసుల్లో నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించాలని, న్యాయస్థానంలో కేసులను సమర్థవంతంగా వాదించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.కోర్టు సమన్లను సకాలంలో అందజేసి,వాటి వివరాలను సిసిటిఎన్ఎస్.లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. మూడు సంవత్సరాలు,



అంతకంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న వారెంట్ల అమలుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ప్రొక్లమేషన్ ఆదేశాలను సిసిటిఎన్ఎస్.లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.ఫిర్యాదుదారులు,బాధితులు,సాక్షులు నిర్ణీత తేదీల్లో కోర్టుకు హాజరయ్యేలా దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు, పక్కా ఆధారాల సేకరణ, సాక్షుల హాజరు, సకాలంలో చార్జిషీట్ల దాఖలు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం ద్వారా కన్విక్షన్ శాతం పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు.బాధితులతో అత్యంత సున్నితత్వంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలని, వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించడం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యత అని అన్నారు.న్యాయ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దర్యాప్తులో ఏవైనా సమస్యలు లేదా జాప్యానికి కారణమయ్యే అంశాలు ఎదురైతే సంబంధిత ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్ల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారుల స్థాయిలో తగిన సూచనలు, సహకారం అందిస్తామని తెలిపారు.సాక్షుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎలక్ట్రానిక్ ఆధారాలతో పాటు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు కూడా కేసుల నిరూపణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కేసుల దర్యాప్తును నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, విచారణ త్వరితగతిన జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.దర్యాప్తు అధికారుల వైపు నుంచి ఎలాంటి నిర్లక్ష్యం లేదా లోపాలకు తావులేకుండా ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.కోర్టు విచారణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా సంబంధిత మేజిస్ట్రేట్‌లతో సమన్వయం చేసుకుంటూ కేసుల పరిస్థితిని వివరించాలని సూచించారు.ప్రతి కేసులో న్యాయం జరిగేలా బాధితులకు భరోసా కల్పించడం, సాక్షులను రక్షించడం,దర్యాప్తు నుంచి న్యాయస్థానంలో విచారణ వరకు ప్రతి ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీ అర్బీ ఇన్స్పెక్టర్ టాటా బాబు, అన్ని పోలీస్ స్టేషన్ ల కోర్టు డ్యూటీ అధికారులు,

దివ్యాంగుల సాధికారత రాష్ట్ర పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి
జిల్లా సంక్షేమ అధికారి సునంద

గద్వాల నవంబర్ 7 (విజన్ ఆంధ్ర బ్యూరో)డిసెంబర్ 3న నిర్వహించనున్న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, దివ్యాంగుల సాధికారత రాష్ట్ర పురస్కారాలు ▪2026 ప్రదానానికి సంబంధించి వ్యక్తిగత, సంస్థాగత విభాగాల్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా సంక్షేమ అధికారి సునంద ఒక ప్రకటనలో తెలిపారు.దివ్యాంగుల సంక్షేమం, సాధికారత, అభివృద్ధి కోసం విశేష సేవలందిస్తున్న అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తు ఫారం, అర్హత ప్రమాణాలు, ఇతర మార్గదర్శకాల కోసం తెలంగాణ ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ https://depwdsetgp.telangana.gov.in/ ను సందర్శించాలని తెలిపారు.అర్హులైన దరఖాస్తుదారులు పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత ధృవపత్రాలను జతచేసి, నవంబర్ 16, 2026 సాయంత్రం 5 గంటలలోపు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నంబర్ జి–33లో ఉన్న మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో హార్డ్ కాపీలను సమర్పించాలని సూచించారు.దివ్యాంగుల సాధికారత కోసం కృషి చేస్తున్న అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి సునంద కోరారు.

రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపాలి ఆత్మహత్యల నివారణకు విస్తృత అవగాహన కల్పించాలి: కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)ఎల్‌నినో ప్రభావంతో పంట నష్టపోయిన రైతుల్లో భరోసా కల్పించాలని, పంట రుణాల రీషెడ్యూలింగ్‌పై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. రైతుల ఆత్మహత్యల నివారణకు గ్రామస్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.శనివారం సంబంధిత శాఖల అధికారులు, డీఆర్‌డీఓ, జెడ్పీ సీఈఓ, డీపీఓ, ఎంపీడీఓలతో నిర్వహించిన జూమ్ సమావేశంలో రైతుల సంక్షేమం, పంట రుణాల పునర్వ్యవస్థీకరణ, ఆత్మహత్యల నివారణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో 33 శాతానికి పైగా పంట నష్టం జరిగిన రైతుల వివరాలను వ్యవసాయ శాఖ వేగంగా సేకరించి సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. రైతులు తీసుకున్న పంట రుణాలను బ్యాంకుల ద్వారా రీషెడ్యూల్ చేసేందుకు




ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ వెసులుబాటుపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలు, బ్యాంకులు కల్పిస్తున్న రుణ సదుపాయాలపై రైతులకు సరైన సమాచారం చేరవేయాలన్నారు. గ్రామాల్లో దండోరా వేయించాలి, విస్తృత ప్రచారం చేపట్టాలని డీపీఓ, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. రైతుల్లో ఉన్న అపోహలు, ఆందోళనలను తొలగించి ధైర్యం కల్పించాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఆత్మహత్యల నివారణకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అనంతరం పింఛన్ దరఖాస్తులు, దివ్యాంగుల యూడీఐడీ ధ్రువీకరణ పత్రాలు, బీడీ కార్మికుల పింఛన్లపై సమీక్షించారు. అనర్హులు, సందేహాస్పదంగా ఉన్న కేసులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ జరపాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఓటు హక్కు పొందేందుకు మరో అవకాశం

జిల్లాలఅధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
కాన్ఫరెన్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మధు మోహన్

గద్వాల నవంబర్ 7(విజన్ ఆంధ్ర బ్యూరో)ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న వారు ఓటర్లుగా అర్హులై ఉంటే ఓటు హక్కు పొందేందుకు మరో అవకాశం కల్పించినట్లు జోగులాంబ గద్వాల జిల్లాఅదనపు కలెక్టర్ మధు మోహన్ తెలిపారు.హియరింగ్ కు గైర్హాజరు, నివాసం మార్చినవారు, మరణించినవారు, ఒకటి కంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉన్న వారు అనే వర్గాల్లో గుర్తించబడి, ఎన్యూమరేషన్ ఫారాలు తిరిగి అందకపోవడంతో ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు చేరని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిన నేపథ్యంలో శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాదు నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఓటర్లు సంబంధిత పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాల్లో ప్రదర్శించే ఏఎస్ డిడి జాబితాలను పరిశీలించాలనీ, ఈ జాబితాలను తమ అధికారిక వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక ప్రక్రియలో ఫారం ▪8 సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. ఎన్యూమరేషన్ ఫారంతోపాటు పాత, కొత్త చిరునామాలు, కొత్త శాసనసభ నియోజకవర్గ వివరాలు తెలిపే అనుబంధం ▪సి, కొత్త నివాసానికి సంబంధించిన చిరునామా ఆధారాన్ని జతచేసి, ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గ ఈఆర్ఓలు లేదా ఏఈఆర్ఓ లకు సమర్పించేలా సంబంధిత ఎన్నికల అధికారులకు ఆదేశించాలన్నారు. చిరునామా ఆధార పత్రాలు లేని నిరాశ్రయుల విషయంలో బిఎల్ఓలు నిర్వహించే క్షేత్రస్థాయి పరిశీలన నివేదికను నివాస ఆధారంగా పరిగణిస్తారన్నారు.ప్రస్తుత ఎస్ఐఆర్ లో కొత్త నమోదుకు ఇప్పటికే ఫారం ▪6 సమర్పించిన ఓటర్లు మళ్లీ ఎన్యూమరేషన్ ఫారం, సంబంధిత స్టేట్‌మెంట్ సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. అందిన దరఖాస్తులపై అర్హత, సాధారణ నివాసం, ఇతర వివరాలను సంబంధిత ఈఆర్ఓలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ఆమోదించిన



ఓటర్ల పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సంబంధిత ఓటర్లకు గతంలో కేటాయించిన ఎపిక్ నంబరునే తిరిగి కేటాయించాలన్నారు. ఈ ప్రక్రియను అన్ని విధాలుగా నవంబర్ 21--2026 నాటికి పూర్తి చేయాల్సి ఉన్నందున, సంబంధిత ఓటర్లు ఆలస్యం చేయకుండా వెంటనే తమ బి ఎల్ ఓలను సంప్రదించి అవసరమైన ఫారాలు సమర్పించేలా అధికారులు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. సహాయం కోసం 1950 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసేలా అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత ఎన్నికల అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మధుమోహన్ మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడమే ధ్యేయంగా ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ ను ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులతో పాటు ప్రజలు కూడా సహకరించాలన్నారు.

హబ్సిగూడలో సినీ నటుడు సుమన్ సందడి

బంగారం ధర తగ్గదు భూమి ధరలే తగ్గుతాయి అంటూ సరదా వ్యాఖ్యలు

కాప్రా/ నవంబర్ 07 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : దీపావళి పండుగను పురస్కరించుకుని సినీ నటుడు సుమన్ హబ్సిగూడలో సందడి చేశారు. స్థానికంగా ఉన్న నవకర్ గోల్డ్ షాప్‌ను సందర్శించి బంగారు ఉంగరాన్ని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా షాపు యాజమాన్యం అమిత్ జైన్ ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. ఎప్పటి నుంచో నవకర్ గోల్డ్ షాప్‌కు వచ్చి బంగారం కొనుగోలు చేయాలని అనుకుంటున్నానని, సమయం కుదరక ఇప్పటివరకు రాలేకపోయానని తెలిపారు. దీపావళి సందర్భంగా ఈరోజు బంగారం కొనుగోలు చేయడం సంతోషంగా ఉందన్నారు. షాపులో బంగారు ఆభరణాలతో పాటు వెండి, వజ్రాభరణాల్లోనూ అనేక రకాల ఆకర్షణీయమైన డిజైన్లు ఉన్నాయని ప్రశంసించారు. ఈ సందర్భంగా భూమి ధరలు తగ్గుతాయేమో కానీ బంగారం ధరలు మాత్రం తగ్గవంటూ సరదాగా వ్యాఖ్యానించి నవ్వులు పూయించారు. సుమన్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొండ శ్రీనివాస్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ఓటర్లకు మరో అవకాశం

-నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు గడువు
-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్-07(విజన్ ఆంధ్ర)ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026లో భాగంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన వారికి ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని స్పష్టం చేశారు.శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆయన సమీక్షించారు. ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలను పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా నుంచి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పాల్గొన్నారు.ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుదర్శన్ రెడ్డి సూచించారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా ప్రదర్శించాలని, జాబితాలో పేర్లు లేకపోవడానికి గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. ఈ వివరాలను పోలింగ్ కేంద్రాలతో పాటు ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచాలన్నారు. ఓటర్లు తమ పాత ఎపిక్ నంబరు ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్షన్ డిటి విజయ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 7, (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం షాద్‌నగర్ నియోజక వర్గం నందిగామ మండలంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందిగామ గ్రామంలో ఇద్దరు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని నూతన గృహాలను ప్రారంభించారు.అనంతరం మహిళా సమాఖ్య భవనం, అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించిన పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని, నందిగామ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నందిగామ గ్రామంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. పాత జాతీయ రహదారి-7 నుంచి నర్సప్పగూడ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోనిప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా కింద ఎకరాకు రూ. 12 వేల ఆర్థిక సాయం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. సన్నధాన్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు అదనంగా రూ. 500 బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు.గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలకు ఆశలు కల్పించినప్పటికీ, ఆచరణలో వారికి ఇళ్లు అందలేదని అన్నారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో మరో 2.5 లక్షల ఇళ్లు మంజూరు చేయడంతో పాటు హైదరాబాద్ నగరానికి లక్ష ఇళ్లు కేటాయించినట్లు వివరించారు. మొత్తం 8 లక్షల ఇళ్ల నిర్మాణానికి సుమారు రూ. 40 వేల కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు.



అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని, కులం, మతం, రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఆర్థిక సహాయాన్ని ఎలాంటి అవినీతి, లంచాలకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు 'ఈ దీపావళి మా దీపావళి' కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు గృహప్రవేశాలు, నూతన గృహాల ఫొటోల అప్‌లోడ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 2,25,100 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇప్పటివరకు సుమారు రూ. 73 వేల కోట్ల రుణాలను సున్నా వడ్డీపై అందించినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన మంచి సంక్షేమ పథకాలైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను కూడా కొనసాగిస్తున్నామని వివరించారు.రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ప్రతి భూమి పార్సిల్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించనున్నట్లు చెప్పారు. మొదటి విడతలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో సమగ్ర భూ సర్వే చేపడుతున్నామని, రాబోయే ఏడాదిన్నరలో రాష్ట్రంలోని మొత్తం 10,456 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సర్వే అనంతరం ప్రతి భూమికి క్యూఆర్ కోడ్‌తో కూడిన మ్యాప్, భూధార్ నంబర్‌తో పాస్‌బుక్ అందజేస్తామని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.షాద్‌నగర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో వెంకిరాల గ్రామంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి అర్హులైన వారికి పట్టాదారు పాస్‌బుక్కులు అందించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా భూ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.సిద్దాపురం ప్రాంతంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డు కారణంగా స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని సిద్దాపురంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయకుండా ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాలని అధికారులను ఇప్పటికే ఆదేశించినట్లు స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం తీసుకోదని, ప్రజా ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యమని పేర్కొన్నారు.షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల మంజూరు విషయంలో ఎమ్మెల్యే పట్టుదలతో వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆయన విజ్ఞప్తి మేరకు నందిగామ ప్రాంత ప్రజల సౌకర్యార్థం మండలంలో ఎంఆర్ఓ కార్యాలయం (తహసీల్దార్ కార్యాలయం), ఆర్డీఓ కార్యాలయాల ఏర్పాటుకు ఈ సందర్భంగా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ప్రజల అవసరాలు, సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతి నిర్ణయం తీసుకుంటుందని, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీ ఉండదని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని క్రమంగా మెరుగుపరుస్తూ, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె. చంద్రారెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓ సరిత, పీడీ హౌసింగ్ చంప్లా నాయక్, పిడి డిఆర్డిఏ శ్రీలత, ఇతర జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు , అవసరమైతే సస్పెండ్ చేస్తాం

49 వార్డుల్లో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణంలోని 49 వార్డులకు సంబంధించిన సానిటేషన్ జవాన్లు, సానిటేషన్ డ్రైవర్లు, పారిశుద్ధ్య కార్మికులు, సానిటేషన్ ఎస్ఐ , ఇన్‌చార్జీలతో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. అదిలాబాద్ పట్టణంలోని 49 వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ పూర్తి బాధ్యత సానిటేషన్ వర్కర్లు, డ్రైవర్లు, జవాన్లపై ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి కాలనీలో చెత్తను ఎప్పటికప్పుడు సేకరించి, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని ఆదేశించారు. ఈ పనులపై నిరంతర పర్యవేక్షణ బాధ్యతను సానిటేషన్ ఎస్ఐ, ఇన్‌చార్జి నారాయణరెడ్డి పర్యవేక్షించాలని సూచించారు.పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం 49 వార్డులకు సంబంధించి 46 చిన్న చెత్త సేకరణ వాహనాలు, 21 ట్రాక్టర్లు, 3 జేసీబీలు, ఒక ల్యాడర్ తదితర వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇన్ని వాహనాలు ఉన్నప్పటికీ అప్పుడప్పుడు కొన్ని వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని, అలాంటి సమయంలో పక్క వార్డుల వాహనాలను వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైతే అందుబాటులో ఉన్న ఇతర వాహనాల ద్వారా సంబంధిత కాలనీలోని చెత్తను పూర్తిగా తొలగించాలని డ్రైవర్లు, జవాన్లకు స్పష్టం చేశారు.నిన్న మున్సిపల్ కార్యాలయం ఎదుట చెత్త పేరుకుపోయిన ఘటనను తీవ్రంగా పరిగణించినట్లు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, సానిటేషన్ ఎస్ఐకి షోకాజ్ నోటీసు జారీ చేయడంతో పాటు సంబంధిత జవాన్‌ను సస్పెండ్ చేయడం, ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు చిన్న వాహన డ్రైవర్లను విధుల నుంచి తొలగించడం జరిగిందని పేర్కొన్నారు.ఇకపై ప్రతి వార్డులో సానిటేషన్ ఎస్ఐ , ఇన్‌చార్జీలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను నిరంతరం పరిశీలించాలని ఆదేశించారు. తాను కూడా వివిధ కాలనీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై సస్పెన్షన్‌తో పాటు, విధుల నుంచి తొలగించే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా కొంతమంది డ్రైవర్లు ఒకటి లేదా రెండు ట్రిప్పులు మాత్రమే చెత్త సేకరించి 11 , 12 గంటలకే వాహనాన్ని పార్కింగ్ చేసి వెళ్తున్నారని, కాలనీలో చెత్త ఉన్నా కూడా తొందరగా డంపింగ్ యార్డుకు వెళ్లి వాహనాలను పార్కింగ్ చేసి విధులు ముగిస్తున్నారనే విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇకపై అలాంటి విధానాలకు స్వస్తి పలకాలని సూచించారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తప్పనిసరిగా విధుల్లో ఉండాలని, ప్రతి కాలనీలో అవసరాన్ని బట్టి రెండు, మూడు లేదా నాలుగు ట్రిప్పులు వేసి చెత్తను పూర్తిస్థాయిలో సేకరించాలని ఆదేశించారు.ఒక కాలనీలో చెత్త సేకరణ పూర్తయ్యే వరకు సంబంధిత డ్రైవర్, సానిటేషన్ జవాన్ పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. వాహనాల్లో ఏవైనా మరమ్మతులు లేదా సాంకేతిక సమస్యలు ఉంటే ఇంజనీరింగ్ విభాగం అధికారులు వెంటనే స్పందించి వాటిని సరిచేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో మరికొన్ని కొత్త వాహనాలు కూడా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.అదిలాబాద్ మున్సిపాలిటీలో ఇతర మున్సిపాలిటీలతో పోలిస్తే ఎక్కువ సంఖ్యలో వాహనాలు అందుబాటులో ఉన్నప్పటికీ, పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఇలాంటి ఘటనలు పునరావతాలు అయితే సహించేది లేదని అవసరమైతే సస్పెండ్ చేస్తాం , విధుల నుండి కూడా తొలగిస్తామని హెచ్చరించడం జరిగింది.ప్రజలు కూడా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి సహకరించాలని ఎక్కడపడితే అక్కడ ఉదయం లేచి చెత్త వేయకూడదని , చెత్త వాహనం వచ్చేవరకు కొద్దిగా వెయిట్ చేయాలని అదేవిధంగా గౌరవ సభ్యులు కానీ , అందరూ చెత్త వాహనాలను డ్రైవర్లను కొద్దిగా పర్యవేక్షిస్తూ ఉండాలని చైర్పర్సన్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఎస్ఐ శంకర్ , నారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్, టీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎనగంటి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, జిషాన్, అర్బాజ్, పర్వేజ్, మహిబూబ్, నాగసేన్, కిషోర్ సలీం , బబ్లు టిఆర్ఎస్ , ఎంఐఎం , కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, సానిటేషన్ ఇన్‌చార్జీలు , డి ఈ ఈ సందీప్, వివిధ వార్డుల సానిటేషన్ జవాన్లు, డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే లక్ష్యం

10 లక్షల వివిజి రాంజీ నిధులతో వీఓ భవనం నిర్మాణం
నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటాం
గోధుమగూడ గ్రామ సర్పంచ్ నస్కంటి స్వర్ణలత మహిపాల్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 07 (విజన్ ఆంధ్ర) : గ్రామ అభివృద్ధికి పకడ్బందీగా చర్యలు చేపడుతామని గోధంగూడ గ్రామ సర్పంచ్ నస్కంటి స్వర్ణలత మహిపాల్ రెడ్డి అన్నారు. ఎల్ నినో ప్రభావం పడకుండా ముందస్తుగా తగు చర్యలు చేపడుతామని ఆమె తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఇంద్రజ, క్షేత్ర పాలకుడు నర్సిములు ఉన్నారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోగల గోధుమగూడ గ్రామ సర్పంచ్ నస్కంటి స్వర్ణలత మహిపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, 10 లక్షల వివిజి రాంజీ నిధులతో వీఓ భవన నిర్మాణ పనులను చేస్తున్నామని తెలిపారు. భవన నిర్మాణం స్లాబ్ పూర్తైందన్నారు. ప్లాస్టరింగ్ పనులు కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో ప్రతిరోజు పారిశుద్ధ్యం పనులు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేవిధంగా చూస్తున్నామని అన్నారు. గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. గ్రామంలో వాటర్ ట్యాంకులు ఉండడం వలన నీరు వృధా కాకుండా ఉంటుందని తెలిపారు. మిషన్ భగీరథ నీళ్లు రోజు రావడం లేదని ప్రతిరోజు మిషన్ భగీరథ నీళ్లు వచ్చే విధంగా అధికారులు చూస్తే బాగుంటుందని అన్నారు. గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్టీ కమిషన్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
గిరిజన సామాజిక వర్గం కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటుంది
ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఆంగోత్ రెడ్యా నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : గిరిజన సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఆంగోత్ రెడ్యానాయక్ అన్నారు. గిరిజనులు విద్య వైద్య ఆర్థిక రంగాలలో పూర్తిగా వెనుకబడిన సామాజిక వర్గమని ఆయన పేర్కొన్నారు, శనివారం వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎందరో ఎస్ టి యువకులు యువకులు ఎస్టీ కమిషన్ లేకపోవడంతో ఆర్థికంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎస్టీ కమిషన్ను ఏర్పాటు చేస్తామని చెప్పి మాట తప్పారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే లక్ష్యంతో ఎస్టీ కమిషన్ను ఏర్పాటు చేయడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. ఎస్టీ సామాజిక వర్గాన్ని ఆదుకునేందుకు ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు రావడం హర్షించదగిన విషయమని ఆయన పేర్కొన్నారు. ఎస్టీ సామాజిక వర్గం ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఎస్టీ సామాజిక వర్గం అనునిత్యం తమ హృదయాలలో భద్రపరచుకుంటుందని ఆయన అన్నారు. శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కు, సిఎం ఎనుముల రేవంత్ రెడ్డికి, మంత్రి మండలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆయుష్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ జాబితా విడుదల

అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవాలి కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్-07(విజన్ ఆంధ్ర)పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆయుష్ మిషన్ కార్యక్రమాల అమలులో భాగంగా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్న ఆయుష్ వైద్యాధికారులు, ఫార్మసిస్ట్, సైకో సోషల్ కౌన్సిలర్, యోగా ప్రొఫెషనల్ పోస్టులకు సంబంధించిన ప్రొవిజినల్ మెరిట్ జాబితాలను విడుదల చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఆయుష్ వైద్యాధికారుల 3 పోస్టులు, ఫార్మసిస్ట్ 1 పోస్టు, సైకో సోషల్ కౌన్సిలర్ 1 పోస్టు, యోగా ప్రొఫెషనల్ 1 పోస్టు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా, మొత్తం 149 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. వీటిలో ఆయుష్ వైద్యాధికారుల పోస్టులకు 115, ఫార్మసిస్ట్ పోస్టుకు 18, సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టుకు 6, యోగా ప్రొఫెషనల్ పోస్టుకు 10 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు.నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హత ప్రమాణాల ప్రకారం అభ్యర్థుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పోస్టుల వారీగా ప్రొవిజినల్ మెరిట్ జాబితాలను సిద్ధం చేసి విడుదల చేసినట్లు తెలిపారు. ఈ జాబితాలు పెద్దపల్లి జిల్లా అధికారిక వెబ్సైట్ peddapalli.telangana.gov.అఅ లో అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు వెబ్‌సైట్‌ను సందర్శించి తమ మెరిట్ జాబితాలను పరిశీలించుకోవాలని సూచించారు.విడుదల చేసిన ప్రొవిజినల్ మెరిట్ జాబితాలపై అభ్యంతరాలు ఏవైనా ఉంటే సంబంధిత ధ్రువీకరణ పత్రాలు, ఆధారాలతో మూడు పని దినాల్లోగా, అనగా నవంబర్ 9,10, 11వ తేదీల్లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. గడువు ముగిసిన తర్వాత అందిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోబడవని స్పష్టం చేశారు.ఈ నియామక ప్రక్రియకు సంబంధించి ఇతర సందేహాలు, వివరాల కోసం జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జి.ఎన్ అరుణ 9281172473 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

సీసీ కెమెరాల నిఘా ను ప్రారంభించిన మంత్రి శ్రీహరి



మాగనూరు, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) గ్రామీణ ప్రాంతాల్లోనూ భద్రతను పటిష్టం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సూచించారు. మాగనూర్ మండల పరిధిలోని వడ్వాట్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నా వాటిని గుర్తించేందుకు సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని అన్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ఇతర ప్రాంతాలపై నిఘా ఉండటం వల్ల ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి పనులతో పాటు ప్రజల రక్షణకు కూడా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రాధాన్యత ఇవ్వడం మంచి పరిణామమని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, మండల అధ్యక్షుడు శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషితో , ప్రత్యేక శ్రద్ధతో ఆర్ యుబి నిర్మాణం పూర్తి మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



అల్వాల్, నవంబర్ 7: విజన్ ఆంధ్ర: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి, ప్రత్యేక శ్రద్ధతో అల్వాల్ జనప్రియ అపార్ట్మెంట్స్ దగ్గర ఆర్ యుబీ (రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణం పూర్తిచేసుకుని ప్రజల సౌకర్యార్థం అందు బాటులోకి తీసుకు రావడం జరిగిందని అల్వాల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సకాలంలో ఆర్ యుబీ పూర్తి చేసుకొన్న ఈ బృహత్తర కార్యక్రమా నికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాత్ర నిజంగా అభినందనీయ మన్నారు. అల్వాల్ ప్రజలకు ఇది ఎమ్మెల్యే గారూ ఇచ్చిన దీపావళి కానుక అని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ శుభ సందర్భంగా ఆమె బీఆర్ ఎస్ నాయకులతో కలిసి, వాహనదారులకు స్వీట్లు పంచి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, పవన్ కుమార్, నర్ల సురేష్, శరనగిరి, యాదగిరి గౌడ్, జావేద్, అనిల్, సందీప్ గౌడ్, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఐఎంఎస్ (ఈఎస్ఐ) నియామకాలపై ఆరోపణలు అవాస్తవం

-కమిటీ ద్వారానే ఏజెన్సీల ఎంపిక

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనల మేరకు నియామకాలు



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :07(విజన్ ఆంధ్ర)తెలంగాణ ప్రభుత్వ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (ఈఎస్ఐ) శాఖ పరిధిలో ఔట్‌సోర్సింగ్, యాక్టివిటీ ఏజెన్సీల నియామకాలు, రేట్ల నిర్ణయంపై ఇటీవల ప్రచురితమైన ఆరోపణలు అవాస్తవమని ఐఎంఎస్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. గౌతమ్ స్పష్టం చేశారు. ఈ మేరకు నవంబర్ 6న వివరణాత్మక ఖండన ప్రకటన విడుదల చేశారు.ఏజెన్సీల ఎంపిక, కేటాయింపు ప్రక్రియ పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగానే జరిగిందని ఆయన తెలిపారు. జీఓఎంఎస్ నంబర్ 4271తో పాటు వర్తించే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సంబంధిత జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ఔట్‌సోర్సింగ్ కమిటీ ద్వారానే ఏజెన్సీలను ఎంపిక చేసినట్లు వివరించారు.ఈ నియామకాల ప్రక్రియలో ఎలాంటి ఏకపక్ష నిర్ణయాలకు, వ్యక్తిగత విచక్షణకు తావులేదని, జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో నిబంధనల ప్రకారమే ఎంపికలు జరిగాయని పేర్కొన్నారు. ఆధారాలు లేని, వాస్తవాలను వక్రీకరించే ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని ఖండించారు.ఈ విషయాలను సంగారెడ్డిలో బీసీ నాయకులు కిషోర్ పెరుమాండ్ల వెల్లడించారు.

నకిలీ ఐఫోన్లు, ఆపిల్ వాచీలను ఒరిజినల్‌గా నమ్మించి విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్న నిందితుడి అరెస్ట్

శేరిలింగంపల్లి .నవంబర్ 7: (విజన్ ఆంధ్ర)రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువులను ఒరిజినల్ వస్తువులుగా నమ్మించి విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఘటనకు సంబంధించి క్రైమ్ నెం. 1267/2026 నమోదు చేయబడిందినిందితుడి వివరాలు:పేరు: అల్తమాష్ వయస్సు: 26 సంవత్సరాలవృత్తి: నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రయంలి నివాసం: సైదనగర్, మలక్‌పేట్, హైదరాబాద్ స్వస్థలం: మురాద్‌నగర్, ఘజియాబాద్, ఉత్తరప్రదేశ్.నిందితుడు నకిలీ మరియు క్లోన్ చేసిన ఐఫోన్లు, ఆపిల్ వాచీలు, ఇయర్‌బడ్స్ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను ఒరిజినల్ వస్తువులుగా నమ్మించి విక్రయిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు:

1. రెండు ఐఫోన్లు (వాటిలో ఒకటి నకిలీ ఐఫోన్).
2. నాలుగు నకిలీ ఆపిల్ వాచీలు / స్మార్ట్ వాచీలు.
3. ఏడు నకిలీ ఇయర్‌బడ్స్.ఈ నేరంలో ఘజియాబాద్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మరో నిందితుడు ఆవేష్ ఖాన్ కూడా పాల్గొన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ప్రస్తుతం అతను పరారీలో ఉండగా, అతని ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.అరెస్టు చేసిన నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించడం జరిగిందిఈ కేసును ఏసిపి మాదాపూర్ డివిజన్ వారి మార్గదర్శకత్వంలో, రాయదుర్గం పోలీస్ స్టేషన్ ఎస్ఐ పర్యవేక్షణలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె. రామిరెడ్డి మరియు క్రైమ్ సిబ్బంది సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు.నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె. రామిరెడ్డి ని మరియు క్రైమ్ సిబ్బందిని మాదాపూర్ డివిజన్ ఎసీపీ అభినందించారు.

చిరు వ్యాపారిని సుతిమెత్తగా హెచ్చరించిన జగ్గారెడ్డి

-దుకాణంలో సామాన్లు తెచ్చుకోవడానికి రూ. 10వేల సాయం



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :07(విజన్ ఆంధ్ర)సంగారెడ్డి గంజ్ మైదాన్ ప్రాంతాన్ని శనివారం జగ్గారెడ్డి పరిశీలించారు. తన కుమారుడి వివాహ వేడుక ఏర్పాట్లకు సంబంధించి గంజ్ మైదాన్ లో చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న కళ్ళు కాంపౌండ్ లోకి వెళ్లారు. అక్కడ మిర్చీలు అమ్ముతున్న వ్యక్తితో జగ్గారెడ్డి సరదాగా ముచ్చటించారు. గతంలో సైకిల్ పుల్లలకు మాంసం పెట్టి, సీకులు కాల్చి ఇచ్చేవారు కదా? ఇప్పుడు మటన్ సీకులు తయారు చేయడం లేదా? “అంటూ జగ్గారెడ్డి అడిగారు. ఇప్పుడు సీకులు తయారు చేయడం లేదని, మిర్చీలు అమ్ముతున్నానని ఆ చిరు వ్యాపారి చెప్పారు.అమ్మ ఎలా ఉంది అంటూ ఆ చిరు వ్యాపారిని జగ్గారెడ్డి అడిగారు. దుకాణం మంచిగా అభివృద్ధి చేసుకోవడానికి కూడా సాయం చేస్తానన్నారు. ఇంతలో పక్కనున్న వ్యక్తి ఒకరు అమ్మను సరిగా చూసుకోమని అతడికి చెప్పండి అంటూ జగ్గారెడ్డికి సూచించారు. ఈ విషయమై స్పందించిన జగ్గారెడ్డి అమ్మను మంచిగా చూసుకోవడానికి ఏం రోగం రా మీకు. ఇదిగో ఈ రూ. 10వేలు తీసుకో. దుకాణంలోకి కావాల్సిన వస్తువులు తెచ్చుకో. దుకాణం బాగా నడుపు. అమ్మను మంచిగా చూసుకో. అమ్మని పట్టించుకోవడంలేదని నాకు తెలిస్తే చెంప పగుల గొడుతా “ అంటూ సుతిమెత్తగా జగ్గారెడ్డి హెచ్చరించారు

ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు

గత ప్రభుత్వం చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది

ఎస్టీ కమిషన్ వలన ఎస్టీ సామాజిక వర్గానికి లబ్ధి

ఎస్టీ కమిషన్ తో కొట్టుమిట్టాడుతున్న బిఆర్ఎస్ పార్టీ

గిరిజన సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుంది

ఆల్ ఇండియా ట్రైబల్ రాష్ట్ర అధ్యక్షుడు కరంతోట్ రాఘవన్ నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆల్ ఇండియా ట్రైబల్ రాష్ట్ర అధ్యక్షుడు కరంతోట్ రాఘవన్ నాయక్ అన్నారు. గత ప్రభుత్వం చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది అని ఆయన కొనియాడారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కృషి చేస్తుందో ఆ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. గిరిజనులు విద్య వైద్య ఆర్థిక రంగాలలో పూర్తిగా వెనుకబడిన సామాజిక వర్గమని ఆయన పేర్కొన్నారు. ఎందరో ఎస్ టి యువతీ యువకులు ఎస్టీ కమిషన్ లేకపోవడంతో ఆర్థికంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎస్టీ కమిషన్ను ఏర్పాటు చేస్తామని చెప్పి మాట తప్పారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే లక్ష్యంతో ఎస్టీ కమిషన్ను ఏర్పాటు చేయడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. ఎస్టీ సామాజిక వర్గాన్ని ఆదుకునేందుకు ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు రావడం హర్షించదగిన విషయమని ఆయన పేర్కొన్నారు. ఎస్టీ సామాజిక వర్గం ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఎస్టీ సామాజిక వర్గం అనునిత్యం తమ హృదయాలలో భద్రపరచుకుంటుందని ఆయన అన్నారు. శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కు, సిఎం ఎనుముల రేవంత్ రెడ్డికి, మంత్రి మండలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కార్యకర్తలపై దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :07(విజన్ ఆంధ్ర)సదాశివపేట మండలం సూరారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కూరాకుల సంతోష్ కుమార్ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ దుర్భాషలాడుతూ, చంపేస్తానని బెదిరించడంతో భయాందోళనకు గురైన బాధిత కుటుంబాన్ని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు పరామర్శించారు.ఈ ఘటనపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూరారం గ్రామానికి వెళ్లి సంతోష్ కుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.రాజకీయ కక్షలతో వ్యక్తిగత దాడులకు దిగడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయాలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి తప్ప, బెదిరింపులు, దౌర్జన్యాలకు తావుండకూడదని స్పష్టం చేశారు. కార్యకర్తల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను సహించేది లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, గొల్లగూడెం సర్పంచ్ మునిగే నవీన్, కౌన్సిలర్ కలియుముద్దీన్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు నిజామొద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, మాజీ సర్పంచ్ సలావుద్దీన్, శ్రీహరి, నాయకులు రమేష్, రాందాస్, రాజు గౌడ్, భిక్షపతి, యూసుఫ్, మనోహర్, నజీర్ పటేల్, సర్వేశ్వర్, మల్లేశం, బందెయ్య, ఇలియాస్, కమురుద్దీన్, అలీముద్దీన్, తుల్జయ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల అమ్మకాల పైన బహిరంగ చర్చకు తాను సిద్ధ

దమ్ముంటే కృష్ణారావు తను చేసిన ఆరోపణలపై నిలబడాలి, టి పిసి సి ఉపాధ్యక్షులు బండి రమేష్



ప్రజా లక్ష్యం ప్రతినిధి నవంబర్ 7 (మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూములను అమ్ముకుంటుందన్న కూకట్పల్లి శాసనసభ్యుడు విమర్శలను టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తిప్పి కొట్టారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుత తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం పైనా, ప్రభుత్వ భూముల అమ్మకాల పైన బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. దమ్ముంటే కృష్ణారావు తను చేసిన ఆరోపణలపై నిలబడాలంటూ ఆయన చాలెంజ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూములను అమ్ముకుంటోశీదంటూ కూకట్పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు శుక్రవారం చేసిన ఆరోపణలపై రమేష్ తీవ్రంగా స్పందించారు ఈ విషయమై శనివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గారు మాట్లాడుతూ కృష్ణారావు విమర్శలను తిప్పి కొట్టారు ముఖ్యమంత్రి పై విమర్శలు చేసేటప్పుడు నోరు సంభాళిశీచుకుని మాట్లాడాలని హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమం అభివృద్ధిని కొనసాగిస్తోందన్నారు ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే కృష్ణారావు ఇతర టిఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు బంగారు తెలంగాణ అంటూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదిన్నర లక్షల కోట్ల రూపాయలు అప్పులు రాష్ట్రం నెత్తిన పెట్టి పోయిందన్నారు. చెరువులు కుంటలు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు అక్రమ నిర్మాణాలకు కృష్ణారావు, అతని అనుచరులే ఆద్యులని రమేష్ ధ్వజమెత్తారు కేవలం హౌసింగ్ బోర్డ్ అభివృద్ధికి తాను 2 వేలకోట్ల రూపాయలు వెచ్చించానని కృష్ణారావు చెప్పడాన్ని రమేష్ ప్రశ్నించారు దీనిపై తాను బహిరంగ చర్చకు సిద్ధమన్నారు కెపిహెచ్బి కాలనీలో ఒక స్కూలు ఒక ఆసుపత్రి కూడా కట్టలేక గత ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. స్కూల్ కోసం తెచ్చిన స్టీల్ సైతం టిఆర్ఎస్ నాయకులు అమ్ముకున్నారని రమేష్ ధ్వజమెత్తారు ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన కృష్ణారావు కూకట్పల్లికి ల్యాండ్ మార్క్ గా తను ఏం చేశాడో చూపించాలన్నారు. తన 12 ఏళ్ల హయాంలో పేద ప్రజల కోసం కృష్ణారావు ఎన్ని ఇళ్లు కట్టించాడో చూపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని రమేష్ పేర్కొన్నారు ఐటీ, పారిశ్రామిక, ఇతర ఉత్పాదకరంగాల్లో రాష్ట్రం ముందంజ వేసింది అన్నారు ఎల్ నినో కారణంగా ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల్లో కరువు వస్తే దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటగట్టి టిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ వారిని మోసం చేయాలని చూస్తున్నారన్నారు కరువు నివారణ కోసం తాగునీరు సాగునీరు ఏర్పాటు కోసం సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో కలిసి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం హౌసింగ్ బోర్డ్ లో 11 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందని 400 ఇళ్ల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని రెండో విడతలో మరో మూడు వేల ఇళ్ళ నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని రమేష్ తెలిపారు. తాను, అధికారులు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి డివిజన్లో ప్రతిరోజు పర్యటిస్తున్నామని పేద ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని రమేష్ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఖితపూర్వక హామీ వచ్చే వరకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె కొనసాగుతుంది!



హన్మకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ హేమ) పరిధిలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సమ్మె శిబిరం వద్ద ఉద్యోగులతో జరిగిన సమావేశంలో వారి సమస్యలు, ప్రభుత్వం ముందు ఉంచిన ప్రధాన డిమాండ్లు, ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా ఎన్హెచ్ఎం ఉద్యోగులు అంకితభావంతో ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ, నేటికీ ఉద్యోగ భద్రత లేకుండా, తక్కువ వేతనాలతో విధులు నిర్వహించాల్సి రావడం విచారకరమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు:1. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రతతో కూడిన రెగ్యులరైజేషన్ కల్పించాలి. 2. సమాన పనికి సమాన వేతనం, గ్రాస్ శాలరీ (డి ఎ , హెచ్ ఆర్)అమలు మరియు తదితర ఉద్యోగ ప్రయోజనాలు అమలు చేయాలి.ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చర్చలు జరిపినప్పటికీ, ఇప్పటివరకు ఉద్యోగుల డిమాండ్లపై ఎలాంటి స్పష్టమైన లిఖితపూర్వక హామీ ఇవ్వలేదు. కేవలం మౌఖిక హామీలతో ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించదు.కాబట్టి ప్రభుత్వం ఉద్యోగుల అన్ని న్యాయమైన డిమాండ్లపై స్పష్టమైన లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు నిరవధిక సమ్మెను కొనసాగించాలని ఎన్ హెచ్ ఎం జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది.

నేషనల్ హెల్త్ మిషన్ జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ పుట్ట మహేందర్ రావులి మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనలో ఎలాంటి వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎన్హెచ్ఎం ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ వేడుకల్లో మంత్రి జూపల్లి

గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు రెండో విడత ఇళ్ల మంజూరు పత్రాల అందజేత



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): నవంబర్ 07ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల జీవితాల్లో భరోసా నింపుతోందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని కోదేరు మండల కేంద్రంలో ‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారు ఆది బక్కమ్మ ఇంట్లో అమె కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి జూపల్లి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. వారికి నూతన వస్త్రాలు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సొంతింటిలో పండుగ జరుపుకుంటున్న లబ్ధిదారుల ఆనందంలో పాలుపంచుకున్నారు. అనంతరం గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ప్రొసీడింగ్ కాపీలను మంత్రి జూపల్లి అందజేశారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. తొలి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటివరకు 2,25,000 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మరో 1.90 లక్షల ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 40 వేల కోట్ల వ్యయంతో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తూ పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.నిరుపేద కుటుంబాలకు సొంతింటిని సమకూర్చడం ద్వారా వారి జీవితాల్లో స్థిరత్వం, భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, నాగర్‌కర్నూల్ జిల్లా హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్, వనపర్తి జిల్లా హౌసింగ్ పీడీ విఠోభా తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి నియోజకవర్గ సమస్యలపై రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో జేఏసీ నాయకుల భేటీ

ప్రజా సమస్యల పరిష్కారంపై మంత్రితో చర్చించిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 7 (విజన్ ఆంధ్ర బ్యూరో):కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెలకొన్న వివిధ ప్రజా సమస్యలు, స్థానిక అభివృద్ధికి సంబంధించిన అంశాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మంత్రితో చర్చించారు.నియోజకవర్గంలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు:కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి , ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి , కూకట్‌పల్లి నియోజకవర్గ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి , కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవరావు , కూకట్‌పల్లి క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ మేకల మైఖేల్ , కూకట్‌పల్లి డివిజన్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇసుక శ్రీనివాస్ రెడ్డి , మాజీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి పెసరి విట్టల్ రెడ్డి , అల్లాపూర్ సీనియర్ నాయకులు సుంకన్న , కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రాజశేఖర్ రెడ్డి , అల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని కాంగ్రెస్ పార్టీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో ప్రభుత్వ వేలం పాటలను తక్షణమే నిలిపివేయాలి: నిరసన ర్యాలీలో ముమ్మారెడ్డి ప్రేమ కుమార్,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 7 (విజన్ ఆంధ్ర బ్యూరో):కేపీహెచ్‌బీ కాలనీ లో ప్రభుత్వం చేపడుతున్న స్థలాల వేలం పాటలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జాయింట్ కమిటీ కన్వీనర్ మరియు కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నాయకత్వంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టి ప్రభుత్వ స్థలాలను వేలం వేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ,స్థానిక ప్రజల అవసరాలకు కోసం సేకరించిన ఫిష్ మార్కెట్ పక్కన ఉన్నా స్థలం మరియు ట్రక్ పార్క్ స్థలాన్ని మరియు పబ్లిక్ పార్కులు, ఆసుపత్రులు, పాఠశాలలు, పెట్రోల్ బంక్ కి కేటాయించినటువంటి ప్రజా ఉపయోగకరమైన పనులకు వినియోగించాల్సిన స్థలాలను ప్రభుత్వం వేలం పేరిట విక్రయించడం సరికాదన్నారు. ప్రజా ఆస్తులను కాపాడటమే ధ్యేయంగా తమ పోరాటం కొనసాగుతుందని, వేలం ప్రక్రియను రద్దు చేసే వరకు నిరసనలు ఆపేది లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ మద్దతు తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వేలం పాటల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో కాలనీ వాసులు మరియు కాలనీ సంఘాలతో కలిసి వేలం పాట ఆపుతామని, ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, బోగాది వెంకటేశ్వర్ రావు, నాగేంద్ర, పండుగ సూర్య, అశోక్ మాదాసు,డి.వెంకట్, శ్రీనివాస్ గోవింద్, అంజి, పవన్, ప్రసన్న ఆంజనేయులు,సుదర్శన్, రాము, ప్రసాద్ నాయుడు, మురళి, ప్రసాద్, శివశంకర్,శేకర్, గోపి, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చొద్దు!

- ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని బీసీ-ఏ కులాల సమాఖ్య డిమాండ్

- అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ

- 57 అత్యంత వెనుకబడిన కులాల హక్కులకు భంగం కలగొద్దని వినతి





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : ఇప్పటికే సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన బీసీ-ఏ వర్గాల రిజర్వేషన్ అవకాశాలకు గండిపడేలా ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏలో చేర్చే ప్రతిపాదన ఉందని బీసీ-ఏ గ్రూపు కులాల సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో భారీ నిరసన చేపట్టింది. సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీతో పట్టణంలో నిరసన స్వరం వినిపించారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ అనంతరామన్ కమిషన్ సిఫారసులు, వివిధ బీసీ కులాల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితుల అధ్యయనం ఆధారంగా బీసీలను ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా వర్గీకరించారని గుర్తుచేశారు. బీసీ-ఏలో డీ-నోటిఫైడ్, సంచార, అర్ధ సంచార తెగలతో పాటు రజక, నాయీబ్రాహ్మణ, గంగపుత్ర, బెస్త, వడ్డెర, వాల్మీకి, బోయ తదితర సేవా వృత్తులపై ఆధారపడిన అత్యంత వెనుకబడిన కులాలు ఉన్నాయని తెలిపారు.ప్రస్తుతం బీసీ-ఏ జాబితాలో 57 కులాలు, సుమారు 36 లక్షల జనాభా ఉందని, ఆయా వర్గాలు ఇప్పటికీ విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే బీసీ-డీ జాబితాలో ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏలో చేర్చడం వల్ల తమ వర్గాలకు లభిస్తున్న అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో ముదిరాజ్ సామాజిక వర్గ జనాభా 26,39,271గా, రాష్ట్ర జనాభాలో 7.43 శాతంగా ఉందని వినతిపత్రంలో పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు. ఒక సామాజిక వర్గానికి న్యాయం చేసే క్రమంలో ఇప్పటికే అత్యంత వెనుకబడిన మరో 57 కులాల హక్కులకు భంగం కలగకూడదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే అంశంపై ఇచ్చిన హామీని పునఃపరిశీలించాలని కోరారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ కల్పించడంతో పాటు అవసరమైతే రిజర్వేషన్ల పెంపుపై చట్టబద్ధమైన విధానంలో పరిశీలన చేయాలని సూచించారు. అంతేగానీ ఇప్పటికే వెనుకబడిన బీసీ-ఏ కులాల అవకాశాలను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బీసీ-ఏ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా వెనుకబాటుతనాన్ని పరిగణనలోకి తీసుకుని ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, అన్ని బీసీ వర్గాలకు సమాన న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ-ఏ గ్రూపులోని వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు, యువకులు, మహిళలు, బీసీ సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పండ్ల వ్యాపారులకు అండగా ఎమ్మెల్యే మేఘారెడ్డి

- పాత గంజిలో తాత్కాలిక షెడ్ల ఏర్పాటు.. రోడ్డు విస్తరణ అనంతరం అదే ప్రాంతంలో శాశ్వత దుకాణాలు

- వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులతో చిరు వ్యాపారుల ఉపాధికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి భరోసా ఇచ్చారు. డిపో రోడ్డులో పండ్ల వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి ప్రత్యామ్నాయ స్థలం కల్పించి, వ్యాపారాలు కొనసాగించుకునేలా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాల రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ప్రభావితమవుతున్న పండ్ల వ్యాపారులతో శనివారం ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారులు ఉపాధి కోల్పోకుండా వనపర్తి పాత మార్కెట్ యార్డు (పాత గంజి)లో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి దుకాణాలు నిర్వహించుకునేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన అనంతరం ప్రస్తుతం వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రాంతంలోనే శాశ్వత దుకాణాలు నిర్మించి అందిస్తామని వ్యాపారులకు హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల కారణంగా చిరు వ్యాపారులకు ఆర్థిక నష్టం కలగకుండా ప్రభుత్వం, మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగుతాయని స్పష్టం చేశారు.

అభివృద్ధికి అందరి సహకారం అవసరం

వనపర్తి పట్టణంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా రహదారుల విస్తరణ అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మెరుగైన రహదారులు, రవాణా సౌకర్యాల మెరుగుదలతో పాటు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులు దోహదపడతాయని తెలిపారు. పట్టణాభివృద్ధి అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమని, వ్యాపారులు, స్థానిక ప్రజలు రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధితో పాటు చిరు వ్యాపారుల జీవనోపాధి, ప్రయోజనాలకు సమాన ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, జనరల్ సెక్రటరీ బ్రహ్మంచారి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఏర్పుల రవి యాదవ్, క్రాంతి గౌడ్, యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు శ్రీకాంత్, రఘు యాదవ్, పాల రవి, నక్క రాములు, చుక్క రాజు, బి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఊర్వశీ రాయల్ బ్యాంక్విట్ హాల్ (ఎసి) ప్రారంభం



హైదరాబాద్ నవంబర్ 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : ప్రముఖ వ్యాపారవేత్త, మేనేజింగ్ డైరెక్టర్ ఊర్వశి రాయల్, శ్రీ రాఘవేంద్ర రెస్టారెంట్ (ఎసి), గ్రాండ్ ఉర్వశి లగ్జరీ రూమ్స్ (ఎసి), మెజెస్టిక్ డార్మిటరీ (ఎసి), పి. వేలు కుమార్, పార్ట్నర్ వెంకట నారాయణ నేతృత్వంలో ఆనందోత్సాహాల అత్యాధునిక హంగులతో రూపొందించి, తీర్చిదిద్దిన 'ఊర్వశి రాయల్ బ్యాంక్విట్ హాల్ (ఎసి), (ఎసి) రూమ్స్, దొర్మిటరీ' లను అతిథులు ఘనంగా ప్రారంభించారు. బుధవారం సాయంత్రంపాట్నీ సెంటర్, కిమ్స్ హాస్పటల్ పక్కన సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన ఈ 'ఊర్వశి రాయల్ బ్యాంక్విట్ హాల్ (ఎసి)' ను ముఖ్యఅతిథి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, ఎఐసిసి మెంబర్ డాక్టర్ కోట. నీలిమ హాజరై రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రశంశించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు. సాయి, ప్రత్యేక అతిథులుగా ప్రముఖులు, స్థానిక నాయకులు పాల్గొని ఊర్వశి రాయల్ మేనేజింగ్ డైరెక్టర్ పి. వేలు కుమార్ ను అభినందించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పి. వేలు కుమార్ మాట్లాడుతూ, తమకు గత 20 ఏళ్లుగా హోటల్ ఇండస్ట్రీ లో ఎక్స్పీరియన్స్ ఉందని, హోటల్స్ కూడా రన్ చేస్తున్నామని తెలుపుతూ, ఈ ఊర్వశి రాయల్ (ఎసి)బ్యాంక్విట్ హాల్ ను అన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దామని అలాగే, కస్టమర్స్ కు చక్కటి రుచికరమైన బెస్ట్ క్వాలిటీ ఫుడ్ ఐటమ్స్ ను సర్వ్ చేయడం తమ ప్రత్యేకత అని తెలిపారు. ఈ అధునాతన ఎసి బ్యాంక్విట్ హాల్ కస్టమర్స్ బడ్జెట్ కి అనుగుణంగా, ఆరికి నచ్చే విధంగా శుభకార్యాలను నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ శుభకార్యాలు ఎంతో రాయల్ గా చేసుకుందామని అనుకుంటారు.అలాంటి రాయల్ నెస్ ని తమ ఊర్వశి రాయల్ (ఎసి)బ్యాంక్విట్ హాల్ లో వారికి అందించి సంతృప్తి, ఆనంద్ పరచడం అనే ప్రధాన ఉద్దేశంతో తాము ప్రారంభించామని తెలిపారు. ఇనాగరల్ ఆఫర్ గా 10 శాతం డిస్కౌంట్ ను కస్టమర్లకు అందిస్తున్నట్లు వేలు కుమార్ తెలిపారు. త్వరలోనే మరొక బ్రాంచ్ ను జూబ్లీహిల్స్ లో ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు.



డంపింగ్ యార్డ్ ను ఎత్తివేసే వరకు రిలే నిరాహార దీక్షలు

జవహర్ నగర్, నవంబర్ 7, విజన్ ఆంధ్ర : జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ కో కన్వీనర్ల సమావేశం శనివారం ప్రగతి నగర్ లోని నీలం రామచంద్ర య్య భవన్లో పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి అధ్యక్షతన జరిగింది.డంపింగ్ యార్డ్ ను శాశ్వతంగా ఎత్తివేసేంత వరకు నవంబర్ పదిహేను నుండి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు .ఈ దీక్ష కార్యక్రమంలో జవహర్ నగర్ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల వారందరు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి స్వీట్ల పంపిణీ

- పట్టణ పరిశుభ్రతలో వారి సేవలు అభినందనీయం

- బిఆర్ఎస్ నాయకుడు కుమార్ భేదడి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : పట్టణ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కుమార్ భేదడి అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హయాంలో చేపట్టిన రహదారుల అభివృద్ధి పనులతో వనపర్తి పట్టణ రూపురేఖలు మారాయని పేర్కొన్నారు. అభివృద్ధి చేసిన రహదారులను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దడంలో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఎండా, వానా, పండుగలతో సంబంధం లేకుండా ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న వారి సేవలను గుర్తించి గౌరవించుకోవాలన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఆత్మీయంగా కలుసుకుని స్వీట్ల బాక్సులు పంపిణీ చేశారు. వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి జీవితాల్లోనూ దీపావళి వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చీర్ల శ్రీను, దేవర్ల నరసింహ, చీర్ల గోవర్ధన్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సుమధురంగా సాగిన "హైదరాబాద్ స్టార్స్" గీతోంకి శ్యామ్



హైదరాబాద్ నవంబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) :ప్రఖ్యాత ఈవెంట్ ఆర్గనైజర్స్, మధుర గాయకుల సాంస్కృతిక సంస్థ "హైదరాబాద్ స్టార్స్" సమర్పణలో ఆనందోత్సాహాల మధ్య సుమధురంగా సాగిన "టండే టండే మోసంకే సూరీలే గీత్ " గీతోంకి శ్యామ్ ప్రేక్షకులను, సంగీత ప్రియులను పాటల ప్రేమికులను విశేషంగా అలరించింది, రస రమ్యంగా సాగింది, ఆకర్షించింది. శుక్రవారం సాయంత్రం రవీంద్రభారతి మెయిన్ హాల్, సైఫాబాద్, హైదరాబాద్ లో నిర్వహించిన ఈ సుమధుర హిందీ గీతోంకీ షామ్ కార్యక్రమంలో నగరానికి చెందిన ప్రముఖ గాయకులు హెచ్ కె. ఉమేష్, ఎండి జమీర్, మెహమూద్, గాయని కల్పనా అంగర్వాల్ ఎంతో మనోహరంగా మహా గాయకులు ముఖేష్, మహమ్మద్ రఫీ, కిషోర్ కుమార్ ల హిందీ హిట్ పాటలను సుమనోహరంగా, శ్రవణానందకరంగా ఈ గీతోంకీ షామ్ కార్యక్రమంలో ఆలపించి ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు, సమ్మోహితులను చేశారు.పాటల ప్రేమికులను ఉర్రూతలూగించిన ఈ "టండే టండే మోసంకే సూరీలే గీత్ " కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఆఫ్ ఏపీ, డాక్టర్. కస్తూరి, ఎం ఎం గ్రూప్ అధినేత, సోషల్ వర్కర్ కళాబంధువు మీర్జా ఇంతియాజ్ బేగ్ హాజరై ఎంతో అద్భుతంగా సుమధురంగా గాయనీ గాయకులు పాడిన పాటలను తాము ఆస్వాదించామని తెలిపారు. ఎంతో గొప్పగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరినీ సంగీత ప్రపంచంలో విహరింపజేసి, ఆనందింపజేసిన కార్యక్రమ నిర్వాహకులను ప్రశంశించి అభినందించారు. తమ వంతు సహాయ సహకారాలను ఎప్పుడూ అందిస్తామని అతిథులు తెలిపారు ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు, సుమధుర గాయకులు హెచ్ కె ఉమేష్, ఎండి జమీర్, మెహమూద్, అతిథులను ఇతర ప్రముఖులను, కళాకారులను సత్కరించారు.

అధికార పార్టీని అడ్డం పెట్టుకొని..టపాసులు విక్రయాల్లో నిలువు దోపిడీ

- నిబంధనలకు తుంగలో తొక్కుతూ ఉల్లంఘన పాల్పడుతున్నారు

- రిటెయిల్ షాప్ లో హోల్ సెల్ దందా....

- ఓ ఫంక్షన్ హాల్ లో జోరుగా విక్రయాలు

- అగ్ని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు!

- తాసిల్దార్ పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్ర











సంగారెడ్డి డిస్క్ విజన్ ఆంధ్ర నవంబర్ 7:- అధికార పార్టీని అడ్డం పెట్టుకొని.. ఓ ఫంక్షన్ హాల్లో విచ్చలవిడిగా టపాకుల దుకాణాల పేరిట వ్యాపారులు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. గత ఏడాది ఇదే అగ్ని ప్రమాదం జరిగిన చర్యలు మాత్రం శూన్యం . రెవెన్యూ పోలీస్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో మూడు పూలు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగుతుంది. అధికారుల అండదండలతో కొనుగోలుదారులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. కోట్లల్లో వ్యాపారం జరుగుతున్న ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ డిపార్ట్మెంట్కు ఆదాయాన్ని తక్కువగా చూపిస్తూ ప్రభుత్వానికి ఆదాయానికి కొట్టడం జరుగుతుంది జోగిపేట సమీపంలో సంగుపేట వద్ద కొన్ని సంవత్సరాలు గా హోల్ సెల్ పేరిట వ్యాపారం చేస్తున్నారు. కేవలం వారం రోజుల దందా అనే సాకుతో నెలల తరబడి కోట్ల రూపాయలు వ్యాపారము కొనసాగిస్తున్న అధికారులు ఏమి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఆంతే కాదు కోట్లల్లో వ్యాపారం సాగుతుంది కాబట్టి అధికారులకు పెద్ద మొతంలో ముడుపులు అందుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందుకే ఫైర్ అధికారులు, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ఈ టపాకాయల వ్యాపారులకు మాత్రం ఏ వ్యాపారంలో ఏడాది పాటు కష్టపడినా లేని లాభాలను కేవలం వీరు వారం రోజుల్లో సంపాదిస్తున్నారు అంటే అతిషయోక్తి కాదు. హోల్ సెల్ వ్యాపారియే తన కొడుకు పేరిట రిటెయిల్ షాప్ పర్మిషన్ తీసుకుని పక్కనే గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో హోల్ సెల్ వ్యాపారం చేస్తున్నాడు ఈ ఫంక్షన్ హాల్లో ఎలాంటి ఫైట్ సేఫ్టీ వాటర్ సేఫ్టీ గాని లేదు ఓన్లీ ఈ ఫంక్షన్ హాల్ కు ఆ ఫంక్షన్ హాల్ లో చేసే ఫంక్షన్కు సరిపోయినంతనే ఫైట్ సేఫ్టీ వాటర్ సేఫ్టీ ఉంది ఏదేచాగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు . కేవలం 100 కేజీల అనుమతి వున్న ఆ షాప్ లో కోట్లల్లో విక్రయిస్తున్నారు హోల్ సెల్ వ్యాపారానికి కేవలం 300 కేజీల టపాకాయలు అమ్మడానికి అనుమతి ఉండగా గత నెల రోజులుగా కోట్లల్లో వ్యాపారం చేశాడు. కొన్ని టన్నులు టపాకులు విక్రాయించాడు. ప్రతి రోజు వందల వాహనాలు 161 జాతీయ రహదారి పైన కొన్ని వందల వాహనాలు నిలిపి ట్రాపిక్ కు అంతరాయం కల్పిస్తున్న పోలీసులు అటువైపు కన్నెత్తి చూసిన దాఖలలు లేవు గత నెల రోజులా నుండి పటాకులు కొనుగోలు చేస్తున్నారు. మరి అధికారులకు ఈ కొనుగోళ్లు కనిపించటం లేదా అంటూ రిటెయిల్ వ్యాపారులే ప్రశ్నిస్తున్నారు. మరికొన్ని దుకాణాలు లక్షల్లో అనుమతులు లేకుండా నడుపుతున్నారు.ఈ విధంగా ప్రభుత్వ అదయానికి టపాకాయల సేల్స్ విక్రయలలో లక్షలలో రాబడిని ఎగ్గొడుతున్నారు. నిబంధనలకు పాటించకుండా వ్యాపారం చేస్తున్న వ్యాపారి పైన చర్యలు తీసుకోవాలి ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీనిపైన వెంటనే పై అధికారులు స్పందించి ఈ వ్యాపార వేత పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కొనుగోలుదారులు, వేడుకుంటున్నారు

జోగిపేట ఫైర్ ఆఫీసర్

ఈ విషయంపై వివరణ కోరగా శ్రీనివాస్ గౌడ్ టపాకాల వ్యాపారానికి 100 కిలోలు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు ఫంక్షన్ లో నిర్వహించే దానికి రెవిన్యూ పోలీస్ యంత్రాంగమే చూసుకోవాలని ఆయన తెలిపారు

తాసిల్దారు వివరణ

ఈ విషయంపై తాసిల్దార్ మధుకర్ రెడ్డి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ టపాకాయలు విక్రయించే ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విచ్చలవిడిగా జరుగుతున్న విషయం తెలుసుకొని అక్కడికి చేరుకొని టపాకాయల విక్రయ దార్లతో మాట్లాడి ప్రజలకు ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు

లోకల్ ఓటమిపై వైసీపీ పోస్టుమార్టం

కర్నూలు, నవంబర్ 7, : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమిపై వైసీపీ నాయకత్వం పోస్టుమార్టం నిర్వహిస్తోంది. ఓటమికి గల కారణాలపై నివేదిక ఇవ్వాలని ఇప్పటికే జిల్లాల ఇన్ ఛార్జులను ఆదేశించినట్లు తెలిసింది. కొన్ని చోట్ల అంటే నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు. కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, నెల్లూరు, ప్రకాశం, ఉభయ గోదావరి జిల్లాల్లో పార్టీ అభ్యర్థులు గెలవలేకపోవడానికి గల కారణాలను ప్రూఫ్ లతో తమకు అందించాలని నాయకత్వం కోరినట్లు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, కార్పొరేషన్ తదితర స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఘనవిజయం సాధించగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. అనంతపురం కార్పొరేషన్, నందికొట్కూరు, బేతంచర్ల వంటి చోట్ల గెలుపునకు అక్కడి నాయకత్వమే కారణమని అంటున్నారు. ఈ ఓటమిపై వైసీపీ అధినాయకత్వంతో పాటు రాజకీయ విశ్లేషకులు జరిపిన పోస్టుమార్టం అంతర్మథనంలో ప్రధానంగా కొన్ని కీలక కారణాలు వ్యక్తమవుతున్నాయి.ఎన్నికల్లో ఓటమిపై స్పందించిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ మంత్రి అంబటి రాంబాబులు ఈ ఫలితాలకు కూటమి ప్రభుత్వం సాగించిన అక్రమాలే కారణమని ఆరోపించారు. నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ తదితర ప్రతి దశలోనూ కూటమి నేతలు అరాచకాలకు పాల్పడ్డారని, పోలీసు, ఎన్నికల యంత్రాంగం కూడా వారికి సహకరించిందని వైసీపీ నేతలు పేర్కొన్నారు. చాలా చోట్ల తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వలేదని, ఇవి ప్రజలు ఇచ్చిన తీర్పు కాదని, కేవలం 'సిలెక్షన్లు' మాత్రమేనని జగన్ విమర్శించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఈ ఓటమిపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు గతంలో చేసిన కొన్ని పొరపాట్లు కూడా ప్రస్తుత పరిస్థితికి, ఈ భారీ పరాజయానికి దారితీశాయంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సాధారణంగా రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే.. ఆ తర్వాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అదే పార్టీ ఏకపక్షంగా విజయం సాధించడం ఒక ఆనవాయితీగా వస్తోంది. 2021 మున్సిపల్ ఎన్నికల్లో అధికారంలో ఉన్న వైసీపీ క్లీన్ స్వీప్ చేయగా, ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమికి అదే తరహాలో ఓటర్లు మద్దతు పలికారని విశ్లేషకులు చెబుతున్నారు. కొన్ని జిల్లాల్లో వైసీపీ అనుబంధ సంఘాలు, స్థానిక నాయకుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించింది. కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్ సరైన నాయకత్వం లేక ఇబ్బంది పడిందని, సరైన రీతిలో నామినేషన్లు కూడా దాఖలు చేయలేకపోయారని క్షేత్రస్థాయి విశ్లేషణలు చెప్తున్నాయి. క్షేత్రస్థాయిలో పార్టీపై కాస్తో కూస్తో పట్టున్న కొందరు స్థానిక నాయకులు సొంత వనరులతోనే పోరాటం చేశారు. అయితే పార్టీ యంత్రాంగం మరియు అధినాయకత్వం నుంచి ఆశించిన స్థాయిలో భరోసా, చొరవ లభించకపోవడం కూడా క్యాడర్‌లో నైరాశ్యానికి దారితీసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇన్ ఛార్జులు డబ్బులు ఖర్చు చేయకపోవడం కూడా ఓటమికి కారణాలని భావిస్తున్నారు. మరి చివరకు నివేదికలు నాయకత్వానికి చేరిన తర్వాత తుది చర్యలు తీసుకునే అవకాశముంది.

కంజర్ గ్రామస్తుల భూముల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి

- మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి:

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా,నవంబర్ 07,(విజన్ ఆంధ్ర); లక్ష్మణచందా మండలం కంజర్ గ్రామ భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, కంజర్ గ్రామస్తుల భూముల సమస్యల పరిష్కార విషయంపై లక్ష్మణచందా తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భూ సమస్యల దరఖాస్తుల సంఖ్య, సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి వివరాలు క్లుప్తంగా నమోదు చేయాలన్నారు. దరఖాస్తుల వివరాలన్నీ పకడ్బందీగా నమోదు చేయాలని చెప్పారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి వచ్చే దరఖాస్తులన్నీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అవసరమైతే దరఖాస్తులను పై స్థాయికి పంపాలని తెలిపారు. మండలంలో భూముల రీ సర్వే ప్రక్రియను సమీక్షించారు. భూముల రీ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట మాధవ రావు, ఆర్డీవో దేవీదాస్, తహసీల్దార్ సరిత, ఎంపిడివో వనజ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరుకు మరో అవకాశం!

- 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు గడువు

- అర్హులెవరూ ఓటు హక్కు కోల్పోవద్దు.. అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశం

- వనపర్తి నియోజకవర్గంలో 38,564 మంది పేర్లు గల్లంతు





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబరు 7 (విజన్ ఆంధ్ర) : ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియలో భాగంగా వివిధ కారణాలతో ముసాయిదా జాబితాలో చోటు దక్కని వారు ఈ నెల 21వ తేదీలోపు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి.వినోద్‌కుమార్ తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్ల నమోదుపై సమీక్షించారు. వనపర్తి కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం తదితర కారణాలతో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులు మరోసారి ఫారాలు సమర్పించి అవకాశాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాలు

గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన (ఏఎస్‌డీడీ) ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా జాబితాల రూపంలో ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. ఓటర్లు తమ పాత ఎపిక్ నంబరు ఆధారంగా ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకొని సమర్పించవచ్చని తెలిపారు.

నియోజకవర్గంలో 38,564 మంది పేర్లు తొలగింపు

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రచురించిన జాబితా నుంచి గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం తదితర కారణాలతో 38,564 మంది పేర్లు తొలగినట్లు తెలిపారు. వీరిలో అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించినందున బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని చెప్పారు. సంబంధిత ఓటర్లు ఈ నెల 21వ తేదీలోపు వాటిని పూర్తి చేసి తిరిగి సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో రామ్‌రెడ్డి, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనతోనే హక్కుల పరిరక్షణ

- గుమ్మడంలో మిత్ర లీడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

- పాల్గొన్న పోలీస్, సీఎం ప్రజావాణి, సఖి కేంద్రం ప్రతినిధులు



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : గ్రామీణ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేయడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో మిత్ర లీడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం ప్రజావాణి ప్రోగ్రామ్ మేనేజర్ సహదేవ్ పౌర వివాదాలు, ప్రజా సమస్యలు, చట్టపరమైన పరిష్కార మార్గాలను వివరించారు. పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ దొంగతనాలు, సైబర్ నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రజలకు సూచనలు చేశారు. సఖి కేంద్రం న్యాయ సలహాదారు కవిత గృహహింస, మహిళల రక్షణ, వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన చట్టాలు, అందుబాటులో ఉన్న సహాయ సేవలను వివరించారు.గ్రామంలోని పౌర సమస్యలు, మౌలిక వసతులపై సర్పంచ్ నాగేష్ ప్రస్తావించారు. ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని, వివాదాలకు తావివ్వకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని వక్తలు సూచించారు. కార్యక్రమంలో మిత్ర లీడ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రంగాపురం అంజనేయులు, సంయుక్త కార్యదర్శి బత్తుల శివ, కోశాధికారి కావలి రాజు, బోర్డు సలహాదారు తొండ అంజనేయులు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాపాలనతోనే అభివృద్ధి సంక్షేమ ప్రగతి

- ప్రగతి బాటలో నందిగామ మండలం.

- నందిగామ మండలాన్ని మరిన్ని హంగులతో అభివృద్ధి చేస్తాం.

- నందిగామ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు,పలు అభివృద్ధి సంక్షేమ భవనాల ప్రారంభోత్సవాలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై అభినందన వెల్లువ.

- భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ దండు.

- పొంగులేటి రాకతో నందిగామలో నెలకొన్న పండగ వాతావరణం.







నందిగామ, నవంబర్ 07ఎ(విజన్ ఆంధ్ర);
కాంగ్రెస్ ప్రజాపాలనతోనే రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ ప్రగతిలో ముందుకెళ్తుందని, అందులో భాగంగానే నందిగామ మండలం ప్రగతి బాటలో ముందుకు సాగుతుందని, నందిగామ మండలాన్ని మరిన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో పలు అభివృద్ధి, సంక్షేమ భవనాల ప్రారంభోత్సవ, మండల తహశీల్దార్ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ, పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశాల్లో పాల్గొన్నారు. అనంతరం కోటి 75 లక్షల రూపాయల వ్యయంతో మండల కేంద్రంలో నిర్మించిన మండల ప్రజా పరిషత్ కార్యాలయం, రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఉర్దూ పాఠశాలను ప్రారంభించారు.రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించేందుకు మండల తహశీల్దార్ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో నిర్మించిన మహిళ సమాఖ్య భవనం,అంగన్వాడీ కేంద్ర భవనాలను ప్రారంభించారు. అనంతరం పాత జాతీయ రహదారిపై బస్ స్టాండ్ ను ప్రారంభించారు. అదేవిధంగా నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఏడు కోట్ల రూపాయల వ్యయంతో నందిగామ నుండి నర్సాప్పగూడా వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మీరు ఆశీర్వదించి దీవించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా,కులమతాలకు అతీతంగా ప్రజా పాలనలో సంక్షేమ ఫలాలను అందించమన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చామని, ప్రతి నియోజకవర్గానికి 3500 తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి,రెండో విడత రెండున్నర లక్షల ఇళ్ళు, ప్రతి నియోజకవర్గానికి 2000 చొప్పున ఇచ్చామన్నారు. ఆదనంగా హైదరాబాద్ పట్టణానికి లక్ష ఇళ్ళు,అన్నీ కలిపి ఎనిమిది లక్షల ఇళ్ళు నిరుపేదలకు కట్టిచామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పతకం ద్వారా 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నమన్నారు. అదేవిధంగా షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పతకాలను అమలులో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ధరణి ద్వారా ప్రజలను ఎన్నో ఇభందులకు గురిచేశారని, ప్రజా ప్రభుత్వంలో వాటిని సారిచేసేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరి భూమిపై సర్వే చేయించి పాసు పుస్తకాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టమన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో మొదటి విడత 52 సర్వే చేసి,రాష్ట్రములోని పదివేల నాలుగు వందల యాభై ఆరు రెవిన్యూ గ్రామాల్లో కూడా రాబోయే సంవత్సరములు సర్వే చేసి పార్టీలకి ఒక అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టమన్నారు. కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు నిలిపివేస్తున్నామని సభాముఖంగా తెలియజేశారు.షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయం, చౌదర్ గూడా మండలం ఎమ్మార్వో కార్యాలయానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఇది ప్రజల అభిమానాన్ని చూరకొనే ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో షాద్ నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చూడ్డానికి మెత్తగా ఉంటాడని, ముఖ్యమంత్రి దగ్గర కానీ, తన దగ్గర కానీ, ఇతర శాఖ మంత్రుల దగ్గర కూర్చొని ఏ చిన్న పని ఉన్న కొట్లాడి మరి నిధులను మంజూరు చేహించుకునే సత్తా ఉన్న శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ అని ప్రశంశించారు.

!! ప్రగతి బాటలో నందిగామ !!

– షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగస్తంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ .

నందిగామ మండల కేంద్రం ప్రగతి పథంలో దూసుకుపోతున్న తరుణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మీ అందరి ముందు మాట్లాడటం నాకెంతో సంతోషంగా ఉందన్నారు. ఒకప్పుడు సాధారణ గ్రామంగా ఉన్న నందిగామ, నేడు ఒక మండల కేంద్రంగా రూపాంతరం చెంది, శరవేగంగా ఆధునీకరణ వైపు అడుగులు వేస్తోందని,ప్రభుత్వం,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సమష్టి కృషి వల్ల మన నందిగామలో ఎన్నో మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయని, మన మండల కేంద్రంలో జరిగిన ముఖ్యమైన అభివృద్ధి పనులను ఒకసారి పరిశీలిస్తే మన మండలానికి తలమానికంగా నిలిచేలా రూ. రెండు కోట్ల వ్యయంతో తహశీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అదేవిదంగా మండల పరిధిలో ప్రధాన రోడ్ల విస్తరణ, అంతర్గత సిమెంట్ సిసి రోడ్ల నిర్మాణం, రోడ్ల ఆధునీకరణ ద్వారా రవాణా సౌకర్యాలు ఎంతో మెరుగయ్యాయన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో ఈ ప్రాంతాన్ని ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నమన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలనలో 8 లక్షల కోట్ల అప్పు చేసి పేదవారి నెత్తి పైన అప్పుల భారం మోపిందని మండి పడ్డారు. మీరు ఆశీర్వదించిన ప్రభుత్వం ఏర్పడ్డాక రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎనిమిది లక్షల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని పేద వారి సొంత ఇంటి కల నెరవేర్చమని తెలిపారు. ఈ ప్రగతి ప్రయాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా నిరంతరం శ్రమిస్తున్న నాయకులకు, అధికారులకు మరియు సహకరిస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు రంగరెడ్డి జిల్లా అదనపు కలెక్టర్, షాద్ నగర్ ఆర్డివో, నందిగామ ఎమ్మార్వో సైదులు,ఎంపీడీవో అరుంధతి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్, మాజీ అధ్యక్షుడు జంగా నర్సింహ యాదవ్ చేగూర్ సర్పంచ్ శ్రీశైలం, నందిగామ పిఎపిఎస్ చైర్మన్ చంద్రపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొంగల్లా హరినాథ్ రెడ్డి,నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, ఆయా శాఖలకు సంభందించిన అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్ఐఆర్-2026 జాబితాలో చోటు పొందని ఓటర్లకు మరో అవకాశం కల్పించాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 7 విజన్ ఆంధ్ర ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 జాబితాలో చోటు పొందని అర్హత గల ఓటర్లకు మరొక అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, డూప్లికేట్ కేటగిరీలలో గుర్తించబడి, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని ఓటర్లకు తుది ఓటరు జాబితాలో పేరు చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం నిర్ణయించిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో అర్హులైన ఓటర్ల జాబితాను ప్రదర్శించాలని, ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను సంప్రదించి, ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి వాటిని సమర్పించే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే నివాసం మారకుండా ఉన్న ఓటర్లు సంబంధిత ప్రకటనతో పాటు ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించవచ్చని, రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన వారు కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలతో సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఈ ఎస్ ఐ నెట్ యాప్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రతి అర్హులైన ఓటరుకు అవకాశం కల్పించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు.ఎ.ఎస్.డి.డి. కేటగిరీలలో గుర్తించబడి ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని ఓటర్లకు మరో అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనుబంధం ఎ ద్వారా ఓటర్లు తమ పేరు, ఓటరు గుర్తింపు సంఖ్య, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు తదితర సమాచారంతో కూడిన ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, అనుబంధం బి ద్వారా గతంలో ఎన్యుమరేషన్ ఫారం సమర్పించలేకపోయినా, ప్రస్తుతం అదే చిరునామాలో నివసిస్తున్న ఓటర్లు ఫారం సమర్పించలేకపోయిన కారణాన్ని వివరిస్తూ ఈ ప్రకటన పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. అనుబంధం సి ద్వారా రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన ఓటర్లు తమ పాత చిరునామా, కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలతో పాటు నివాస ధ్రువీకరణ పత్రాన్ని జతచేసి ఈ ప్రకటన పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. సంబంధిత ఈ ఆర్ ఓ/ఎ ఈ ఆర్ ఓ/బి ఎల్ ఓ అధికారులకు ఈ పత్రాలను సమర్పించవచ్చని, యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో కొత్త నమోదు కోసం ఫారం-6 సమర్పించిన వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించవలసిన అవసరం లేదని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు అవకాశం కల్పించేలా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని, ఈ ప్రక్రియను మీరు నేత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలో 1.15 లక్షల మంది ఎ.ఎస్.డి.డి. ఓటర్లను గుర్తించడం జరిగిందని, సంబంధించిన జాబితాలను ఇప్పటికే సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందించడం జరిగిందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించే ప్రక్రియపై జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, గడువు పొడిగింపు, దరఖాస్తుల సమర్పణ విధానంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎ ఎస్ డి డి జాబితాలో ఉన్న ఓటర్లను సంప్రదించి, వారికి అనుబంధ ఫారాలను అవసరాన్ని బట్టి ప్రకటన పత్రాల సమర్పణ విధానాన్ని వివరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు తుది ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలయ్య గుట్టకు పర్యాటక శోభ

- రూ.2 కోట్లతో సమగ్ర అభివృద్ధి

- రహదారి, తాగునీరు, హరిత హోటల్..

- పర్యాటకులకు ఆధునిక వసతులు

- ఆధ్యాత్మిక క్షేత్రానికి కొత్త గుర్తింపు తీసుకొస్తాం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : ఆధ్యాత్మికతకు ఆలవాలంగా ఉన్న తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందుకోసం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెల్లడించారు. భక్తులు, పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి ఈ ప్రాంతానికి మరింత గుర్తింపు తీసుకొస్తామని తెలిపారు. శనివారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎమ్మెల్యే తిరుమలయ్య గుట్టను సందర్శించారు. మెట్ల మార్గంలో కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను, ప్రస్తుతం ఉన్న వసతులను పరిశీలించారు. మంజూరైన నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమలయ్య గుట్టను కేవలం ఆధ్యాత్మిక క్షేత్రంగానే కాకుండా పర్యాటకులను ఆకర్షించే ఆహ్లాదకరమైన ప్రాంతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. రూ.2 కోట్లతో కొండకు మెరుగైన రహదారి, తాగునీటి సదుపాయం, హరిత హోటల్, పర్యాటకులు విశ్రాంతి తీసుకునేందుకు అనువైన వసతులతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు వివరించారు. కుటుంబ సమేతంగా భక్తులు సౌకర్యవంతంగా సందర్శించేలా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.

ప్రతి నెల 7న స్వామివారి దర్శనం

ప్రతి నెల 7వ తేదీన వనపర్తి ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదే విధంగా మన ప్రాంతంలోనే కొలువైన తిరుమలయ్య గుట్ట వేంకటేశ్వర స్వామివారిని కూడా భక్తులు దర్శించుకోవాలని కోరారు. ప్రతి నెల 7వ తేదీన స్థానిక భక్తులు గుట్టకు చేరుకుని స్వామివారిని దర్శించుకోవడంతో పాటు క్షేత్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకుని తిరుమలయ్య గుట్టకు ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో వనపర్తి జిల్లాలోనే ప్రముఖ పర్యాటక ఆకర్షణగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, మండల అధ్యక్షుడు రవి యాదవ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి బ్రహ్మంచారి, సర్పంచుల ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, ఎస్ఎల్ఎన్ రమేష్, కౌన్సిలర్లు గొల్ల రవి, క్రాంతి గౌడ్, పీతాంబరం, సర్పంచులు శివ, వాల్యా నాయక్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పీటీసీ గొల్ల వెంకటయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ, కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్, రఘు యాదవ్, చుక్క రాజు, పాల రవి, దేవన నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సామల శ్రీనివాస్ రెడ్డి



కీసర, నవంబర్ 7, విజన్ ఆంధ్ర : దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి డివిజన్ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చీకట్లను తొలగించి వెలుగులు నింపే దీపావళి పండుగ మనందరి జీవితాల్లో సరికొత్త ఆనందాలను తీసుకురావాలని, మీ ఇంట సిరి సంపదలు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు వెల్లువిరియాలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి అడుగులో విజయం, ప్రతి క్షణంలో ఆనందం అందరి జీవితంలో నిండాలని సామల శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.

కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి దూకుడు..

బూర్గుల నుంచి కేసీఆర్ వరకు.. పాలమూరుకు తీరని అన్యాయం..

బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా సేవలందించారని సీఎం గుర్తు చేశారు. ఆ తరువాత పాలమూరుకు వివిధ అవకాశాలు దక్కినా, జిల్లా అభివృద్ధిలో ముందుకు వెళ్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ వస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని ఆనాడు విఠల్ రావు ను కాదని 2009లో ప్రజలు కేసీఆర్‌ను పార్లమెంటుకు పంపారని చెప్పారు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, మక్తల్,





కొడంగల్, నారాయణ్ పేట ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తవుతాయని అంతా ఆశపడ్డారని తెలిపారు.

2014లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఉంటే ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవని, ఈ ప్రాంత ప్రజల కల నెరవేరేదని సీఎం అన్నారు. కానీ పదేళ్ల కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగినా పాలమూరు జిల్లాలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలన్న ఆలోచనే చేయలేదని విమర్శించారు.

కాళేశ్వరం.. పేరు మార్చారు, ఊరు మార్చారు, అంచనాలు మార్చారు..

కాళేశ్వరం అంశంపై సీఎం మరింత ఘాటుగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టు ఇస్తామన్నా లెక్కచేయక ప్రాణహిత ప్రాజెక్టును పక్కనపెట్టి కాళేశ్వరం కట్టించారని అన్నారు. పేరు మార్చి, ఊరు మార్చి, అంచనాలు మార్చి వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు.

"కాళేశ్వరం కట్టింది వాళ్లే.. కూలింది వాళ్ల హయాంలోనే" అంటూ సీఎం చేసిన వ్యాఖ్యకు సభలో పెద్ద ఎత్తున చప్పట్లు వచ్చాయి.

కాళేశ్వరం అవకతవకలపై తాము సీబీఐ విచారణకు ఆదేశిస్తే, ఢిల్లీకి వెళ్లి మోదీ ముందు మోకరిల్లి సీబీఐ విచారణ జాప్యం చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు.

ఆనాడు హరీష్ రావు తనను కాళేశ్వర రావు అని పొగిడించుకున్నారని, ఇప్పుడు మేడిగడ్డ పేరెత్తితే ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. కన్నెపల్లి పంప్ హౌసుల నుంచి నీళ్లు వదలాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, కనీస జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.

దేవాదుల నుంచి నీళ్లు సీతారామ ద్వారా ఖమ్మం రైతులకు అందించామని, సమ్మక్క సారలమ్మ నుంచి దేవాదుల ద్వారా సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లా రైతాంగానికి అందిస్తున్నామని తెలిపారు. కన్నెపల్లి పంపులను ఆన్ చేసి నీళ్లు ఎత్తితే మరి మేడిగడ్డ ఎందుకు కట్టారని ప్రశ్నించారు. మూడు పంపులు ఏకకాలంలో పనిచేసినప్పుడే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతుందని వివరించారు.

మీ కాసుల కక్కుర్తి వల్లే మేడిగడ్డ కూలిందని, ఈ కరువు కాలంలో కాళేశ్వరం నుంచి చుక్క నీరు కూడా ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టుతో ఇవాళ లక్షలాది ఎకరాలకు నీరు అందుతుందని చెప్పారు. వాస్తవాలను వక్రీకరించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

డిసెంబర్‌లో రెండు రోజుల చర్చ.. కేసీఆర్ కుటుంబాన్ని తెచ్చుకోండి.. తాట తీస్తాం..

ఈ వేదికగా స్పీకర్ కు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నానని సీఎం అన్నారు. డిసెంబర్‌లో ఎల్ నినో, కాళేశ్వరం, గోదావరి జలాలపై రెండు రోజుల చర్చకు అనుమతివ్వాలని కోరారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులను మొత్తం



తెచ్చుకోనీ, నిజాలు బయట పెట్టి తాట తీస్తామని సవాల్ విసిరారు.

పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కొడంగల్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. కృష్ణా రైల్వే లైన్‌ను అడ్డుకున్నది మీరు కాదా? సిమెంటు ఫ్యాక్టరీలు రాకుండా అడ్డుకున్నారని అన్నారు. సాగు నీరు ఇవ్వలేదు, తాగు నీరు ఇవ్వలేదు, చదువుకునే అవకాశాలు ఇవ్వలేదని విమర్శించారు.

మా ప్రభుత్వంలోనే మార్పు.. ఎకరానికి 2 లక్షలు కాదు, 20 లక్షలు..

మా ప్రభుత్వం ఏర్పడ్డాక మక్తల్, నారాయణపేట ఎత్తిపోత పనులు వేగంగా జరుగుతున్నాయని సీఎం తెలిపారు. ఆనాడు ఎకరానికి పరిహారం 2 లక్షలు కూడా ఇవ్వలేదని, మా శ్రీహరి రైతులకు ఎకరానికి 20 లక్షలు ఇచ్చారని చెప్పారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి ఉన్న తేడా అని అన్నారు. కొడంగల్ బాగుపడుతుందని కడుపునిండా విషం పెట్టుకుని అవినీతి జరిగిందని విషం చిమ్ముతున్నారని విమర్శించారు. మీరు ఇచ్చిన ఈ అవకాశంతో మూడేళ్ళల్లో ఇక్కడి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నానని అన్నారు.

హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కవచర్ల వరకు.. దేశానికే మోడల్..

ఢిల్లీ నుంచి నోయిడా, ముంబై నుంచి పూణే వరకు ఎలాంటి అభివృద్ధి జరిగిందో, అలాగే హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కవచర్ల ఇండస్ట్రియల్ పార్క్ వరకు అభివృద్ధి చేసి దేశానికే మోడల్‌గా తీర్చి దిద్దుతామని సీఎం చెప్పారు.

కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చి దిద్దుతున్నామని, తాండూరు పప్పును ప్రపంచంలోని దేశాలకు ఎగుమతి చేసేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. కొడంగల్ దేశానికే ఒక అభివృద్ధి చెందిన మోడల్‌గా తీర్చి దిద్దుతామని చెప్పారు.

RARE ఎడ్యుకేషన్ హబ్, RARE ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేసుకుందామని, 10 వేల కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులను ప్రారంభించుకోబోతున్నామని తెలిపారు. పదేళ్ల రాజకీయాలకు అతీతంగా కొడంగల్‌ను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

మీకంటే నాకు ఆత్మ బంధువులు ఎవరూ లేరని, అందరికీ రేపు దీపావళి.. కొడంగల్ ప్రజలకు ఇవాళే దీపావళి వచ్చిందని అన్నారు. దీంతో సభలో హర్షధ్వానాలు మిన్నంటాయి.

గడ్డం పెంచుకున్నంత మాత్రాన రేవంత్ రెడ్డి కాలేవు.. పులిని చూసి నక్క వాతలు..

సీఎం ప్రసంగంలో అత్యంత హైలైట్‌గా నిలిచిన అంశం కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు. నాకు ప్రజల అభిమానం ఉందని నన్ను చూసి ఒకాయన గడ్డం పెంచుకున్నాడట అని చమత్కరించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకుంటే నక్క పులి కాదని, గడ్డం పెంచుకున్నంత మాత్రాన నువ్వు రేవంత్ రెడ్డి కాలేవని అన్నారు.

పది జన్మలు ఎత్తినా నువ్వు కేటీఆర్ అవుతావు తప్ప రేవంత్ రెడ్డివి కాలేవని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కావాలంటే కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకునే ధైర్యం ఉండాలని, పిడుగులు మీదపడ్డా నమ్మినవాడి కోసం నిలబడే తెగువ ఉండాలని అన్నారు.

ఆయనకు గడ్డం రావడానికి 50 ఏండ్లు పట్టిందని, బుద్ధి రావడానికి ఎన్నేళ్లు పడుతుందో అని అన్నారు. వేషాలు మార్చి, భాష మార్చినా బుద్ధి రానంత వరకు తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్మరని చెప్పారు.

రైతులకు సీఎం పిలుపు.. ఎల్ నినో కరువు.. ఆరుతడి పంటలు వేయండి..

రైతులకు ఈ వేదికగా పిలుపునిస్తున్నానని సీఎం అన్నారు. ఎల్ నినో కరువు వస్తుంది.. ఆరుతడి పంటలు వేయండని సూచించారు. ప్రభుత్వం మీ మేలు కోరుతోందని, మీకు అండగా నిలవాలనుకుంటోందని చెప్పారు.

బావ, బామ్మర్దులు చెప్పే మాటలు వింటే మన్ను పోసి అంబలి కాచుకోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. మీ మేలు కోరే సోదరుడిగా చెబుతున్నా జాగ్రత్తగా ఆలోచించి పంటలు వేయండని కోరారు. సంక్రాంతి తరువాత ప్రజా బలం కార్యక్రమంతో ప్రతీ



గ్రామానికి వచ్చి అందరినీ కలుస్తానని, ఎల్ నినో కరువును మనమందరం కలిసికట్టుగా ఎదుర్కొందామని అన్నారు.

కొడంగల్ రేర్ ఇండస్ట్రియల్ హబ్.. 943 ఎకరాలు.. 252 కోట్ల పెట్టుబడులు.. 535 ఉద్యోగాలు..

కొడంగల్‌లో పారిశ్రామిక ప్రగతికి కొత్త అధ్యాయం పలుకుతూ పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రేర్ (RARE - Rural Agriculture Regional Economy) ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధి చేస్తున్నారు.

హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకే పరిశ్రమలు పరిమితం కాకుండా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు విస్తరిస్తూ స్థానిక యువతకు తమ ప్రాంతంలోనే ఉపాధి అవకాశాలు కలిగించడమే లక్ష్యమని సీఎం చెప్పారు.

కొడంగల్ రేర్ ఇండస్ట్రియల్ హబ్‌లో 943.34 ఎకరాల విస్తీర్ణంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలను ఆకర్షించేలా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నారు. రేడియల్ రోడ్డు వెంట ఈ పారిశ్రామిక హబ్ ఉండడంతో పరిశ్రమలకు రవాణా సౌలభ్యం ఉంటుంది.

హబ్ భూసేకరణకు రూ.220 కోట్లు వ్యయం కాగా, రోడ్లు, నీరు, విద్యుత్తు వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులకు రూ.441.91 కోట్ల వ్యయ ప్రణాళికలు ఉన్నాయి.

ఈ హబ్‌లో ఇప్పటికే రెండు పారిశ్రామిక సంస్థలకు భూమి కేటాయించారు. బిర్లా నూ లిమిటెడ్ సంస్థకు సంబంధించిన ఫైబర్ సిమెంట్ బోర్డుల తయారీ పరిశ్రమ, ఎకోపామ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు సంబంధించిన వెజిటబుల్ ఆయిల్స్, వ్యవసాయ పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాల కోసం మొత్తం 96 ఎకరాల భూమిని కేటాయించగా, ఈ రెండు సంస్థల ప్రతిపాదిత పెట్టుబడులు మొత్తం కలిపి రూ.252.86 కోట్లు. వాటితో రానున్న దాదాపు 535 ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహా, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొన్నారు. దాదాపు వంద మంది పారిశ్రామికవేత్తలతో సమావేశం జరిగింది. కొడంగల్ పరిసర ప్రాంతాలు, హైదరాబాద్ విమానాశ్రయ ప్రాంతం, ఇతర పారిశ్రామిక క్లస్టర్లకు చెందిన ఏరోస్పేస్, రక్షణ రంగం, గ్రీన్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, రాగి, టెక్స్‌టైల్, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక రంగాల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు.

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలి: సీఎం

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిఇరాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రజల జీవితాల్లోని చీకట్లను తొలగించి, వారి బతుకుల్లో కొత్త వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందన్నారు.

దీపాల వెలుగులతో ఇళ్లను, పరిసరాలను అలంకరించుకుని రాష్ట్ర ప్రజలంతా ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దీపావళి కాంతులు ప్రతి ఇంటా సుఖసంతోషాలను నింపాలని, ప్రజల జీవితాలు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, శాంతిసౌభాగ్యాలతో వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

పండుగ సంబరాల వేళ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, కాలుష్యానికి తావులేకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిన్నారులు, పెద్దలు అందరూ సురక్షిత వాతావరణంలో దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

త్వరలో నిజామాబాద్‌లో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పర్యటన

- ఎంపీ అర్వింద్ ధర్మపురి విజ్ఞప్తికి సానుకూల స్పందన



నిజామాబాద్: నవంబర్07:(విజన్ ఆంధ్ర) : దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపడుతున్న వివిధ యాత్రలు, కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్‌లో కూడా పర్యటించి, యాత్ర నిర్వహించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌ను కోరారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పార్టీకి ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, ఇక్కడ పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. జాతీయ స్థాయి నాయకత్వం నిజామాబాద్‌లో పర్యటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొనడంతో పాటు, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఎంపీ అర్వింద్ విజ్ఞప్తిపై జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని, పర్యటన తేదీలు, కార్యక్రమాలు ఖరారైన వెంటనే నిజామాబాద్‌లో కూడా యాత్ర నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తానని ఎంపీకి తెలిపారు. జాతీయ అధ్యక్షులు తన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించడం పట్ల ఎంపీ అర్వింద్ ధర్మపురి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ పర్యటన ఖరారైన అనంతరం నిజామాబాద్ పర్యటనకు సంబంధించి తగిన ఏర్పాట్లు, కార్యక్రమాల రూపకల్పనపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. దీపావళి పండుగ అనంతరం ఢిల్లీలో జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబీన్‌ను ప్రత్యక్షంగా కలిసి, నిజామాబాద్ పర్యటనకు అధికారికంగా ఆహ్వానించనున్నట్లు ఎంపీ అర్వింద్ వెల్లడించారు. జాతీయ అధ్యక్షుల పర్యటన ద్వారా నిజామాబాద్ ప్రాంతంలో పార్టీ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని, కార్యకర్తలకు జాతీయ నాయకత్వంతో నేరుగా మమేకమయ్యే అవకాశం కలుగుతుందని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి అనువైన ప్రదేశం కొడంగల్

- RARE ఇండస్ట్రియల్ హబ్ లో పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..
- గొప్ప పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దడం నా బాధ్యత, కల
- 2027 డిసెంబర్ కల్లా శంషాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణం పూర్తి చేస్తాం
- ఈ ప్రాంతంలో భావితరాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాల తోపాటు విద్యాసంస్థల ఏర్పాటు కోసం RARE ఎడ్యుకేషన్ హబ్

కొడంగల్: కొడంగల్ రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ (రేర్) ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధితో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2027 డిసెంబర్ కల్లా శంషాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణం పూర్తవుతుందని, విమానాశ్రయాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఇండస్ట్రియల్ హబ్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా దాదాపు వంద మంది పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమయ్యారు. కొడంగల్ పరిసర ప్రాంతాలు, హైదరాబాద్ విమానాశ్రయ ప్రాంతం, ఇతర పారిశ్రామిక క్లస్టర్లకు చెందిన ఏరోస్పేస్, రక్షణ రంగం, గ్రీన్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, రాగి, టెక్స్ టైల్, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక రంగాల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహా, వివిధ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.రేర్ ఇండస్ట్రియల్ హబ్ తోపాటు NARI (Networkof Apparel RReadiness Ê Infrastructure) పార్క్, THRIVE హబ్ , RISE (Regional Industries Ê Small Emterprises) ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఈ ప్రాంతాన్ని గొప్ప పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దడం తన బాధ్యత మాత్రమే కాకుండా, తన కల అని తెలిపారు. "కొడంగల్ తోనే నా గుర్తింపు, ఆత్మ గౌరవం." ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో అనువైన ప్రాంతమని, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు కంపెనీలు ఈ ఇండస్ట్రియల్ హబ్ లో నిర్మాణాలు చేపడుతుండడం, మరిన్ని పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు పరిశ్రమల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాల తోపాటు విద్యాసంస్థల ఏర్పాటు కోసం 250 ఎకరాల్లో కొడంగల్ ఎడ్యుకేషన్ హబ్ రూపుదిద్దుకుంటున్నారు. రేడియల్ రోడ్ నిర్మాణంతో కేవలం 70 నిమిషాల్లో కొడంగల్ చేరుకునే అవకాశం ఉంటుందని, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టే ముందు మొదటిగా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇండస్ట్రియల్ పార్క్ ఎంత దూరంలో ఉందో చూస్తారని వివరించారు. రానున్న కాలంలో చందన్ వెల్లి, సీతారాంపూర్, పరిగి, కొడంగల్ ప్రాంతాలు గొప్ప పారిశ్రామిక అభివృద్ధికి నోచుకుంటాయని చెప్పారు. కొడంగల్ అన్ని రకాలుగా అభివృద్ధికి అనువైన వ్యూహాత్మక ప్రాంతమని, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు తక్కువ దూరంలో ఉండడం విశేషమని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల వనరులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకోసం అధికారులు నిత్యం సహకరించడానికి అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు జరుగుతుందని, టాటా టెక్నాలజీస్ సంస్థ సహకారంతో విద్యార్థులకు శిక్షణ అందుతుందన్నారు. అదే విధంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కోర్సులు అందించవచ్చని వివరించారు.

కొడంగల్‌లో రెండో రోజు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన..

- వరుస ప్రారంభోత్సవాలతో బిజీబిజీ



తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 07 (విజన్ ఆంధ్ర): కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రెండో రోజు పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఆదివారం (08-11-2026) ఉదయం 9.45 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొని ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఉదయం 9.45 గంటలకు హకీంపేటలో స్వయం సహాయక మహిళా బృందాలతో సీఎం ఇంటరాక్షన్ నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 10.45 గంటలకు హకీంపేటలో జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభించనున్నారు. ఉదయం 11.00 గంటలకు హకీంపేటలో పీహెచ్‌సీ ప్రారంభోత్సవం చేయనున్నారు. ఉదయం 11.30 గంటలకు బొమ్రాస్‌పేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉదయం 11.45 గంటలకు బొమ్రాస్‌పేటలోని పోలీస్ స్టేషన్‌ను సీఎం ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12.45 గంటలకు కొడంగల్‌లో పోలీస్ స్టేషన్ & సర్కిల్ ఆఫీస్, మధ్యాహ్నం 1.15 గంటలకు దుద్యాల్‌లో పోలీస్ స్టేషన్, మధ్యాహ్నం 1.45 గంటలకు దుద్యాల్‌లో సమీకృత మండల కార్యాలయ భవనాన్ని ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2.10 గంటలకు కోస్గిలో సైన్స్ మ్యూజియం, మధ్యాహ్నం 3.00 గంటలకు దౌలతాబాద్ మండలం బాలంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (గ్రాంజ) సీఎం ప్రారంభించనున్నారు. చివరిగా సాయంత్రం 4 గంటలకు దౌలతాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంతో రెండో రోజు పర్యటన ముగియనుంది. విద్య, వైద్యం, పోలీస్, పరిపాలన భవనాల ప్రారంభోత్సవాలతో కొడంగల్‌లో రెండో రోజు కూడా సీఎం పర్యటన కోలాహలంగా సాగనుంది.

కరోనా వేళ 'దేవుళ్లు'... నేడు రోడ్డున పడ్డ 'దీనులు'..!!


కలెక్టరేట్ ఎదుట ఎన్.హెచ్.ఎం. ఉద్యోగుల - కన్నీటి సమరం

- పూల వర్షం కురిపించిన చోటే... కన్నీటి సంద్రమైన ఉద్యోగుల బతుకులు

- 21 ఏళ్ల నిస్వార్థ సేవకు ఫలితమిదా?

- రోడ్డున పడ్డ 17 వేల కుటుంబాల భవిష్యత్తు





పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): నాడు ప్రపంచం గడగడలాడిన కరోనా మహమ్మారి వేళ... కన్నవాళ్లే కాటికి తీసుకెళ్లేందుకు భయపడిన విపత్కర పరిస్థితుల్లో పీపీఈ కిట్లు ధరించి మృత్యువుతో ముఖాముఖి పోరాడిన చేతులవి. "మా ప్రాణం పోయినా పర్లేదు, ప్రజల శ్వాస ఆగకూడదు" అని ప్రాణాలను ఫణంగా పెట్టిన ఆ ఆరోగ్య సైనికులను సమాజం 'దేవుళ్లు'గా కొనియాడింది, పూల వర్షం కురిపించింది. కానీ సంక్షోభం ముగిశాక అదే వ్యవస్థ వారి త్యాగాలను పూర్తిగా విస్మరించింది. నేడు అదే చేతులు తమ ఉనికి కోసం, పిల్లల బతుకు భద్రత కోసం పెద్దపల్లి కలెక్టరేట్ ముఖద్వారం ఎదుట నిస్సహాయంగా దీక్షకు దిగాయి.

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్.హెచ్.ఎం.) జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె నేటితో 26వ రోజుకు చేరుకుంది. ఒక చిన్న నల్లటి పలకపై రోజూ మారుతున్న ఆ అంకె కేవలం ఒక సంఖ్య కాదు; అది పాలకుల నిర్లక్ష్యానికి, ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఉద్యోగుల ఆవేదనకు నిలువెత్తు సాక్ష్యం.

21 ఏళ్ల నిస్వార్థ సేవ... నేడు రోడ్డున పడ్డ 17 వేల కుటుంబాలు!

తెలంగాణ రాష్ట్రంలో 78 క్యాడర్లకు చెందిన సుమారు 17,000 మంది ఉద్యోగులు దాదాపు 21 సంవత్సరాలుగా ప్రజారోగ్య రంగాన్ని తమ భుజాలపై మోస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా, అంతకంటే మిన్నగా రాత్రింబవళ్లు శ్రమిస్తున్నప్పటికీ వారిని ఇంకా 'కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్' అనే తాత్కాలిక ముద్రతోనే కొనసాగిస్తున్నారు. కనీస గుర్తింపు లేదు, ఉద్యోగ భద్రత అంతకన్నా లేదు. సమాజానికి ఆరోగ్యాన్ని పంచుతున్న ఉద్యోగుల జీవితాలు మాత్రం తీవ్ర అభద్రతలో కొట్టుమిట్టాడు తున్నాయి.

ఎన్.హెచ్.ఎం. జేఏసీ ప్రధాన డిమాండ్లు ఇవే!

ఉద్యోగాల క్రమబద్ధీకరణ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతులకు స్వస్తి పలికి, 17 వేల మంది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి. సమాన పనికి సమాన వేతనం, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నందున సమాన వేతనాలు చెల్లించాలి. ఉద్యోగ భద్రతలి సర్వీసుకు సంపూర్ణ భద్రత కల్పించి, ఏకపక్ష తొలగింపులను అరికట్టాలి. పీఆర్సీ అమలు, 100% గ్రాస్ శాలరీలి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే పీఆర్సీ ప్రయోజనాలు కల్పించి, పూర్తి స్థాయి గ్రాస్ శాలరీ అందించాలి.

ఇంక్రిమెంట్లు, బోనస్

ఏటా 5 శాతం వార్షిక ఇంక్రిమెంట్, దీర్ఘకాలంగా సేవలందిస్తున్న వారికి 8 శాతం లాయల్టీ బోనస్ ఇవ్వాలి.

ఆరోగ్య, జీవిత బీమా

ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ఈ హెచ్ ఎస్, ఈ.ఎస్.ఐ సౌకర్యాలతో పాటు హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ రక్షణ కల్పించాలి.

మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ప్రాణాలను కాపాడే మహిళా ఉద్యోగులకు కనీస హక్కుగా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి. సకాలంలో జీతాలు, క్యాడర్ సమస్యలులి ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు చెల్లించి, 78 క్యాడర్లలోని సర్వీస్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

ఇంకా ఎన్ని రోజులు ఈ కన్నీటి పోరాటం?

గర్భం దాల్చిన మహిళా సిబ్బంది సైతం కనీస సెలవులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబాలను పోషించుకోలేక అప్పులపాలవుతు న్నామని శిబిరంలో ఆందోళనకారులు కన్నీటిపర్యంతమవుతున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడిన వైద్య సిబ్బందికి బతుకు భరోసా ఇవ్వకపోవడం ఏ ప్రజాస్వామ్యానికీ శ్రేయస్కరం కాదు. ఇకనైనా పాలకులు, ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండా తక్షణమే స్పందించి, ఎన్ హెచ్ ఎం జేఏసీ ప్రతిపాదించిన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. ఆ ఆరోగ్య సంరక్షకుల జీవితాల్లో ఉద్యోగ భద్రత అనే వెలుగును నింపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది.

250 గజాల స్థలం కోసం సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు నిర్వహించండి.

- డా. పిడమర్తి రవి పిలుపు...



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారుల సంక్షేమం, గౌరవప్రదమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు డా. పిడమర్తి రవి పిలుపునిచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పుట్టినరోజును పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులందరూ కలిసికట్టుగా పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలనే ప్రధాన డిమాండ్‌ను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర మరువలేనిదని, వారి త్యాగాలు, పోరాటాలు, కష్టాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు, గౌరవం, సంక్షేమ ఫలాలు అందాల్సిన అవసరం ఉందన్నారు. కాబట్టి వ్యక్తిగత విభేదాలు, రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమకారులందరూ ఒకే వేదికపైకి వచ్చి 250 గజాల స్థలం సాధన కోసం తమ ఐక్యతను చాటాలని డా. పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు.

ఈ.వి.ఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్, నవంబర్ 7 : మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవిఎం గోదాంను శని వారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు నెలవారీ తనిఖీ లో బాగంగా ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. . ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ,ఆర్.డి.ఓ నవీన్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అభివృద్ధికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ

- తాగునీరు, శాంతల్లోద్ది చెరువుకు 21.20 కోట్లు మంజూరు
- ఘాట్ రోడ్డు, వంద గదుల సత్రం, పూజా షెడ్లతో పాటు తాగునీటి ప్రాజెక్టుకు నిధులు
- ఇందిరమ్మ వరద కాలువ నుంచి నీటి ఎత్తిపోత పనులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- జీవో నంబర్ 545 విడుదల చేసిన ప్రభుత్వం



మల్యాల, నవబర్ 07 (విజన్ ఆంధ్ర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక దృష్టి సారించారు. క్షేత్ర అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే ఘాట్ రోడ్డు ఆధునీకరణ, భక్తుల బస కోసం 100 గదుల వసతి భవనం (సత్రం), పూజా కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక షెడ్ల నిర్మాణ పనులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే, తాజాగా ఆలయానికి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి భారీ నిధులు సాధించారు. ఇందిరమ్మ వరద కాలువ కిలోమీటర్ 81.00 వద్ద నుంచి నీటిని ఎత్తిపోసి (లిఫ్ట్ చేసి) కొండగట్టు దేవస్థానానికి శాశ్వత తాగునీరు అందించేందుకు, అలాగే మల్యాల మండల పరిధిలోని ముత్యంపేట సమీపంలో గల శాంతల్లోద్ది చెరువు అభివృద్ధి పనుల కోసం ₹1.20 కోట్ల సవరించిన పరిపాలనా అనుమతులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 545 జారీ చేసింది.

ఎమ్మెల్యే ప్రత్యేక కృషితోనే నిధుల విడుదల:

కొండగట్టుకు వచ్చే లక్షలాది మంది భక్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటంతో పాటు, స్థానిక ముత్యంపేట శాంతల్లోద్ది చెరువును ఆధునీకరించి భూగర్భ జలాలు పెంచేందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వంపై ప్రత్యేక చొరవ చూపి ఈ నిధులను మంజూరు చేయించారు. దేవాలయ అభివృద్ధిలో ఘాట్ రోడ్డు విస్తరణ, భక్తుల కోసం 100 గదుల వసతి సముదాయం, పూజా షెడ్లు వంటి మౌలిక వసతుల పనులతో పాటు ఇప్పుడు తాగునీటి పథకానికి మోక్షం కలగడంపై మండల ప్రజలు, అంజన్న భక్తులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

11న కవయిత్రి మొల్ల విగ్రహ భూమిపూజ


- కుమ్మరుల ఐక్యతను చాటేలా భారీగా తరలిరావాలి
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబరు 7 (విజన్ ఆంధ్ర) : మహాకవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఏర్పాటుకు వనపర్తిలో అడుగులు పడుతున్నాయి. ఈ నెల 11న జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా విగ్రహ భూమిపూజ నిర్వహించేందుకు కుమ్మర సంఘం నాయకులు కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాలోని కుమ్మరులకు పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో శనివారం కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు మండల కేంద్రాల్లో సంఘం నాయకుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుల ఐక్యత, సంఘటిత శక్తిని చాటేలా భూమిపూజ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిర్ణయించారు. కుమ్మరులు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.సమావేశాల్లో కౌన్సిలర్ పరశురాం, సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు బొంబాయి మన్యంకొండన్న, మన్యం, తిరుపయ్య, రవి, నర్సింహ, వాసు, శ్రీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వరకు చేరిన నీళ్ల కరువు...

- గుక్కెడు నీటి కోసం అల్లాడుతున్న విద్యార్థులు..
- హాస్టళ్లలో వారానికి రెండు రోజులే స్నానాలు..
- అద్దె భవనాలకు లక్షలు చెల్లిస్తూ నీళ్లు ఇవ్వని యాజమాన్యాలు..



తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 07 (విజన్ ఆంధ్ర – ప్రత్యేక కథనం): తెలంగాణలో నీళ్ల కరువు ఇప్పుడు కేవలం గ్రామాలకే, పట్టణాలకే పరిమితం కాలేదు. అది ఏకంగా చదువుకునే విద్యార్థుల భవిష్యత్తును కూడా తాకింది. తాగడానికి గుక్కెడు నీళ్లు దొరకక, స్నానానికి నీళ్లు లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. గురుకులాలు, ప్రభుత్వ హాస్టళ్లు, ప్రైవేట్ కళాశాలలు, ప్రైవేట్ హాస్టళ్లలో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. పరిస్థితి ఎంత దారుణంగా మారిందంటే, వారానికి రెండు రోజులు మాత్రమే స్నానం చేయాలని కొన్ని హాస్టళ్లలో ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు ఏకంగా ఆర్డర్లు పాస్ చేసినట్లు తెలుస్తోంది.

గురుకులాల్లో దారుణ పరిస్థితి.. బకెట్ కోసం క్యూలు..

రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లోని గురుకుల పాఠశాలలు, కళాశాలల హాస్టళ్లలో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు విద్యార్థులకు నీళ్ల కష్టమే. బోర్లలో నీరు పూర్తిగా అడుగంటిపోయింది. ట్యాంకర్లు తెప్పించాలన్నా ఖర్చు భరించలేక యాజమాన్యాలు చేతులెత్తేస్తున్నాయి. ఒక బకెట్ నీళ్ల కోసం విద్యార్థులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది. కొన్ని చోట్ల తాగునీటి కోసం కూడా విద్యార్థులు బయటకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోంది.

"ఉదయం 4 గంటలకే లేచి బకెట్ పట్టుకుని క్యూలో నిలబడుతున్నాం. నీళ్లు వస్తాయో రావో తెలియదు. స్నానం చేయకపోతే క్లాస్‌కి వెళ్లాలంటే సిగ్గుగా ఉంది" అని ఓ గురుకుల విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు.

అద్దె భవనాలకు లక్షలు.. నీళ్లకు మాత్రం మొండిచేయి.. విద్యార్థి సంఘాల ఆరోపణ..

ఈ నీళ్ల కరువులో మరో దారుణ కోణం బయటపడింది. కొన్ని గురుకులాలు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. ఆ అద్దె భవనాల యజమానులకు ప్రతి నెలా లక్షల రూపాయల అద్దె చెల్లిస్తున్నప్పటికీ, నీటి సమస్యను మాత్రం పరిష్కరించడం లేదని విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.

అద్దె ఒప్పందంలో నీటి సరఫరా బాధ్యత భవన యజమానిదే అయినా, యజమానులు పట్టించుకోవడం లేదని, అధికారులు కూడా యజమానులను ప్రశ్నించడం లేదని విద్యార్థి సంఘం నాయకులు అంటున్నారు. "అద్దెకు లక్షలు కడుతున్నారు కానీ, ఒక్క ట్యాంకర్ నీళ్లు తెప్పించలేకపోతున్నారు. విద్యార్థులను నీళ్ల లేకుండా వదిలేస్తున్నారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం కాక మరేమిటి?" అని విద్యార్థి సంఘం నాయకుడు ప్రశ్నించాడు.

కొన్ని చోట్ల అద్దె భవనాల్లో బోర్లు ఎండిపోయినా కొత్త బోరు వేయించడం లేదని, ట్యాంకర్లు తెప్పించడానికి యజమాని, అధికారులు ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటున్నారని విద్యార్థులు చెబుతున్నారు. అద్దె భవనాల్లో ఉండే గురుకులాల్లోనే నీళ్ల సమస్య మరింత తీవ్రంగా ఉందని, సొంత భవనాలు ఉన్న చోట కొంతైనా పరిస్థారం దొరుకుతోందని విద్యార్థి సంఘాలు గుర్తించాయి. అద్దె భవనాల వ్యవహారంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, నీటి సరఫరాకు భవన యజమానులను బాధ్యులను చేయాలని, లేదా ప్రభుత్వమే ట్యాంకర్ల ద్వారా నీళ్లు అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

హైదరాబాద్‌లోనూ ఇదే పరిస్థితి.. ఫీజులు వేలు.. నీళ్లు మాత్రం చుక్కా లేదు..

హైదరాబాద్ వంటి మహానగరంలోని ప్రైవేట్ కళాశాలలు, ప్రైవేట్ హాస్టళ్లలోనూ ఇదే పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. వేల రూపాయలు ఫీజులు కట్టినా కనీసం స్నానానికి నీళ్లు ఇవ్వడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీళ్లు లేక టాయిలెట్లు శుభ్రం చేయలేక రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, దుర్వాసనతో ఉండలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఆడపిల్లల పరిస్థితి మరింత దారుణంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీపావళి పేరుతో ముందస్తు సెలవులు.. చదువుకు అంతరాయం..

నీళ్ల కరువు నుంచి తప్పించుకునేందుకు కొన్ని విద్యా సంస్థలు దీపావళి పండుగను సాకుగా చూపి ముందస్తుగానే సెలవులు ప్రకటించి విద్యార్థులను ఎవరి ఇళ్లకు వారిని పంపేస్తున్నాయి. హాస్టల్‌లో విద్యార్థులు ఉంటే నీళ్లు కావాలి, నీళ్లు లేకపోతే హాస్టల్ నడపలేం అని యాజమాన్యాలు బహిరంగంగానే చెబుతున్నాయి. దీంతో పరీక్షల సమయంలో చదువులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. సిలబస్ పూర్తి కాక, విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భూగర్భ జలాలు అడుగంటిపోయాయి..

ఈ నీళ్ల కరువుకు ప్రధాన కారణం భూగర్భ జలాలు పూర్తిగా అట్టడుగుకు పడిపోవడమేనని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది వర్షాలు సరిగా పడకపోవడం, పెరుగుతున్న జనాభా, నీటి వాడకం విపరీతంగా పెరగడం, భూగర్భ జలాలను ఇష్టానుసారంగా తోడేయడంతో బోర్లన్నీ ఎండిపోయాయి. ఒకప్పుడు 200 అడుగుల్లో పడే నీరు ఇప్పుడు 800, 1000 అడుగులు తవ్వినా పడటం లేదు. వాల్టా చట్టం అమలు కాకపోవడం, చెరువులు పూడ్చివేయడం, చెట్లు నరకడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు.

డిసెంబర్ నాటికి మరింత దారుణం..

ప్రస్తుత పరిస్థితే ఇలా ఉంటే డిసెంబర్ నాటికల్లా నీళ్ల కొరత మరింత తీవ్రమై సమస్య మరింత జటిలం కానుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. చాలా హాస్టళ్లు, గురుకులాలు నీళ్ల లేక మూతపడే ప్రమాదం ఉందని, విద్యార్థులను ఇళ్లకే పంపాల్సిన పరిస్థితి రావచ్చని విద్యా సంస్థల నిర్వాహకులు చెబుతున్నారు. 2027 మార్చి దాకా ఎల్‌నినో ప్రభావం ఉంటే తాగునీటి సంక్షోభం మరింత తీవ్రమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వం ఏం చేస్తుంది?

మరి ఈ తీవ్రమైన సమస్యను ప్రభుత్వం ఏ విధంగా ఎదుర్కొంటుంది అనేది ఇప్పుడు అందరూ వేచి చూస్తున్న ప్రశ్న. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాల్లో నీటి సరఫరా బాధ్యతను నిర్ణయించి, యజమానులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రతి గురుకులం, హాస్టల్‌కు ప్రత్యేకంగా నీటి సరఫరా ఏర్పాటు చేయాలి, వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు నిర్మించాలి, వాల్టా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.

విద్యార్థుల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తుతో ముడిపడిన ఈ నీళ్ల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రజలు, విద్యావేత్తలు కోరుతున్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో తెలంగాణలో విద్యా వ్యవస్థే కుప్పకూలే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

హైదరాబాద్‌లో భారీ గంజాయి దందా గుట్టురట్టు..

మహిళా పెడ్లర్ అరెస్ట్!

- 9 ఏళ్లుగా గంజాయి వ్యాపారం.. 30 కేసులు..
- 13 కేసుల్లో పరారీలో ఉన్న నిందితురాలు అరెస్ట్..
- కోట్ల ఆస్తులపై ఈగల్ ఫోర్స్ నిఘా

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్‌లో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై తెలంగాణ ఈగల్ ఫోర్స్ మరోసారి ఉక్కుపాదం మోపింది. గత తొమ్మిదేళ్లుగా గంజాయి వ్యాపారంలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 51 ఏళ్ల కలపతి నీతూ బాయిని పోలీసులు అరెస్ట్ చేశారు. నానక్‌రామ్‌గూడకు చెందిన ఆమెను నవంబర్ 6న మంగళ్‌హాట్ వైపు ఆటోలో ప్రయాణిస్తుండగా ఈగల్ ఫోర్స్ టీమ్ చాకచక్యంగా అదుపులోకి తీసుకుంది.

ఎన్నిసార్లు పట్టుబడ్డా, ఎన్నిసార్లు బెయిల్‌పై బయటకు వచ్చినా మళ్లీ అదే వ్యాపారం కొనసాగించడం ఈ కేసులో అత్యంత విశేషం. అందుకే పోలీసులు ఆమెను సాధారణ పెడ్లర్‌గా కాకుండా హ్యాబిచువల్ పెడ్లర్‌గా పరిగణిస్తున్నారు. 30 కేసుల్లో నిందితురాలు.. 13 కేసుల్లో పరారీ.. పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2017 నుంచి 2026 వరకు ఆమెతో పాటు కుటుంబ సభ్యులపై వివిధ పోలీస్ స్టేషన్లు, ఎక్సైజ్ విభాగాల్లో సుమారు 30 చీణ్లూ, ఎక్సైజ్ కేసులు నమోదైనట్లు వెల్లడైంది. వీటిలో 13 కేసుల్లో ఆమె పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పలుమార్లు అరెస్టయి బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత కూడా గంజాయి వ్యాపారం కొనసాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బెయిల్ షరతులను ఉల్లంఘించి, కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుంటూ వస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమెను అరెస్ట్ చేయడం ఈగల్ ఫోర్స్‌కు పెద్ద విజయంగా భావిస్తున్నారు.

గంజాయి, నగదు భారీగా స్వాధీనం.. ప్రతిసారీ కిలోల కొద్దీ..

ఈ కుటుంబం నుంచి గతంలోనూ భారీగా గంజాయి, నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి.

- 2023 ఆగస్టు: ఆమె కుమారుడి నుంచి 22 కిలోల గంజాయి స్వాధీనం. కుటుంబానికి సంబంధించిన ఆస్తుల్లో సుమారు రూ.40 లక్షల నగదు గుర్తింపు.
- 2023 అక్టోబర్: గచ్చిబౌలి పోలీసులు 7.5 కిలోల గంజాయి, రూ.5 లక్షల నగదు స్వాధీనం.
- 2024 మార్చి: మరోసారి 22 కిలోల గంజాయి, రూ.22 లక్షల నగదు పట్టుబడింది.

ప్రతిసారీ పెద్ద మొత్తంలో గంజాయి, నగదు దొరకడం ఈ ముఠా ఎంత పెద్ద స్థాయిలో వ్యాపారం చేస్తుందో తెలియజేస్తోందని పోలీసులు చెబుతున్నారు. కేవలం చిన్న స్థాయిలో కాదు, కిలోల కొద్దీ గంజాయిని సరఫరా చేసే పెద్ద నెట్‌వర్క్‌గా ఇది పని చేస్తోందని అనుమానిస్తున్నారు.

కోట్ల విలువైన ఆస్తులపై పోలీసుల దృష్టి..

గంజాయి విక్రయాల ద్వారా అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లు అనుమానిస్తున్న పోలీసులు ఇప్పుడు ఆస్తులపై దృష్టి పెట్టారు.

లంగర్‌హౌస్‌లో రెండు జీ+3 భవనాలు, గచ్చిబౌలిలో ఒక జీ+2 భవనం, నానక్‌రామ్‌గూడలోని నివాస నిర్మాణాలపై విచారణ జరుపుతున్నారు. ఈ భవనాలు గంజాయి డబ్బుతోనే నిర్మించారా? అనే కోణంలో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

గతంలో నిందితురాలు, కుటుంబ సభ్యులు, కుటుంబానికి చెందిన జయలక్ష్మి కిరాణా అండ్ జనరల్ స్టోర్ బ్యాంకు ఖాతాలను కూడా స్తంభింపజేసినట్లు వెల్లడించారు. అక్రమ ఆస్తులను జప్తు చేసేందుకు, ఆర్థిక మూలాలను కనుగొనేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ఈగల్ ఫోర్స్ అధికారులు తెలిపారు.

ఫోన్ వాడకుండా.. ఇల్లు మారుస్తూ.. అయినా చిక్కింది..

గత కొంతకాలంగా పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, లంగర్‌హౌస్ ప్రాంతాల్లో తరచూ నివాసాలు మారుస్తూ, మొబైల్ ఫోన్ వినియోగాన్ని కూడా తగ్గించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంది.

అయినప్పటికీ ఈగల్ ఫోర్స్ టెక్నికల్ టీమ్ ప్రత్యేక నిఘా, సమాచార సేకరణ, మానవ వనరుల ద్వారా ఆమె ఆచూకీ గుర్తించి అరెస్ట్ చేసింది. ఆమె వద్ద నుంచి రూ.1,59,500 నగదు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

నిందితురాలిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ప్రస్తుతం గంజాయి సరఫరాదారులు ఎవరు? ఎక్కడి నుంచి గంజాయి తెస్తున్నారు? ఎవరెవరికి అమ్ముతున్నారు? ఎవరు సహకరిస్తున్నారు? ఆర్థిక లావాదేవీలు ఎలా



జరుగుతున్నాయి? ఆస్తులు ఎన్ని ఉన్నాయి? అనే కోణాల్లో మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది.

యువత జాగ్రత్త.. తల్లిదండ్రులకు ఈగల్ ఫోర్స్ విజ్ఞప్తి

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈగల్ ఫోర్స్ సూచించింది. స్నేహితుల ఒత్తిడి, కుతూహలంతో ఒక్కసారి గంజాయికి అలవాటు పడితే జీవితం నాశనమవుతుందని హెచ్చరించింది. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరింది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపింది.

టోల్ ఫ్రీ నంబర్: 1908

వాట్సాప్: 87126 71111

మాదకద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి.

చదువుకున్న యువతకు ఆదర్శం..

-పుట్టగొడుగుల సాగుతో స్వయం ఉపాధికి బాటలు!
-ఉద్యోగంతో పాటు ఆధునిక వ్యవసాయం..

చిన్ననాటి స్నేహితుల వినూత్న ప్రయత్నం



భిక్కనూర్ , నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): ప్రస్తుత కాలంలో యువత ఉద్యోగాలపైనే ఆధారపడకుండా వ్యవసాయ రంగంలోనూ నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటూ స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారు. భిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితులు జంగబోయిన రామచంద్రం, బుడ్డ అంజనేయులు పుట్టగొడుగుల (మష్రూమ్) సాగును చేపట్టి చదువుకున్న యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. జంగబోయిన రామచంద్రం ప్రముఖ బహుళజాతి సంస్థలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే, తన స్వంత వ్యవసాయ క్షేత్రంలో పుట్టగొడుగుల సాగుకు శ్రీకారం చుట్టారు. ఉద్యోగంతో పాటు వ్యవసాయంపై మక్కువతో ఆధునిక సాగు పద్ధతులను ఆచరణలో పెడుతూ వినూత్న ప్రయత్నానికి నాంది పలికారు. అదేవిధంగా ఆయన చిన్ననాటి స్నేహితుడు బుడ్డ అంజనేయులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎం.కామ్ పూర్తి చేశారు. వ్యవసాయంపై ఆసక్తితో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పుట్టగొడుగుల సాగుపై ప్రత్యేక శిక్షణ పొందారు. శాస్త్రీయ సాగు విధానాలు, నాణ్యమైన ఉత్పత్తి, సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకున్నారు. ఇద్దరూ తమ విద్య, వృత్తి అనుభవం, వ్యవసాయంపై ఉన్న ఆసక్తిని సమన్వయం చేసుకుంటూ రామచంద్రం వ్యవసాయ క్షేత్రంలో పుట్టగొడుగుల సాగును అభివృద్ధి చేస్తున్నారు. తక్కువ స్థలంలోనే శాస్త్రీయ పద్ధతులతో సాగు చేపట్టి ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చని తమ ప్రయత్నం ద్వారా చాటిచెబుతున్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ సమయం వృథా చేసుకోకుండా, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని యువతకు సూచిస్తున్నారు. గ్రామీణ నిరుద్యోగ యువతతో పాటు రైతులు



కూడా పుట్టగొడుగుల సాగుపై ఆసక్తి పెంచుకోవాలని, సరైన శిక్షణతో వ్యవసాయాన్ని అదనపు ఆదాయ వనరుగా మలుచుకోవచ్చని పేర్కొంటున్నారు. ఉద్యోగం చేస్తూనే వ్యవసాయంలో రాణించవచ్చని నిరూపిస్తూ, ఆధునిక సాగు పద్ధతులతో స్వయం ఉపాధికి కొత్త దారులు చూపుతున్న ఈ ఇద్దరు స్నేహితుల ప్రయత్నం పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది. పుట్టగొడుగుల సాగుపై ఆసక్తి ఉన్నవారు ఈ ఫోన్ నెంబర్లకు 98 66 786897,7674882280 సంప్రదించవచ్చు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.